శ్రీ

దుర్యోధనాంతకము.

ఇది

ఉయ్యూరు వర్గ్గా ఎస్టేట్ జమీందారు

శ్రీ వెంకటాద్రి అప్పారావు

రచియింపబడి

కే.వి. రమణారావుగారిచే శ్రీసౌదామినీముద్రా

ముద్రింపబడియె.

కాకినాడ

మొదటికూర్పు 1250 ప్రతులు.

1915.

వెల రు. 0—12—0

ఇందువచ్చు పాత్రలు.

ధర్మరాజు
భీముడు
అర్జునుడు — పాండవులు.
నకులుడు
సహదేవుడు

ఉపపాండవులు — పాండవుల పుత్త్రులు.

ధృష్టద్యుమ్నుడు — ద్రౌపదీదేవి అన్న.

కృష్ణుడు
బలరాముడు — యాదవులు.
సాత్యకి

దుర్యోధనుడు — కురురాజు

సంజయుడు
కృపాచార్యుడు — కౌరవులు.
కృతవర్మ
అశ్వత్థామ

భూతభీరుడు
బహాదుడు — పాలికలగు దొంగలు.
ని వేటకాళ్లు.

పీఠిక.

శ్రీసుయోధనాంతమను పేరుగల యీగ్రంథమును రచియించినవారు శ్రీరాజా వేంకటాద్రిఅప్పారావుబహద్దరుగారు. వీరు కపిలేశ్వరపుర సంస్థాన ప్రభువులగు శ్రీరాజా వెంకటరంగయ్యప్పారావుగారికిఁ బుత్త్రులు. ఉయ్యూరు సంస్థానాధీశ్వరులగు శ్రీరాజా రంగయ్యప్పారావు బహద్దరుగారికి వీరు పాలకపుత్త్రులు. శ్రీరాజా రంగయ్యప్పారావుగారు సర్వధర్మస్వరూపులై సంస్థానవ్యవహారములు నిర్వహించి కీర్తిశేషులగు పిమ్మట వీరు బాలురగుటచే వీరి సంస్థానము కోర్టాఫ్ వార్డ్సు వారి యధీనమయ్యెను. వీరందువలన మదరాసులోని న్యూయింగ్టను పాఠశాలలో విద్యాభ్యాసమొనర్చిరి. అచ్చటనే వీరు ప్రవేశపరీక్షలోఁ గృతార్థులైరి. వీరు శాంతమూర్తులు. సుగుణసంపన్నులు. విద్యాస్వీకరణ నిశ్చలదీక్షాదక్షులగుటచే గురువులయనురాగ గౌరవములకుఁ బాత్రులై యుండిరి. మొదటినుండియు నాంధ్రభాషయందు వీరి కభిమానాదరములు హెచ్చు. అనేకాంధ్రగ్రంథములు వీరు పఠించి సాహిత్యమును సంపాదించుకొనిరి.

వీరు రచియించిన ప్రథమగ్రంథ మచ్చుపడకపోవుటచే దానిపేరు వ్యాప్తిఁ జెందియుండ లేదు. వీరి రెండవగ్రంథము పృథ్వీరాయాంతము. మూఁడవది సుయోధనాంతము. అంధ్ర

రూపక సారస్వతములో నిదివఱకున్న గ్రంథములన్నియు సుఖాంతములే కాని కష్టాంతమగునది యొకటియు లేదని నేననుకొందును. అదియే నిజమగునెడల నీనవీనపద్ధతికి వీరే మార్గదర్శకులని చెప్పవచ్చును.

ఇరువదిసంవత్సరములవయస్సునఁ బాఠశాలలోని సహపాఠకులప్రోత్సాహముచే దీనినివీరు రచియించిరి. ఆపాఠశాలలోనే యాబాలకులచేతనే ప్రదర్శింపఁబడుటకు మొదట నిది యుద్దేశింపఁబడియుండెను. కాని, యంతటవీరు రాజకీయ వ్యాపారమును నేర్చుకొనుటకు నూజవీటికి రావలసినవారగుటచే మదరాసు పాఠశాలలో నీనాటకము ప్రదర్శింపఁబడి యుండలేదు. కానినూజవీటిలోని సంస్థాననాటక శాలలోనే యిది రెండుమారులు ప్రదర్శింపఁబడెను.

బాలప్రభువులగువీరి యీనాటకమును నేనుజదివి సంతసించి దీనికినాందీప్రస్తావనలనువ్రాసితిని. వీరింకననేకసద్గ్రంథముల రచించివిద్యాపోషకులై, దైవకటాక్షమున నితోధికైశ్వర్య యుక్తులై విశేషయశోవిరాజితులై ప్రజాపరిపాలనదక్షులై, సర్వసౌఖ్య సంపన్నులై, దీర్ఘాయుష్మంతులై యుండురుగాక !

1—1—15.
పిఠాపురము.

పానుగంటి లక్ష్మీనరసింహారావు.

శ్రీ

దుర్యోధనాంతము.

శ్రీకరధర్మపక్షమును • జేకొనిధర్మవిరోధిదుర్మదో
ద్రేకభరంబు నాశమొన • రించుటకై భువిఁబుట్టినట్టి సు
శ్లోకుఁడు పార్థసారథి య • శోదకుముద్దులపట్టినీలమే
ఘాకృతికృష్ణదేవుఁడు ద • యామతిమీకిడుసర్వసంపదల్.

(నాందియగుపిమ్మట సూత్రధారుఁడు ప్ర॥)

సూ—నటీ !

నటి—ఇదిగోవచ్చితిని.

సూ—ఏమీ! మాటలోవచ్చితివి! అలసగమనవీరాత్రి యాశుగమనవైతివి !

నటి—అశుగమన నేకాదు. అధికసంతోషమున ననిలగమననుగూడఁ గాఁగలను.

సూ—నిజమే. ఎట్టి సుదిన మెంతకాలమునకుసిద్ధించినది. ఎంతకాలమునకుఁ దిరుగనిట్టి వేసములతో నిచ్చటఁ గలిసికొంటిమి!

సీ. సత్యావతారంబు • శాంతతేజోనిధి
ప్రభువరుండీ సంఘ • పాలకుండు
శ్రీరాజరంగయా • ప్పారావు సద్గుణ
మణిపేటి చెల్లయాం • బావధూటి
కూరిమితోఁ బెంచు • కొన్న యీనును మొల్క
యింతయై యింతయై • యింత పెరిగి
సద్గుణప్రసవమై • సత్కళాఫలమయి
రామాంచితలతాభి • రామమగుచు
గీ. సత్కవిద్విజరాజవ్ర • జప్రదత్త
నిస్తులచ్ఛాయమయ్యె నీ • నీడక్రిందఁ
జిరసమాశ్రితులముగానఁ • జేరినాము
వేడుకను బాడి యిటగంతు • లాడుటకును.

నటి—వెనుకటి లోపము తీఱునట్లు మనయిష్టమువచ్చినన్ని తెయితక్కలాడవచ్చును. కాని యెన్నిసారు లడిగిననైన నది చెప్పితిరికారేమి?

సూ—ఆడఁబోవు నాటకము దుర్యోధనాంతమని యెఱుఁగుదువుకదా ! కవినామము తెలియకుండిన నేమి ?

నటి— తెలిసిన నేమి? మీరేల చెప్పఁగూడదు ?

సూ—కొన్ని కారణములుండుటచేతనే మానితిని.

నటి—ఎవ్వారికి నెక్కడలేని కారణములు మనకే వచ్చినవా ? చెప్పకతప్పదు.

సూ—నీకీ వక్త్రేల ?

నటి—మీకీ వక్త్రేల యని నే నడుగలేననుకొంటిరా ? చెప్పక తీఱదు.

సూ—ఈ నాటక మగువఱకైన నాకవీశ్వరుని నామము మన సంఘమువారికి వెల్లడింపకుండ రహస్యముగ నుంతువా ?

నటి—అటులే ! చెప్పుఁడు. ఊఁ.

సూ—(సగర్వముగ)—

సీ. విద్యలో వినయంబు ♦ వెలసిన యాతఁడు
　　పల్కులో మృదులతఁ ♦ బడయునతఁడు
కలిమిలో గర్వంబు ♦ గలుగనియాతఁడు
　　కవితలోన నసూయఁ ♦ గననియతఁడు
చరితలో సత్యంబుఁ ♦ బొరసినయతఁడు నా
　　పదలోన జంకును ♦ బడనియతఁడు
ఈశు ప్రార్థనమున ♦ నెదియుఁగోరని యాతఁ
　　డీవిలో గుప్తత ♦ నెనయు నతఁడు

గీ. కొంత మేడూరికినిరాజు ♦ కొంత నిడుద
వ్రోలునకురాజు నుయ్యూరు ♦ బాలరాజు
పండితులరాజు కవిరాజు ♦ భానురాంగి
కాంచుమూరఁడె యీ నాట ♦ కంబొనర్చె.

నటి—ఆ ! ఆ ! మన వేంకటాద్రి అప్పారావుగారే !

ఆహా! కర్ణములు పవిత్రములైనవికదా! ఈబాలరాజుచే నీ
సంస్థాన మెంత ధన్యమైనది!

సూ—ఆంధ్రదేశముగూడ ననిన నతిశయోక్తి కాదు.

గీ. కవితఁబోషించు రాజేంద్రు ♦ కాలమందుఁ
గవితసౌభాగ్యసంపత్తి ♦ గాంచుననఁగ
నట్టి ప్రభుఁడు సత్కవిగూడ ♦ నైనయపుడు
భవ్యకావ్యాభివృద్ధి చె ♦ ప్పంగఁ దరమె?

నటి—ఇట్టి సంతోషకర వార్తను నేను మనవారితోఁ జెప్పక మానను. (పోఁబోవును.)

సూ—(నటి చేయిపట్టుకొని) ఆఁగుము. మన ప్రభువు వారె యీ నాటక మొనర్చిరని వారికిఁ దెలిసిన యెడల భయముచే వారు నాటకపరిదర్శనము పాడుసేయుదురేమో యను సందేహముచే రహస్యముగ నుంచితిని. నిన్నుంచు మంటిని.

నటి—అట్లుకాదు. ఉత్సాహముచే నటకులు మఱింత బాగుగఁ బ్రదర్శింతురు.

సూ—నటీ! అట్లుకాదు. నేను జెప్పినమాట విను.

గీ. పరుని ధనమునకై పూచి ♦ పడఁగవచ్చు
నింటియతఁడున్న యింట వ ♦ సింపవచ్చుఁ
గాని నాటక కర్తయా ♦ కవి యెదుటను
నాటకంబాడ లేరెట్టి ♦ నటకులైన.

నటీ! ఇఁక నాలస్యముసేయక శరదృతువునుగూర్చి పాడుము.

నటి—ప్రస్తుతానుభవములోనున్న వసంతర్తునుగూర్చి పాడిననేమి?

ఉ. చల్లనిచందనంబున ర • సాలఫలంబులఁగోకిలధ్వనిన్
మొల్లలబంతులన్ సరస • ఫుల్లసరోజమిళిందఝంకృతిన్
మల్లెలదండలన్ మలయ • మందసుగంధిలమారుతంబులన్
బెల్లగునీవసంతబుతు • వేసరివేసరి వేఁగువారికిన్.

సూ—నటీ! నీవంటిపడుచుదానికీఋతువు సుఖప్రదము కావచ్చునుగాని వార్ధకమునను న్న నాకుమాత్ర మిచ్చటియెండలు, అబ్బ! అబ్బ!

(నేపథ్యమున) అబ్బ! అబ్బ!

సూ—అడుగో భూతభీరుఁడు. "అబ్బ!అబ్బ!".యనుచు రంగమునఁబ్రవేశించినాఁడు. ఇఁకఁబోవుదమురమ్ము.

(నిష్క్రమింతురు.)

ఇదిప్రస్తావన.

శ్రీ

దుర్యోధనాంతము.

ప్రథమాంకము.

(1వ రంగము.)

ద్వైపాయనహ్రదతీరము.

ప్రవేశము—భూతభీరుఁడు.

భూత—(తక్కుచుఁ దాఁగుచు నులికిపడుచువచ్చి) బ్బబ్బ! ఈదిక్కుమాలిన దయ్యాలభయము నాకెక్కడ ండి దాఁపురించినదోగాని, ఒంటరిగా నెప్పుడు పోవలెనన్న, ాప్రాణసంకటం తెచ్చిపెడుతుంది. మాఅన్న, మాఅయ్య, లికిపడి) ఈవేళ మాఅయ్య వైకరథం చక్రంక్రిందపడి నలిగి చ్చిపోయినాఁడు. వాడిపేరెత్తితే ఎక్కడదయ్యం ఐనన్నుపడ తాడోఅనిభయం. అట్లా, మావాళ్ళు "నీకీపిరికితనం యెక్కడ నుండి వచ్చిందిరా" అనితిట్టె యీభయంతీర్చడానికే చిన్నప్పటి నుంచి, వంటలేనిచేనుకాపు. పాడుబడ్డయింటివాసం, వల్లకాటి

కావలి, మళ్ళిరానోడిమోత, ఇంకాయెన్నెన్నో గొప్పపనులు చేయించి, పట్టపగలు మిట్టమధ్యాన్నము, నట్టనడురాత్రి, పోరానిచోట్లకంత వెంటబెట్టుకొని, పంటరెగాపంపిచూచారు గాని, మరేససేంఅంటేను. దయ్యంఅంటే(ఉలికిపడి) వెన్ను జల్ జల్ మనటంమానలేదు. నేనుకూడ యెంతో చేసి చూచి నాను. మీసాల్ దువ్వినాను. బంటుదుస్తు సంపాయించాను. కత్తిచేత్తో పట్టినాను, పదిమందిమధ్యన ధైర్యంగాతిరిగినాను, మామునలిఅవ్వమీద నడుముకట్టి కుస్తీచేసినాను. యెన్నో చేసినాను. ఏంచేస్తేనేంవంటరిగా రాత్రియింటిగడప దాటాలంటే మాత్రంకొంచెంజంకే. దీనికితగినట్లు నాకుమిక్కిలికష్టమైన వృత్తిదాపరించింది. ఏమిచెయ్యను.(నడియగును) ఆ!ఆ! (అనిభయమందును)

[ప్రవేశము లంబపాదుఁడు]

భూత—ఓరన్నానీవా! నేనుమరేమిటో అనుకున్నాను.

లంబ—ఓరీనన్నే దయ్యంఅనుకున్నావు. నేనేమి నీ కండ్లకు దయ్యంలాగున్నానా?

భూత—తటాలుననినుచూచి అనుకున్నారా! పోనీ దానికేంగాని యీవేళకొట్లాట యేలాగున్నది?

లంబ—అహాహా! యేమికొట్లాట. పేమిపోట్లాట.

యేమిక త్తిపోట్లు. యేమికర్రదెబ్బలు. యేమిబాణాలు, యేమి బళ్ళెములు. యేమిమొండెములు. యేమితుండెములు. యేమి రక్తం. యేమిశబ్దాం. అబ్బబ్బ! చెప్పడానికి అలవిగాని పోట్లాట యీవేళ యెన్నోయుద్ధాల్లో యేమహారాజు బంట్లమనో చెప్పు కొని పోరుల్లో పౌరుషంచూపించకపోయినా, పోరయిపోయిన తర్వాత చచ్చిపోయిన బంట్లదుస్తులు వస్తువులు, దోచుకొన టంలో మహాపౌరుషం చూపించినాము కానియేదియెక్కడ యిటువంటిపోరు చూడలేదు.

భూత—నీవుచెప్పుతుంటేనే నాగుండె దడదడ కొట్టు కుంటున్నది. అదిచూస్తే యేలాగుండునో ?

లంబ—ఓరీ! పిరికోడా నీకెప్పుడీదయ్యాల భయం పోతుంది ఆపాడుభయంవుంటే మనవృత్తిలోపైకెక్క లేవు సుమా ?

భూత—లేదురాఅన్నా! ఆదక్షిణగోగ్రహణయుద్ధం తర్వాత విరాటసైనికుడి మెడలోహారం పుటుక్కున తెంపేసరికి "హా" అనిలేచి పైనపడినాడురా! అప్పటినుంచి ఏపీనుంగదగ్గ రకు పోవాలన్నాగుండె గుబేల్ గుబేల్ మంటుంది. పోనీనా భయంకేంగాని, ఈవేళనీకేమైన కొంచమో, గొప్పో దొరి కిందా ?

లంబ—(తనలో) నిజంచెప్పితేవీనికి భాగంపెట్టాలి.

(ప్రకాశముగా) ఏమిదొరికిందిరా ! యేమిదొరక లేదు. ఈవేళ యుద్ధం అయినంత సేపు, రథాలకిందపడకుండ యేనుఁగులకింద నలగకుండ, గుఱ్ఱాలలో నిరుకుకోకుండా, జనములోఁ జిక్కుకోకుండా లంబపాదుడనే నా పేరుకుతగినట్లు. అటువుఁకి యిటు దూకి; అటువంగి, యిటుయెగిరి, ప్రాణం కాపాడుకోవడంతోనే సరిపోయింది.

భూత—నన్నుపిరికిఅన్నావు నీవుమహాధైర్యంతో పని చేసినావు.

లంబ—సరే! మనఅయ్యను చూచినావా ?

భూత—ఆ ! చూచినాను.

లంబ—యెక్కడ ?

భూత—పొలికలనిలో.

లంబ—యేమిచేస్తూవున్నాఁడు ?

భూత—ఏమిలేదు.

లంబ—నీతోయేమైననన్నాడా ?

భూత—లేదు.

లంబ—నీవేమి అడుగలేదా ?

భూత—లేదు.

లంబ—ఎందుకుమాట్లాడి రాలేదు.

భూత—ఎందుకు మాట్లాడిరావలెను?

లంబ—విశేషంవుంటే తెలుసుకోనడానికి.

భూత—అయ్యనుజూచి నాకుభయమైనది.

లంబ—తండ్రినిచూచి భయమెందులకు ?

భూత—భూతమై పిశాచమైనిక్కుడినలెనే నన్నుకొట్టునను భీతిచేత.

లంబ—ఓరీ! నిర్భాగ్యుడా! తండ్రిచచ్చిపోయినాడా?

భూత—నేనుదగ్గఱకుబోయి చూడలేదు.

లంబ—మఱినీవు చూచినదేమిటి ?

భూత—ఏమిటా ? మనయ్యకాళ్ళు నిగడదన్ని కళ్ళు తేలవేసి. చేతులుబారజాపి. బిర్రబిగిసి పడివుండాడు.

లంబ& భూత—హోరయ్యా! (అనికౌగిలించుకొని యేడ్తురు.)

[ప్రవేశము—భీముని వేటకాండ్లు]

1 వేట—అరే! వీళ్ళెవళ్ళో దయ్యాలకు భయపడే వాళ్ళులాగున్నారు. కొంచెం వేడుకచూద్దామా ?

2 వేట—కానీ. (1 వేటనిష్క్రమించి తెల్లబట్టకప్పుకొని ప్రవేశింతురు.)

భూత—(చూచివణకుచు) ఆ! ఆ! (అనిచూపును.)

లంబ—తమ్ముడా! అధైర్యపడబోక. దయ్యంగియ్యం, నాజతకిరా, మనమిద్దఱంగలసి వీళ్ళనితన్ని పంపుదాం.

భూత—హోరన్న! నాకంతగుండె నిబ్బరం లేదు. నీవేపోయివాళ్ళనుతరిమివేయి.

అంబ—దయ్యాలయితే నేనొకడనేపోయి తరుముదును. యెముక నూంసంవున్న మనుష్యులు వాళ్లిద్దఱు.

1 వేఁట—మేము ఈవనదేవుళ్ళము.

2 వేఁట—మిమ్మలిసి యిప్పుడే చంపుతాము.

లంబ—మీసంగతినేనెఱుఁగుదును. నాయొక్కవృత్తి దయ్యాలన్ను భూతాలను దొంగిలించడం. ఇఁక మీవట్టివేషాలకుభయపడము.

1 వేఁట—అట్లయిన నిన్నిప్పుడే చంపుతాము. (అని క్రిందపడవైచి నోరుమూయును.)

2 వేఁట—ఇఁక నిన్నుకూడ బలిచేసుకుంటాం.

భూత—దయ్యాలసాముల్లారా! నన్నిడవండి. మీకు బలికావలిస్తే, మేఁకలు, కోళ్ళు తెచ్చిపెడతాను.

2 వేఁట—(1 వేఁటతో నాలోచించి) సరే! నీవుమామీఁద భక్తితో వున్నావుకాఁబట్టి, నీవుతేబొయ్యేకోళ్ళు, మేఁకలు, పుచ్చుకొని, సంతోషించి నిన్నువిడుస్తాం నీవు త్వరగాపోయి తీసికొనిరా.

భూత—అట్లాగనేసామి! దండాలుపోతా. (కొంచెము నడచి తనలో) అమ్మయ్య! ఇప్పటికి బ్రతికిపోయినాను. కోళ్లు మేఁకలు దొరికినా వీళ్ళకు తెచ్చియిస్తాను. లేకుంటే కాలికి బుద్ధిచెప్పి, పరుగూ, యింకొకదేశానికి.

1 వేఁట—ఏమి గొణుగుతున్నావు ?

భూత—పోమె. పోమె. (నిష్క్రమించును.)

1 వేఁట—వాఁడు పోయినాఁడు. నీవెవ్వరో చెప్పు.

లంబ—క—క్క—క్క.

2 వేఁట—ఓహెూ ! నీకు కక్కకావలెనా ?

లంబ—ప—ప్పు—ప్పు.

2 వేఁట—పప్పులుకూడ కావలెనా ? ఇవిగో పప్పులు. (అనివీపుపైనఁగొట్టును.)

లంబ—నేను కౌరవబంటునుకాను. పాండవబంటును.

1 వేఁట—ఛీ ! పాండవ సేనలో, యింతపిరికి వాళ్లున్నారురా.

లంబ—(తనలో) వీళ్ళముందు మొదట, ధైర్యంగా నటిస్తాం అప్పుడైన విడుస్తారేమో ! (ప్రకాశముగా) ఆ ! పిరికితనము మా యింటపుట్టిన ఆడుకుక్కకైన లేదు.

1 వేఁట—సరి. అదంతయెందుకు ? మాకు నీవెవ్వరో చెప్పు.

లంబ—ఏమిటే ! మహాపైకివచ్చి మాట్లాడుతూ వున్నావు. నాకు కోపంవస్తే యేమౌతుందనుకున్నావేమిటె ?

1 వేఁట—విస్తారము తన్నులు యెందుకు తింటావు ? నీ సంగతిచెప్పు.

లంం—ఆ ! అవమర్యాదగా మాట్లాడుతావేమి ? నా

సంగతి యెరుగుదువా ?

1 వేట—ఈ నాడు నీకు చెడుదినం. (అని కొట్టం బోవును.)

లంబ—(తప్పించుకొని) నేను ధర్మరాజంత శాంతం కలోడిని కాబట్టి బ్రితికిపోయినావు. ఇంకొకసారి నామీందికి రా. నీ పని చెప్తాను.

1 వేట—ఇదిగో చెప్పు. (మరల కొట్టంబోవును.)

లంబ—(తప్పించుకొని) నీవు పెద్దమనిషివి. నేను పెద్ద మనిషిని. నాజోలికి రాకు. నీకేమి కావలో చెప్పు.

1 వేట—అట్లా దారికిరా! మాకు దుర్యోధనరాజు దాక్కొనియున్నచోటు చూపించవలె.

లంబ—(తనలో) ఆహా! వీళ్ళను వదలించుకునే దారి నాకు తెలిసింది. వేడుక చేస్తా. నాపేరు లంబపాదుడుగదా. (ప్రకాశముగా) ఓరీ! పిచ్చివాళ్ళలారా! ఈమాత్రింపనికా, నాకు కోపము తెప్పించినారు. ఇంతే. ఇదుగో ఒక్కనిమిషంలో ఐతే మీకు దుర్యోధనమహారాజొక్కడే కావలెనా మరి యింకెవ్వరయినా కావలెనా ?

1 వేట—మాకు కావలిసం దారాజొక్కడే తక్కిన వాళ్ళంతా చచ్చిపోయినారా ?

లంబ—ఏమీ నేను లేనూ.

1 వేట—ఛీ! నీకోసంకూడా వెతకవలసినంత అవ

నరమేమి వచ్చిందిమాకు.

2 వేట—అదిగాక మా చేతతన్నులు తింటూనేవుంటివి. నీవుయింకా నిన్నెక్కడో యెందుకు వెతకవలె ?

లంబ—ఆ! ఆ! మర్యాదగామాట్లాడండి సరేకాని ఆరాజుగారిని యిక్కడనేచూపనా యింకెక్కడనైనా చూపనా ?

1 వేట—ఆయన యెక్కడవుంటే అక్కడేచూపు. నీయిష్టంవచ్చినకాడకి ఆరాజువస్తాడా !

లంబ—ఓహో ! ఇంతేనా ! నాసంగతేమనుకున్నారు? ఇంద్రజాలము టక్కుటమారావిద్దెలన్ని నాకు తెలుసును. మీకుఆయన్నిచూడడమొకటేకాదు కావలిస్తే నేనిక్కడనున్నానని మీకగపడకుండా మాయమైపోతా.

2 వేట—(మెడపట్టుకొని) ఓరీ!ఏది! మాయముగా! చూస్తాం.

లంబ—అబ్బబ్బ! వదులు. (వదలించుకొని) నిమ్మళం, నిమ్మళం, ఉరికితే పొద్దుకుంకుద్దటయ్యా! మొట్టమొదట రాజును మీకుచూపించితర్వాత మాయమైపోతా!

1 వేట—తర్వాత నీ మనసొచ్చినట్లుచావు. మాకాయననుమాత్రం చూపించు.

లంబ—మంచిది ఇట్లారండి. నావెంటరండి. అదుదుగో అటుచూడండి. (వారలుచూచుచుండగా వెనుకకొదిగి

య్యద్దరివీధులపై చెరియొక చరవుచరచి పారిపోవును.)

1 వేఁట—అరే! అరే! తప్పించుకొనిపోయినాఁడురా! జిత్తులమారినక్క, (అనియిద్దరు వానివెంబడించి మరలివచ్చి)

2 వేఁట—సరే! మళ్ళీమనచేతిలో చిక్కఁడుగనకనా, పోనీసంగతిపోనీ! ఆదుర్యోధనరాజుగారు వున్నతావింకా తెలియనేలేదా ?

1 వేఁట—లేదురా! మనధర్మరాజుగారి ఉత్తరువు మీఁదయెన్నోచోట్లు వెతకినానుకాని వారిజాడయే లేదు.

2 వేఁట—నాకూ తెలియలేదు ఇంక కనుక్కొందాము రా.

1 వేఁట—అదుగో యెవ్వరివో మాటలు వినబడు తున్నాయి ఆపొదలోదూరి విందాము. (నిష్క్రమింతురు)

రెండవ రంగము

[ప్రవేశము—దుర్యోధనుఁడు సంజయుఁడు]

దుర్యో—(చింతాక్రాంతుఁడై) సంజయా! ఇట్టిదురదృష్టవంతునింకను వెనుదగిలి వచ్చుచుంటివా ? ఏమిసేయుంది తినను !

ఉ. పోయెను భీష్మకుంభజులు, పోయెను, కర్ణుఁడుమద్రనాథుఁడున్
బోయిరి, తమ్ములాప్తులును బుత్రులుమిత్రులునస్మదీయులున్

పోయిరి, వైరులం దెదసభూ
స్థలి, నైననునిట్టివానివెటా
బాయవుపేరిమమై నెటులు
పరిస్తుతిఁ జేసెద నిన్ను సంజయా!

సంజ—రాజా! ఊరడిల్లుము. విధివిధానంబున కేమని వగచిన నేమిప్రయోజనము.

దుర్యో—ఊరడిల్లుచునేయున్నాను. లేక యిప్పుడేమి చేయనగు?

తే. గీ. తనదుయత్నములన్నియుఁ ♦ దగులఁబెట్టి
పాడుదైవంబు వైరులఁ ♦ బ్రబలఁజేయ
విధివిధంబంచు దనుమాటి ♦ వెతలకోర్చి?
యూరడిల్లకే మొనరింప ♦ నోపునరుఁడు.

పోనిమ్ము. అడ్డు లేక శత్రువులు మనలఁ జేయువధములో నీవెట్లు బ్రతుక గలిగితివి?

సంజ—మహారాజా! నేను నుజావవలసిన దే. ఆకల్లోలంబున, రక్తసిక్తశరీరులై, పాండవవీరులెల్లరు విచ్చలవిడి వర్తింపుచుండిరి. అందు నేను ధృష్టద్యుమ్నసాత్యకులచేఁ బడఁగా, ధృష్టద్యుమ్నుండు నన్ను ఖండింపనుద్యుక్తుఁడయ్యెను.

దుర్యో—చావసిద్ధముగానున్న వారితలలు గోయుటలో నాతఁడుచాల నిపుణుఁడే. తరువాత.

సంజ—అంతఁ బారిజాశత్యజించి నే భగవంతుఁడలంచితి.

దుర్యో— (హేళనముగా) భగవంతుఁడు ప్రత్యక్షమయ్యెనా ?

సంజ—లేదు. కానితద్భక్తుండగు వేదవ్యాసుండగపడి, వారలనివారించి నన్నునీకడ కేఁగుమని చెప్పి యంతర్ధానుండయ్యె.

దుర్యో—మేలయ్యె. మనవారింకెవ్వరయిన బ్రతికియున్నారా?

సంజ—నేను పాలికలసితో నున్నంతదనుక కృపాచార్యుండును గృతవర్మయు, నశ్వత్థామయుఁ బాగునేయున్నారు. మఱియు నేనందునుండివీడివచ్చుముందే, యుద్ధముమానుమనియు, నీవెందైననగపడినఁ బట్టి తెమ్మనియు, ధర్మరాజాజ్ఞఁ బంపియుండెను. కావుననామువ్వురును బ్రతికిపోయిరనియే నానమ్మకము.

దుర్యో—బాగు, బాగు ! ద్రోణపుత్త్రుఁడగు నశ్వత్థామ యింకనున్నాఁడా? అట్లైననామనోరథంబీడేఱుఁగాక.

సీ. ఆదిలో సేనకు ♦ నధిపుఁజేయఁగ భీష్ము
డెఱిఁగించెదనునేర్పు ♦ తెలుఁగులెల్ల

నాపైనద్రోణు నా • యకుఁజేయనన్నియో
గతులవైరులకు మే • ళ్ళతఁడొనర్చె
తరువాతఁగర్ణుని • దంటు పెద్దగఁజేయ
శాపంబులాతని • శక్తినణఁచె
వంతశల్యునకు సై • న్యాధిపత్యముసంగ
నల్లురమేళ్ళెంచి • యతఁడుచచ్చె
తే. గీ. నందఱును బాండవుల పక్ష • మైరికాదె
ద్రోణసుతుఁడొక్కఁడే నన్నుఁ • దొంటినుండి
ప్రీతిఁజూచెడి నతఁడుండ • భీతిలేదు
సమయమునుగాంచి పగఁదీర్పఁ • జాలువాఁడ.

సంజ — రాజా! రాజా! ఏమంటివి ?

దుర్యో — నను మొదటి నుండియు విశ్వాసముతోఁ గొల్చు నశ్వత్థామబ్రతికియుంటచే నాతనిసాహాయ్యముతో భూమినపాండవముగానొనర్చి యాపైన నేపమొదననుచున్నాను. మఱేమియులేదు.

సంజ — అయ్యో! ఇదియెట్టిపూనిక ?

మ. గురుఁడున్ భీష్ముఁడుకర్ణుఁడాదిగమహా
కోదండవిద్వాంసులున్
వరధీరానుజులొక్క నూర్గురుకరుల్
వార్వంబులున్ బెక్కు కా

ల్వురలున్ జేరులు రాజ్యముంగలుగుచో
లొంగింపలేకుంటె వే
సరణిన్ మువ్వురచేతఁ బాండవులపై
సాధింతువో వైరమున్.

దుర్యో—సంజయా! నీ హేళనమున కిదియాసమయము ?

సంజ—పాపము శాంతించెడుఁగాక! రారాజా! నిన్ను నేనా, హేళనము సేయువాఁడను? నీవు తలంచినదియసాధ్యమని చెప్పుటకట్లంటిగాక.

దుర్యో—సరే! మఱి నన్నేమి సేయుమనెదవు ?

సంజ—వినుము. నీకు మేలుకోరి చెప్పెద,

క. ధర్మాత్ముఁడు దారుఁడమిత
నిర్మలగుణుఁడుం గృపావి • నీతుఁడు ప్రియుఁడున్
మర్మవిదూరమనస్కుఁడు
ధర్మతనూజుండు బంధు • తతిహితుఁడనఘా.

దుర్యో—అందుచేతనే కాఁబోలు నింతమంది బంధువులకుఁ బరలోకలాభ కారణుండయ్యె.

సంజ—అంతయు నెఱిఁగియు ననుభవించియు, నింకను బాండవులదే తప్పనుచున్నావా? రామాయణమంతయు విన్న తరువాత సీతను దెచ్చుకొనబోయినందులకు రామునిదే నేరమనుచున్నావా ?

దుర్యో—అబ్బా! ఈగొడవయేల? ధర్మసుతుఁడు నీవు చెప్పిన సద్గుణములఁగలిగియే యుండనిమ్ము. ఐననా కేమి?

సంజ—ఆలనితమ్ములును నట్టివారే? మఱియునాతని మాట నేనాఁడునుజవదాటనివారు.

దుర్యో—కానిమ్ము.

సంజ—దీనదయాళుఁడగు శ్రీకృష్ణుఁడునుగలఁడు.

దుర్యో—నేనెఱుఁగనా?

సంజ—ఎఱుఁగుదువు కావున,

తే. గీ. ఇట్టిదౌర్జన్యమునుమాని • యేగి, ధర్మ
సుతునితో సఖ్య మొనరింపఁ • జూచుకొనుము
కృష్ణుఁడొనగూర్చు హితమునే • కీభవించి
పాండుతనయులతో సౌఖ్య • మొందుమధిప.

దుర్యో—నీవింతసేపు బోధించినదాని పర్యవసాన మిదియా? చాలుఁజాలు. కౌరవేశ్వరుఁడు రాజ్యముపోయి నను నింతనీచస్థితికి వచ్చుననుకొంటివా?

సంజ—

సీ. రారాజ నీకు మే • ల్గోరినా బోఁటులు
విన్నవించెడిమాట • వినగదయ్య
కర్ణదుశ్శాసన • గాంధారజానుజ
మర్మదురోచ్ఛధనల్ • మఱుపురుయ్య

ద్రోణగాంగేయులు ♦ తొలినుండిసంధియే
తగునన్నవాక్యముల్ ♦ దలఁపుమయ్య
పరులచేనోడింపఁ ♦ బడినందులకునింత
పగఁబెంచియాత్మలో ♦ వగవకయ్య
తే. గీ. నొసటివ్రాలెవ్వనికి మార్పఁ ♦ బొసఁగదయ్య
గడచినవియెల్లఁ దల్వక ♦ విడువుమయ్య
ధర్మసూనునితోఁబొత్తు ♦ ధర్మమయ్య
వాంఛితంబయ్యె యాత్రింబు ♦ వదలుమయ్య.

దుర్యో—వెఱ్ఱిసంజయా! ఒకవేళ ధర్మజు కాళ్ళపైఁబడనేనొప్పుకొన్నను గృష్ణుఁడుపోనఁగనిచ్చునా? ఆతఁడు భూభారహరణార్థంబై దిగిన దైవమనికదా మీరుచెప్పెదరు. నేనొకింత స్థూలశరీరుండఁగావునఁ దనప్రియసతియగు ధరాదేవికినన్ను మోయుశ్రమము సాధ్యమైనంతత్వరలోఁ దొలగింపనే చూచుచుండును. మఱియు నన్నెవరు సహించినను భీముఁడు సహించునా? వారందఱట్లుండ నేనట్టిహీనమార్గమును బూనుదునా?

చ. కురుకులమందుఁబుట్టి, పలు ♦ కోట్లజనంబులకెల్ల రాజనై
కరినగరంబునేలి యతి ♦ గౌరవధీరులగోష్ఠినుండి నూ
ర్గురుఘనులైనతమ్ములను ♦ గొల్పడి యోడినసిగ్గు లేక నేఁ
బరులనుగొల్చి కూడుదిని♦ ప్రాణమునిల్పుకొనంగ నేర్తునే.

సంజ—మఱియే మొనర్ప వలయునని నీయుద్దేశము?

దుర్యో—మొదటనే చెప్పలేదా? భూమిని నపాండవముగనొనర్ప వలయునని.

సంజ—మహారాజా! ఎట్లొనర్ప నెంచితివి? మన యోధవీరులలో నేఁబేరొక్కనిన మువ్వురుఁదప్పఁ దక్కినవా రందరు నని గూలిరి. ధరణియంతయు వైరులస్వాధీన మయినది. నీవుమాత్రము వారిచేఁబడక యెందుండెదు?

దుర్యో—అదియా! నీసందేహము భయపడకుము. జలస్తంభనవిద్య నాకేర్పియుండిన విధంబీవెఱుంగుదువు. ద్వైపాయనం బనంబఱగు నీ హ్రదంబున నావిద్య మూలమున నీటమునింగియుండెద. నాయునికి నరుండెవ్వఁడును నెఱుఁగఁ జాలఁడు. నీవింతలో నేఁగి ద్రోణాత్మజుం డొక్కనిరమ్ము. నేనాతనితో సంభాషింపవలయు.

సంజ—దేవరాజ్ఞ శిరమునవహించెద కాని కురురాజా! పెద్దవాఁడను నావిన్నపము—

దుర్యో—నీవెన్నినుడివినను నామనోనిశ్చయమును మాన్పఁజాలవు. అదిగో! ఎవరోవచ్చుచున్న సడియగుచున్నది. నేనిదే నీరంబులఁ జొచ్చెదను.

సంజ—నీతండ్రి ధృతరాష్ట్రునకేమని చెప్పుమనియెదు.

దుర్యో—ఏమనియా ?

చ. దురమున నీకుమారకులు
తొంబదియెన్మిది మందియేరికై ?
మరణమునొందిరాజనుఁడు
మానసమందునఁ గ్రాలుకోపమున్
బోరికసిక్రొవ్వఁబొందునృప
పుత్త్రిలఁగీఁటడఁగించుదాఁక మా
మ్కరుఁడును యోధనుండు నినుఁ
గాంచఁగఁజాలఁడటంచుఁ బల్కుమీ.

(అని చెంతనున్న హ్రదంబున దుముకును.)

సంజ—అక్కటా! సర్వధారుణీతలంబునకును రారాజై చెలంగినవాఁడు తుదకెట్టిస్థితికివచ్చెను! నేనెంత చెప్పఁబోయి నను వినక పాండవులపై నతిమాత్సర్యము వహించు కర్ణాదుల దుర్బోధనలిమూర్ఖుఁడు మనంబున నెంతగాఁటముగాఁ బాటించుచున్నాఁడు! స్వభావమున మూర్ఖుఁడైనను మొదటినుండియు దుష్టసహవాసం బలవడకుండిన యెడల దుర్యోధనుఁడు సద్గతికి వచ్చియుండునేమో ? శకునికర్ణదుశ్శాసనులారా! రణమునఁ గూలియిప్పుడేలోకమున నున్నారలో కాని మీబోధనలు కౌరవేశ్వరు నెంతకుఁదెచ్చినవో యిప్పుడైనఁ దెలిసినదా ?

సీ. మాయజూదమున ధ ♦ ర్మజు గెల్చితినటంచు
గర్వించినఫలంబుఁ ♦ గాంచుశకుని!
పాంచాలిదేవిని ♦ బరిభవించినయట్టి
దుష్కార్యమిటుతెచ్చె ♦ దుస్ససేన!
బవరంబునను గెల్తుఁ ♦ బాండుసూనుల నెల్ల
నంటివీ వేమయ్యె ♦ నరయుకర్ణ!
కురురాజు మదినింకఁ ♦ గ్రోధంబుఁ బెంచిన
సద్గతియిది కురు ♦ సభ్యులార!
తే. గీ. వినుఁడి! మీవాక్యములనవి ♦ వేకుఁడగుచుఁ
బాండుసూనులనీతండు ♦ పరిభవించి
శౌరినలయించి, ధర్మజుఁ ♦ బోరిమిమ్ము
నమ్మి కౌరవకులమెల్ల ♦ వమ్ముఁ జేసె——

ఐనను వారందఱనననేల! ఈసుయోధనుబుద్ధి వక్రింబుగా కుండినయెడల వారెన్నినుడివినను లెక్కకువచ్చియుండునా? అక్కటా! ఈబంధువిరోధంబుననైన పోరెందఱకెన్ని కష్టములఁ దెచ్చిపెట్టినది.

సీ. సుతులుచావఁగనేడ్చి ♦ బ్రతుకుతెర్వును లేక
మూలనాకలిమూల్గు ♦ ముసలివారు
మగలుపోరునఁజావ ♦ పసిబిడ్డలఁ జూచి
యోడరువునకేడ్చు ♦ నాఁడువారు

శాత్రిగాఁ బెండ్లాడి ♦ కూర్మిఁ గాఁడనిఁ బావ
సురుడీనగతి నేడ్చు ♦ యువతిగణము
తల్లి ముందుగ లేక ♦ తండ్రి పోర నశింప
ఘీతిల్లి కడు ♦ రోజు పిన్నవారు
తే. గీ. మిత్రు చావునఁ జింతింతు ♦ మిత్రచయము
నధిపుఁడనిఁ గూల విలపించు ♦ నాశ్రితాళి
యిట్టి ఘోరములెన్నియో ♦ యెనఁగుచుండ
విజయు సంగ్రామమున పేరు ♦ వినరుగాక
యన్నియును జూచు నీశ్వరుం ♦ డరయ లేఁడొ
సంగరాంతంబునను శోఁగు ♦ సంకులంబు

హా! జరిగినదానికి నేనెంత చింతించిన నేమి ప్రయోజనము? కానున్నది కాక మానదు. (ముందుఁ జూచి) అహో! అల్లదె పాండు సైనికు లింకను గసిదీరక వైరులకై వెదకుచు నీదెస వచ్చుచున్నారు. (చెంత నడియాగును) ఎవరక్కడ?

[తెరలో]

1 ఎవరైన నీకేల?
కృత—2మాపని వేరు నీపని వేరు. నీవు నీదారిఁ బొమ్ము
అశ్వ—ఎవ్వరా! చెప్పెద.

మ. తమగుర్వంచు నొకింత యెంచకయ
వాత్సల్యంబుమైఁ బోరిలోఁ

దము మన్నించిన దెల్ల మన్నించి
సత్యానీక మందోర్వ లే
క, మహాత్ముండగు ద్రోణుఁ గల్లనుడి సం
గ్రామంబు మాన్పించి దు
ష్టమతిన్ జంపిన వారి కాలుఁడను
నశ్వత్థామ నే వచ్చెదన్.

(కత్తిఁ ద్రిప్పుచు నశ్వత్థామ ప్రవేశించును. వెంటనే కృపాచార్యుండును, కృతవర్మయుఁ బ్రవేశింతురు.)

కృపా—కుమారా! శాంతింపుము. శాంతింపుము. మహామహాఘనులెందఱో పోయిరి. మనము మువ్వుర మేమి చేయఁగలము?

కృత—(సంజయునిఁ జూడఁగని) ఓహో! సంజయా! నీవా మమ్ము హెచ్చరించినది? వైరులని తలంచియట్లు పరుషోత్తరం బొసంగితిని. క్షమింతువుగాక!

సంజ—అయ్యా! నేఁ జెప్పెడిదా? కర్ణకఠోరంబులగు వార్తలువినిన యీ చెవులకు మిత్రవాక్యంబు లెట్టివైనను హృదయరంజకము లే! అశ్వత్థామా! ఏలయింకను గోపోద్దీపితుండవై చెలంగెదు? కృతవర్మా! రాజునకు మనము నలుగురమే మిగిలియున్నాము.

కృత—రారాజింకను జీవితుఁడై యున్నాఁడా?

అశ్వ—ఎందున్నాఁడు!

చ. తనకొఱకే కృపాంతరములందిన, యు
దగ్రసమీకవివేక మానసుల్
తనువులు గోలుపోవ, నమి
తంబుగ సేనలనుర్గుగాఁగఁబో
రున ఘనులట్లుఁ జావక,
విరోధులు నవ్వఁగ మృత్యుభీతిపా
రెనుఁ; దనుగొల్పు మాకును
మఱేదలతెత్తగ సిగ్గుఁగల్గగాఁ.

కృత—అశ్వత్థామా! అశ్వత్థామా! ఏలయీయనవ
సరపుమాటలు? సంజయా! కురురాజెందున్నాఁడు?

సంజ—ఈహ్రదంబున.

కృపా&కృత—ఏమీ? యీహ్రదంబుననా?

అశ్వ—ఈరీతినైనఁదనువుఁ దొరంగధైర్యము నవలం
బించెఁగదా?

సంజ—(కృతవర్మ కృపాచార్యులతో)ఔను.హ్రదము
ననే నజీవుఁడై యున్నాఁడు. (అశ్వత్థామతో) ద్రోణ
పుత్రా! రారాజునీవనుకొనినంత పిఱికివాఁడు కాఁడుసుమా!
నిజమారయక నిష్ఠురములేల పల్కెదవు.

కృపా—(అశ్వత్థామతో)కుమారా! కోపము శాంతిం
పుము. సంజయా! దయయుంచి కురురాజసంగతి వివరించి
చెప్పుము.

సంజ—మీరువినినట్లు కృష్ణద్వైపాయనుచే రక్షింపఁ బడియుండురాఁ దనువంతను బలుగాయములు గలిగి రక్తసిక్తుండై కడుబడలి దీనవదనుండై యున్నకౌరవేశ్వరుంగాంచి, వ్యాకులమానసుండనై యాతనితో సంభాషించితిని. అతఁడు మనవారందఱు సంగరనిహతులైనందులకు మిగులఁ జింతించె. అంతమీరు మువ్వురు సర్వమారణకారణంబునుండి వెలువడి యుసురులు దక్కించుకొన్నది. ... ...

అశ్వ—దక్కించుకొనుట ? వీరిద్దఱునను దోడితేకున్న నా ప్రాణము సంతోషపూర్వకముగ సంగరస్థలి కప్పగించి యుందును.

కృపా—కుమారా ! నిన్ను బతిమాలుకొనెద. కురురాజు గతి విననిమ్ము.

సంజ—ఆతనితో విన్నవించి, యేమి సేయనుంటివని యడుగ మనమునలుపురమైనను మిగిలియుంటిమని సంతసించి యశ్వత్థామను జూడవలెననియు, నాతఁడు తోడుగఁ బాండవులపైఁ బగదీర్పనుంటి ననియుఁబలికె.

అశ్వ—ఏమీ, అట్లనియెనా! నే నాతనిఁ దప్పగా నెంచితిని.

సంజ—నేనందుండి వారించి ధర్మరాజుతో సంధి సేయుమని చెప్పితి కాని నామాట లాలకింపక తన జలస్తంభన విద్య

మూలమున మిమ్ము ముప్వురను గాంచుదనుక నీవై ద్వైపాయన హ్రదంబునందుండెదనని తన్నీరంబులఁ బ్రవేశించె. చూచితివా? ద్రోణనందనా! నీ వేదియు నెఱుంగకయే రారాజును భీరువని తూలనాడితివి.

కృత—(అశ్వత్థామతో) వింటివా! ధర్మరాజునితో సఖ్యమొనర్చుమని మేము నీతో చెప్పినట్లే రారాజుతో సంజయుఁడును జెప్పియున్నాఁడు.

అశ్వ—(సంజయునితో) సంజయా! రారాజు నిప్పుడే హ్రదంబునుండి వెలికిఁబిలువుము. నాకోపోద్రేకమున నాడిన వాక్యములకై క్షమింపవేఁడి తరువాతఁ గార్యము నాలోచించెదము.

కృ—(అపవారించి సంజయునితో) సంజయా! ధర్మరాజుతో సంధియిప్పుడైనను సమకూర్చుట మేలని నేనును గృతవర్మయుఁదలంచి యశ్వత్థామనుగూడ సందులకు సమ్మతింపఁ జేయ యత్నించితిమి.

సంజ—(అపవారించి) అతని వాక్యధోరణిఁజూడ మీ యత్నంబులు సఫలము లగునట్లు లేదే.

కృపా—(అపవారించి) లేదు. తనతండ్రిఁ జంపినను కోపమునఁ బాండవులపైఁ బోరెదననియు లేక జీవంబులఁ ద్యజించెదననియు ననుచున్నాఁడు. ఏమి చేయుదము?

సంజ—(అపవారించి) దుర్యోధన మహారాజును నష్టే

పెంకితనమును బూనియున్నాఁడు. ఇప్పుడే వీరిద్దఱకును సంభాషణ జరిగెనా కార్యము చెడును. కావున మన మీతని నోడంబఱచువఱకు దుర్యోధనునతఁడు దర్శింపరాదు.

కృపా—(అపవారించి) నేను నట్లే తలంచెద. కాని యీతఁడొప్పునా ?

సంజ—(అపవారించి) ఇంకొకసారి చెప్పిచూడుము, నేనును చెప్పెద.

అశ్వ—ఏదియో మీరు రహస్యమాడుచున్నారు ! సంధివచనములు కావుగదా !

కృపా—ఔనవియే. వినుము. కోపము—

అశ్వ—నే వినను. కృపాచార్యా ! నీవాదంబు సకారణంబుగాదు.

సీ. రారాజయిన వాని ♦ వైరికాళ్ళకు మ్రొక్కు-
మనిచెప్ప మనబోంట్ల ♦ కర్హమొక్కొ ?
చెప్పిననాతండు ♦ చేరిదాయాదులఁ
దప్పుఁగావఁగ వేఁడ ♦ నొప్పునొక్కొ ?
ఒప్పెఁబో పాండవుల్ ♦ యుద్ధమందోడిన
వారితో సంధికి ♦ వలతురొక్కొ ?
చేసినవారల ♦ చేసన్నలమెలంగఁ
గౌరవేశునికిట్టి ♦ కర్త్రమొక్కొ?

తే. గీ. యూరయుఁగఁ బోరిలోఁగూలి ◆ వీరలోక
మందుటయె మేలనెడుమాట ◆ యనృతమొకొ ?
యధిపునకయి పోర మనక ◆ నర్హమొకొ ?
మంచిగతి చెప్పుడివియేటి ◆ మాటలొకొ ?

సంజ — అశ్వత్థామా ! నీమాటలు విన్నకొలందినాకు విచారంబడఁగి యచ్చెరువయ్యెడు మొదట కురురాజుపైనంత కోపముతో మాటాడి యింతలోనే యాతని యభిమానము గాపాడెదవేల ?

అశ్వ — పాలికలనువీడి పలాయన మొందెనని విని, మృత్యుభీతినో, రాజ్యకాంక్షనో, యట్లొనర్చెనని తలంచి. "సింహకిశోరంబనుచు నాదరింప నక్కకూనయయ్యెరా" యను భ్రమంబున మనంబెఱియ నట్లంటి. కాని పాండవులపై నింకను వైరభావమున నున్నాఁడని నీవలన వినినతోడనే నా దురభిప్రాయంబునకై నన్ను నిందించుకొని యెప్పటియట్ల రారాజునకై నా పితృహంతకులతోఁ బోర నుద్యుక్తుండ నైనాఁడ.

సంజ — మేలు ! మేలు ! మన దుర్యోధనరాజున్నంత దనుక మనమాతనిసంసేవ నుండవలసినదే. కాని పాండవులపై నీకంతకోపమేల కలుగవలయును ? నిజమెంచిచూడ నీ కలహంబు వారిచెయిదము కాదని తోచుచుండుటలేదా !

మత్తకోకిలవృత్తములు.

నీతిమంతులు పాండుపుత్త్రుల • నింద్యవర్తను లేల యీ
రీతివారలఁగోడిపొత్తుప • రిగ్రహింపవుపాడియే!

అశ్వ—నీతిమార్గగులౌటఁ గల్లల • నీచులట్టుల పల్కి ధ
ర్మేతరంబుగ నొందఱంబోలి • యుందిరెంతయు వీరులై

సంజ—ఘోరసంగరమందుపోరెడి • క్రోధబుద్ధి మెలంగుచో
వారిచేష్టలనెంచి యప్పటి • వర్తనన్నిరసించెదే.

కృత—నేర మొక్కటి యెంచి పల్కెదు • నీదుతండ్రిని జంపఁగా
వేగ తప్పులఁ జెప్పి పాండవ • వీరులెందునఁ జేసినన్.

అశ్వ—నిగ్గఁజాలఁక భీష్ముముందున • నిన్ శిఖండిని దెచ్చి యే
సిగ్గులేకయె నంపశయ్యను • జేర్చిరాతని జూడమే.

కృప—మొగ్గరంబున విల్లువీడెన • మోఘవాక్కున భీష్ముఁడా
యెగ్గుపాండుకుమారులందున • నేలమోపఁగఁ జూఁచెదే.

అశ్వ—సోమదత్తిని జంపి రేగతి? • సైంధవున్ వధ సేయుచో
నేమి చేసిరి? కృష్ణుఁడుండఁగ • నింతయున్ సమకూడెగా

సంజ—ఆమహాత్ముఁడు వారిచర్యల • నాత్మ మెచ్చుటగాదె? సు
క్షేమముం జెడినా నిగర్హణ • నేయఁగా మము బోంట్లకున్

అశ్వ—మెచ్చి కృష్ణుఁడు బావలందును • మేలు వారికిఁ జేయుని
మ్మ్రచ్చుగింతు నెకారవేషుని • హీనమానవు సేయఁగాన్

సంజ — దెచ్చెరన్ హితమూని ధర్మజు ♦ చెంతనుండియు నింకఁబై
సచ్చరిత్రుకుఁడై మెలంగుచు ♦ సౌఖ్యముండుట సైన్యమే.

అశ్వ — వారిపంచలఁ గౌరవేశుఁడు ♦ వర్తిలంగదు సౌఖ్యమే
పోరనోడినవానివారలు ♦ పోటుమాటలఁ జంపరే

కృపా — కారణంబిసుమంత లేకయె ♦ క్రౌర్యభావముఁ బూనెడి
వారియర్ మనకౌరవేశుని ♦ యాగడంబిది కాదొకో.

సంజ — ఉత్సాహవృత్తము.

వినుము ద్రోణపుత్త్ర సంధి ♦ వేగ సేయకుండినన్
మనము కౌరవేశ్వరుండు ♦ మడిసి యదిగొ చూడుమీ
వనమృగాదు లడ్డులేక ♦ వచ్చితినెడి మృతజనం
బును దొరలుచుండుముతల ♦ పోయె మెంతనీచమో

అశ్వ — మృతుఁడ నౌదునని భయపడెద ననుకొంటివా. సంజయా !

సంజ — కాదు. కాదు. అటు తుచ్ఛజంతువులచే నెవరును నండ లేకుండుగతి దుర్యోధనునకు — కాదు. కాదు. ఆతని కళేబరమునకుఁ దప్పింపుమని నిన్నుఁ బ్రార్థించుచున్నాఁడ.

అశ్వ — (తలవంచి యాలోచించును.)

సంజ — మఱియు నీతండ్రియగు ద్రోణాచార్యులీ వమీ

కము కూడదని యెంత చెప్పినో నీవెఱుఁగవా ? వేయేల ? యుద్ధమునకై దుర్యోధనునిఁ గర్ణుఁడొకదినము పురికొల్పఁబోవ నీవే కోపమునఁ గర్ణునిపైఁ గత్తిఁ దూసి యుండలేదా ! అట్టి నీవే యిప్పుడు మనముగ్గురతోడ దుర్యోధనుని మఱియొక సారి పాండవులపైఁ బురికొల్పి స్వర్గమున నున్న మీ తండ్రి కనిష్టము నొనర్చెదవా ?

అశ్వ—ఇంతకుఁ దెచ్చిన పాండవులను మా తండ్రి మాత్రము క్షమించునా ?

సంజ—అయ్యో ! తన్ను జయించురీతి పాండవులకుఁ జెప్పిన మీతండ్రియా క్షమింపకుండును.

కృత—మనము పాండవులతోఁ బోరి వీరత్వమున మడిసినను గురురాజున కెట్టిలాభమగును? అదియుఁగాక నీవు పోయిన నీముసలి తల్లిని నెవఁడు పోషించును ? తండ్రిచావున కై పగఁదీర్చుపూనిక తల్లినిఁ బోషించుటలో నేల యుండఁ గూడదు ?

అశ్వ—(కొంతదనుక నాలోచించి) ఆహా ! తండ్రీ ! ధనురాచార్యవర్యా ! నిన్నుఁ జంపినందులకై ప్రతిక్రియ నొనర్పనున్న నన్ను వీర లనేకయుక్తియుక్తంబులగు వాక్యంబులచేఁ బాండవుల స్నేహమే రారాజునకు మేలనుచున్నారు.

నే నోడంబడుచున్నందులకు క్షమించుము.

తే. గీ. ఆది నిను నన్నుఁ బోషించి • నట్టి ప్రభువు
కొఱకు ననుగన్న తల్లి నీ • కూఁతురన్న
కొఱకు నీ పాంతకుల పొత్తుఁ • గోరుచుంటిఁ
గాని నాకొఱ కెంతయుఁ • గాదుకాదు.

(ప్రకాశముగా) పెద్దలు మీరనిన వాక్యంబుల కియ్యకొన కుండువాఁడనా? ఒకవేళ దుర్యోధనరాజే యొప్పకుండిన నే నేమి చేయఁగలవాఁడను. అతఁడు పట్టిన పట్టు వీఁడువాఁడు గాఁడే?

కృపా—మనము చెప్పిన నేలయొప్పఁడు? ఇప్పుడు దుర్బోధలనుఁ జేయుటకుఁ గర్ణాదులున్నారా?

అశ్వ—ఒకవేళ నొప్పకున్న నేమిచేయుఁడు?

కృపా—నీతండ్రిమాటలును మా మాటలును కూటుచే సింతకువచ్చెను. ఇంకను వినకున్నఁ గానున్నదిపూర్తి గాఁగలదు.

[తెరలో కలకలము]

కృత—పాండు సేనలీ దెసకుఁ వచ్చినవి. మన మిందుండరాదు.

అశ్వ—కృపాచార్యా! రారాజు సంధి కొప్పకున్న నాకరవాలమున కీవచ్చునాఁటిలోఁ గొండఱ నాహుతులఁ జేయ సెలవిచ్చెదవా ?

కృపా—అశ్వత్థామా! అశ్వత్థామా! దయయుంచి రమ్ము.

(నిష్క్రమింతురు.)

ప్రథమాంకము.

౧వ రంగము.

(దుర్యోధనుఁడు ప్రవేశించును.)

దుర్యో—మంజరి ద్విపద—

ఎట్లెట్లు! తుదకెల్ల నీరీతియయ్యెఁ
గా! నాదు బాల్యంపుఁ గసిదీర్పఁ బోయి
చేసినయత్నముల్ చివరకునన్నె
నిర్మూలమొనరించె ; నిజముగా నాదు
వాంఛ లేకులమెల్ల వమ్ముగాఁ జేసె
నాకొఱకై కాదె నాతమ్ములెంత
దోశ్శక్తిమంతులు దునుమఁబడిరి
నాకొఱకై కాదె నయతత్వవిదుఁడు
భీష్ముండు మాతాత పితరునికంటె
గురువౌట వంద్యుఁడౌ కుంభసంభవుఁడు
నధికవీరుఁడు మిత్రుఁడైన కర్ణుఁడు
మఱియెందఱో గొప్ప మానవేశ్వరులు
రణభూమినున్నారు రక్తపిండములై

ఇంక లెక్కకుమీఱి యెన్నొ గుట్టలుగఁ
బడియున్న బంటులఁ బలుకంగనేల ?
అక్కటా యిదియంత నవసినేఁ బంచి
యీయకుండుటఁగదా యేతెంచె ; నయ్యొ
నాపేరుఁదలఁచి యీనాడు వృద్ధులును,
విధవలు, బాలురు, వెతలనెన్నెన్నొ
కడుపుచు నేడ్తురో కడు దిక్కుమాలి
ఛీ! యిట్టి పాపుఁడ సిగ్గింత లేక
ఘనులైనయనుచరుల్ కదనమందెల్లఁ
జావఁగ, నొక్కండ శస్త్రంబుపైని
బడకుండ నింకను బ్రతికియున్నాఁడ
ఆ ! యేల ! నావారందఱు చనిరె !
కృపుఁడు ద్రోణిసుతుఁడు కృతవర్మలేరె !
వారలిప్పుడై కదా వచ్చి పాండవుల
నింకనైనను జేరి హితముండుమనుచు
బోధించిపోయిరి ; బుద్ధినూహింప
దురదృష్టమెంతటి దోశ్శక్తిమంతు
పూన్కినైనఁగదల్చి పోకార్చు ; జనుఁడు
దృఢచిత్తుఁడై యొక్క తెఱఁగుననొవ్వ
నసఁగద్దునవు విధి యడ్డమైనిలిచి
చేసినయత్నముల్ చెఱుపుచునుండ

నురుశౌర్య యుతుఁడయ్యు నొక్కింతసడలి
వెనుజూచి ఛీ! యని వెతఁజెందకున్నె?
వలయుదానినిఁ జేరపడిఁ బోవుచుండి
దానికైవచ్చు నితరుల ముందురికి
యలసి యొకండాఁగ నాతనిఁద్రోచి
పడఁద్రొక్కి ముందుకుఁ బయనింతు రొరులు.
పడినవాఁడొక్కింత వఱకట్టులుండి
సేదదేఱఁగ లేచి, చెలరేఁగి యఱుకు
మూఁకలోఁగలసి తామందునకరిగి
యలసిపోయినవారి నణఁగఁ ద్రొక్కుచును
దనవంతు మఱివచ్చి ధరఁగూలుదాఁక
వలయుదానిఁ జేర వాంఛించిపోవు
ధరనెప్పుడును సంఘధర్మమిట్లుండు
నొక్కఁడొక్కొకసారి యుర్విపై నలరి
యొరునకు తావిచ్చి యొయిద్రొల్గిపోవు.
కాపునమూవారు కలినోడిపోవు
కతన, నీయున్నదుకను దీనులటుల
ధర్మజునకు నన్ను చూసుఁగమ్మనిరి.
వారలన్నట్లు నేవతిఁ తునొక్కొ!
ఏమేమి? కురున్నృపుం డేనాఁడునైన
వెడఁగుదాయాదుల వేఁడఁ బోయెదునె?

ఘనులగ్రుంగఁగఁజేసి ఖలులపైకెత్తు
వసుధపై విధినీతి వసుమ్రగుఁగాక!
ధరణివణంకి భూధరము లెగిరిన
చంద్రసూర్యులు దివిఁ జరియింపకున్న
తారలురాలినఁ దనురక్తమంత
నవనిఁబారినను నేనాపాండు సుతుల
తో, హీనుఁడటుల, పొత్తున కొప్పఁగలనె?
మఱి వీలుఁజూచి యామత్తమానసుల
మట్టించి యమలోక మహిమకంపెదను.

(సడియగును.)

ఇదిగో వచ్చెదరట కెవ్వరోకాని
గెల్పునగర్వించి గేలిసేసెదరు
పాండు మూఁకలలోని బంట్లాదురేమొ?
కసితీర్చుకొనుతఱి కనఁబడుదాఁక
ఖలులైనవైరులు గాంచకుండుటకు
హ్రదమునందున డాఁగి యాసతోనుందు.

(హ్రదములోఁ బ్రవేశించును.)

శ్రీ

దుర్యోధనాంతము.

ద్వితీయాంశము.

ప్రథమరంగము.

[ప్రవేశము—1 వేటకాఁడు, ఉపపాండవులు, నకుల సహదేవులు]

నకు—వనవీరా! కురురా జెందున్నాఁడు?

1 వేట—మహాత్మా! అదుగో! ఆ మడుఁగులో నున్నాఁడు.

సహ—ఆమడుఁగుననా?

1 వేట—ఔను. సహదేవ రాజా! రాజుగారును, వాఁటి మొవ్వరో నలుగురును, మాట్లాడుచుండఁగా, నే నాపొదలో దాఁగొని చూచినాను.

1 ఉప—ఆనలుగు రెవ్వరై యుందురో?

నకు—ఎవ్వరననేల ? యుద్ధమున నుసురులుదక్కించు కొనిన కృపాచార్యాది రథికత్రియంబును, నాల్గవవాఁడుమాత్రి వారివలెనే బ్రతికిపోయిన మతియొకండును నయియుండ నోపు.

1వ వేఁట—ఒకఁడు ముసలివాఁడువలె కనఁబడెను.

2వ ఉప—నాకుఁ దెలిసినది. నాల్గవవాఁడు సంజయుఁడు.

1 ఉప—అయియుండనిమ్ము. కాని దుర్యోధనాశ్వత్థామలకు సంభాషణము జరిగెనా ?

సహ—కుమారా ! ఏల యడిగెదు ? భయపడెనవా ?

1వ ఉప—మనకందఱకు దైవసముఁడగు ధర్మజునకై యున్నిదినములు పోరిన వానికి నన్నియు నయినతరువాత ప్పుడేమిభయము!

2 ఉప—నట్టి మాటలతో నేమి ప్రయోజనము ? ఆ ్రదతీరమున కేగి దుర్యోధను హేళనముగాఁ బిలుతము ము.

నకు—వలదు. వలదు. శ్రీవన్నుదనుక మనము దుర్యో ను నేమియుఁ జేయఁగూడదని యన్నగారియాజ్ఞయైనది. ఇదే

(ప్రవేశము—ధర్మరాజు, భీముఁడు, అర్జునుఁడు,
శ్రీకృష్ణుఁడు! సాత్యకి, ధృష్టద్యుమ్నుఁడు)

ధర్మ—కృష్ణా! తమ్ముఁడును కుమారులును వేఁటకానితో నిందే పిలిచియున్నారు. దుర్యోధనుఁడున్న మడుపు సమీపమునందే యున్నదని తలంచెద.

అర్జు—అన్నా మఱచితిరా! ఇది మీకదా ద్వైపాయన హ్రదము.

భీము—మేలయ్యె.

కృష్ణు—ఇంకొకింత దవ్వుండినను, నీయట్టి బలశాలి నడువలేకుండునా?

ధృష్ట—మాయూర నాఁడు వారరుణోదయంబున నీవు గాని తేఱ హ్రదమునకు, ననుదినంబును నింతకంటె నెక్కువయే నడతురు. పాండవవీరులకు మాత్రము శక్తి లేకున్నదా?

అర్జు—నిజమే! మీ దేశపు సతి యొక్కతే, మా దేశపుఁ బురుషుల బలువుర వశులఁ జేసికొనును.

సాత్యకి—ధర్మజా! నడువ శ్రమగానున్నదా!

అర్జు—బావలారా! ఏమేమీ హేళనము? కృష్ణా నీవు కూఁగా నెన్నెన్నియో ఘనకార్యము లొనర్చిన మా కొంత దవ్వునడచుటయే కష్టమా!

ధర్మజా—అర్జునా! బాగుగఁ బల్కితివి.

ఉ. లక్కగృహంబు నందు నన
లంబుల దాటుట, ఘోరమౌ విషం
బెక్కఁగ భీముఁడుంట; సభ
నింతికి మానముపోక చేలముల్
పెక్కులువచ్చి చేకుఱుట;
భీకరమౌ రణమందు గెల్చుటల్
నిక్కము కృష్ణుచేఁ గలిగె
నేనొక కొంచెము నడ్వనేర్వనే.

భీము—ఔనన్నా! నిక్కువమే.

ఉ. పుట్టిననాఁట నుండియును
బోషణ చేసెను దండ్రిభంగి నా
కట్టడి కౌరవుల్ మనకు
గాఱియలెన్నొ తేఁగఁ బాపియా
నిట్టి మహానుభావుఁ డని
కింకొక శేషము గల్గ నేను మా
బట్టిన పట్టుదీఱఁ గురు
పార్థివునంకము లూడఁగొట్టమిన్.

ధర్మ—తమ్ముఁడా! శాంతింపుము. ఇంత దాఁకఁ జేసిన

బంధువధను చాలదా ! పాపము. నానేమిచేసినను నీకం
డేమిప్రీతి యొనర్పఁగలఁడు ? అసహాయుఁడు. కృష్ణా! ముందు
నకుఁ బోవుదమా !

కృష్ణు—అభ్యంతరమేమి? కాని మీమాటలువిన నా
కచ్చెరువయ్యెను. పోరాడినది నీకొఱకు. శౌర్యోద్రేకమును
జూపి పోరినవారునీతమ్ములు, మిత్రులు, మీమీబలంబులచే
మీరు గెల్పొంగొంటిరి. అనుభవించువారు మీరు. నడుమ
నే నెవ్వఁడను ? నొగలపైఁ గూర్చుండి, యీకోలతో మీ
తమ్ముని యాజ్ఞాప్రకారమున రథ్యములఁదోలుచుంటిని. ఇంత
తోడనే యుద్ధము జయించినట్లైనఁ బట్టణంబునఁగల సారథు
లందఱుచేరి ముల్లోకముల జయింతురు. సరి ! ధర్మజా ! నడు
వుము.

సాత్య —బావా ! నేనదీరినదా ! రాజగుణంబులు నీ
కిప్పుడు పూర్తిగనలవడు చున్నవి.

ధృష్ట—అవేవి ?

సాత్య—పూర్తిగనారగించుటయు, నొక్కింత నడచిన
నూర్పునిలుచుటయు.

ధర్మ—జాగగుచున్నది. కృష్ణా! రమ్ము. (ముందునకు
నడతురు.)

నకు—దుర్యోధనుఁడు దాఁగియున్న హ్రదమిదియే

2 ఉప—తా మిందు విచ్చేయుటకుఁ బూర్వమే వాని వాఁకిఁ బిలిచి తానొనర్చినదాని పర్యవసానముం జూప బాగని యెంచితిమి కాని చిన్నయ్య నకులుఁడు భవదాజ్ఞ యన్యంబని తెలిపి మమ్ము నివారించెను.

భీము—మేలు. కుమారా! మన గౌరవమునకుఁ దగి నట్లాలోచించితివి.

కృష్ణ & అర్జు—(ఆమోదము నటింతురు)

ధర్మ—కుమారా! దుర్యోధనరా జెట్టివాఁడయినను నీ తండ్రి తమ్ముఁడు. వాఁడు వాఁడనుచుఁ బ్రసంగించుట తప్పు.

కృష్ణ—(1వ ఉపపాండవునిఁ బురికొల్పును.)

1వ ఉప—తండ్రీ! మాకిన్ని యిడుమలఁ దెచ్చి పెట్టిన దుష్టునిపై నింకఁ జాలి యేలపూనెదరు?

సహ—తాఁ దీసిన గోఁత తాఁ గూలక తప్పునా?

ధర్మ—ఏమీ! దుష్టుఁడు! వాఁడు! ఈనీచసంబోధనము లన్నియు మన పెదతండ్రి కుమారునికే! పాపము. మీ యందఱిలో నొక్కఁడైన నాతని నాదరించి మాటాడరా!

భీము—ఆనాఁడు సభలో మనతో నాదుష్టుఁ డొక్క చల్లని వాక్యమైనను బలికెనా?

ధృష్ట—ఔను. ఎలుంగెత్తి యేడ్చునాపను బరిభవించు క్రూరునకుఁ జల్లనివాక్యములు నోటివెంట వచ్చునా?

కృష్ణు—(తిరిగి పురికొల్పును.)

ధర్మ—(కృష్ణునింగాంచి) ఇది బావగారి ప్రోత్సాహమా! కృష్ణా! నీకెప్పుడును హాస్యమే!

అర్జు—బావ సతతానందస్వరూపుఁడుగదా!

కృష్ణు—ఆ—నందునిచేఁ బెంపఁబడినవాఁగావున, నానందస్వరూపుఁడనయితిని. ఇఁకఁ బెద్దబావగారిమైత్రిచే హద్దులేని దయాగుణుఁడఁగావలసియున్నను,

ధర్మ—ఈ రెండు గుణములు నీకుఁ గ్రొత్తలా! మహాత్మా! కాని—

భీము—కాని దుష్టనిగ్రహంబుతోఁ గలిసియున్నవి.

ధర్మ—భీమా! ఆఁగుము. రిత్తమాటలచేఁ బ్రయోజనము లేదు. మాధవా! వచ్చిన కార్యము నాలోచింతము. దుర్యోధనుఁడీ మడువులో మన కందకుండదాఁగియుండుటచే నాతఁడమాత్రయావిద్య కతంబున సందేనిర్భయుండై యుండు. కావున సమరంబునకుఁ బిలిచినను వెలికిరాఁడేమో! వేదవిదితా! ఏమొనర్తము?

కృష్ణు—ధర్మజా! ఏలసందేహించెదు?

తే. గీ. మాయలనుఁబన్నియుప్పొంగు ♦ మానవులకు
మాయచేతనె తగుశిక్ష ♦ చేయవలెను

దుష్టచేష్టలఁ బ్రీతికెడు ♦ దురితచిత్తు
నట్టిచేష్టలె దండించు ♦ నంతవాఁడు.

మఱియు మాయామూర్తి చేఁగదా హిరణ్యకశిపుఁడు జయింపఁబడియె, యజ్ఞభగ్నంబునఁగదా రావణుఁ డోడెను. మాటల చాతుర్యముచేఁ గదా బలిచక్రవర్తి పాతాళంబున కంపఁబడెను. ఎప్పటికప్పటి కేయే యుపాయం బుపయోగంబౌనో, నద్దానిచేఁ గార్యము సాధింతుము. విచక్షణాజ్ఞానమె శౌర్యోద్రేకమున మేలిభాగము. కావున నిప్పుడు దుర్యోధనుఁడు వెలికివచ్చు నుపాయంబు చూడుము. తరువాతఁ బని నాలోచింతము.

అర్జు—అన్నా! మనబావ తన లీలావతారచర్యల నెంత మృదువుగఁ జెప్పెను? అతఁడే యట్లొనర్ప మనము మానుట కాతనికంటె నెక్కువవారమా? అదియుఁగాక—

క. మన మింతదాఁకఁ జేసిన
యనిలో మోసంబు లెన్నొ ♦ యగపడు టరుదే
యనుమాన మేల? నీకిటు
జననుత! తుద కన్నిధర్మ ♦ సాధనముగుటన్.

నకు—అగ్రజా! అన్నియు నయినతరువాత నిప్పుడా సందేహించుట?

అందఱు—కాదు. కాదు.

ధర్మ—మీరనినది యొక విధంబున మేలనియే తలం

చెద. ఎట్లన దుర్యోధనుఁడు రాజ్యపదవి నున్నంతదనుక మనపై ద్వేషముచే నేదియో కల్లోలముఁ బుట్టించుచు ధర నశాంతిఁ గల్గించుచునేయుండు. దుర్యోధనుఁడు లేకున్న— నొకవేళయుండి, రాజకార్యంబులఁ జేరకుండెనేని—భూమిపై శాంతి కలుగఁగలదు. కావున నేనిదే హ్రదముతీరమున కేఁగి దుర్యోధను హెచ్చరించి పిలిచి, నావాక్యములకియ్యకొనునో లేదో యడిగెద.

భీము—అవేవి ?

ధర్మ—తాను క్షత్రియుండయ్యు మృత్యుభీతి నట్లు జలంబుల దాఁగుట సరికాదనియుఁ దానందుండివచ్చి మనలఁ బోరవలయుననియు, లేక యందున కియ్యకొనఁడేని మనకు రాజ్యమిచ్చి, తా నొయిదొల్గి ధర్మజీవితంబు గడుపుచునుండ వలెననియుఁ జెప్ప నుద్దేశించినాఁడ. సమ్మతమా ?

భీము—తమ యిచ్చవచ్చిన ట్లొనర్పవచ్చును. కాని, యుద్ధమున నొప్పికొనక కురురాజు భీరుఁడై మననిచ్ఛించునేని, నా కెప్పుడెదురుపడకుండునట్లాజ్ఞాపింపుఁడు. అట్లైదురయ్యె నేని నా ప్రతిజ్ఞాప్రతికారంబుఁ దొడల విఱుగఁగొట్టియే తీరు వాఁడ.

అర్జు—వాని నిప్పుడు ప్రాణములతోఁ బో నిచ్చిన యెడల......

కృష్ణ—(నివారించి) అన్నగారికేల యెదురాడెదు! (జనాంతికముగ) అర్జునా! ఆసందేహము వలదు. ఈదినముననే సర్వమును బరిసమాప్తి కాఁగలదు.

ధర్మ—ఫల్గునా! ఏమంటివి?

అర్జు—ఏమియు లేదు. నీ యిష్టమే.

ధర్మ—వేఁట కాఁడా! ఇదియే కదా ప్రాఁదము!

వరి. (చెంత కేఁగి) ఓ ధృతరాష్ట్రనందనా! దుర్యోధనా!

ఉ. చిన్నతనంబునుండి మము
జేరఁగనీక, ధరాతలంబు మే
మెన్నియొ శాంతమార్గముల
నిమ్మని కోరిన నీక, నేఁడు నీ
పన్నుగడల్ సెడంగ, నిఁకఁ
బ్రాపితకర్మము వచ్చి చేరఁగా
విన్నన నెందకుండ మది
వీరుని యట్టుల నిల్చి యోర్వుమీ.

చ. విదురుఁడు ద్రోణుఁడుం గృపుఁడు
భీష్ముఁడు నీ వెఱుఁగంగఁ జెప్పరే
కదన మనేక దుఃఖచయ
కారకమంచును వారి వాక్యముల్

మదిఁ దలపోయవైతి ; ధర
మాకవుడే నగమిచ్చియున్న నీ
కిది సమకూఱకుండు భువి
యెల్లయు శాంతత మీఱియుండుగా,

సీ. ఈర్ష్యయుఁ గ్రోధంబు ♦ నెంతయో మదిఁబెంధి
పట్టురీతి మాపైని ♦ బఱపివాని
సమరంబు కూడదు ♦ సంధియే మేలన్న
విహితులౌ పెద్దల ♦ వినుటమాని
ప్రల్లదంబులనీదు ♦ పరితృప్తికై కొట్టు
దుష్టులమాటపై ♦ నిష్టమూని
సంధికై నేమున్న ♦ సర్వేశు నంపంగ
బంధించి యాతనిఁ ♦ బట్టఁబూని

తే.గీ. యొక్క సంతతివారిలో ♦ నుండరాని
యయ్యనీకంబె నీకిష్ట ♦ మయ్యెఁగాని
యాది నరయక నేనిప్పు ♦ డనిన వీని
యిందు దాగంగ సరియె నీ ♦ కింతయేని.

ఉ. ఐనదియయ్యె ; నీవు వడి
నా మదువుఁ వెడలంగవచ్చి మా
తో నని చేసిచచ్చిన హి
తుల్ నృపులుం గురుబాంధవాదులున్

మానసమందు సంతసిల
మాపయిఁ బోరుము గెల్వ నీకె మే
లౌ, నిఁక నోడితేని దివి
నందెదు వీరులకబ్బు సౌఖ్యముల్.

కృష్ణ—పార్థా! మీ అన్నగారి కారుణ్యభావమును జూచితివా!

సహ—బావా! అది మే మెఱుఁగనిదా!

భీము—దాని మూలముననే కౌరవు లింతవఱకును నిగ్గఁజాలిరి.

ధర్మ—కరి పురేశా! ఇంకను వినుము.

సీ. నీ కొఱకే కదా ♦ నీ తమ్ములెందఱో
కడుపోరి కూలిరి ♦ కదనమందు
నీకొఱకే కదా ♦ పాఁకటనియతులౌ
తాతయు ద్రోణుండు ♦ ధరణిఁ బడిరి
నీకొఱకే కదా ♦ నిఖిలరాజచయంబు
పలునష్టములనందె ♦ బవరమందు
నీకొఱకేకదా ♦ నిఖిలకౌరవసైన్య
మాహవంబునఁ బోరి ♦ యవనిఁగూలె.

తే.గీ. నీకొఱకుఁగాదె చచ్చెన ♦ నీకమెల్ల
నట్టి నీవెల్లరును జావ ♦ నరిగి యుందు

మాడువునందునఁ బ్రాణాశ • మహిమకతన
దాఁగెదవు వైరితతి నిన్నుఁ • దలఁచినన్వె.

క. రమ్మింక నేల దాఁగెద
విమ్మడువున, వెలికివచ్చి • యెల్లరుమెచ్చన్
మమ్మెల్లగెలిచి భూమి, సు
ఖమ్మొందుము లేక దివి సు • ఖమ్మును గనుమీ.

(మడువు లోనుండి దుర్యోధనుఁడు) ఎవరు నన్నుఁ బిలుచునది ?

ధర్మ—నీపినతండ్రి కుమారుఁడగు ధర్మజుఁడు. నీతో నొకింత మాటాడవచ్చితి. వెలికి రమ్ము.

దుర్యో—నాపినతండ్రి పెద్దభార్య యన్యాకాంక్షయై వర్తింప యముఁడను గంధర్వునిచే నామెకుఁగలిగినవాఁడవా?

అందఱు—(కోపము నటింతురు)

భీము—ఓరీ! కురుకులహంతకా! నిన్నొక్కింతలో నా యమునిపురికే యంపెదము.

సాత్య—ఓరీ! కుంతీదేవి యాదవవంశజనిత యని మఱచితివిగా!

ధృష్ట—కులస్త్రీలవంచించుటలో నా దుష్టుఁడు క్రొత్తవాఁడా ?

1 ఉప—వీని తండ్రి జననము మాత్రమెట్టిది?

అర్జు—ఈమాట సైపరానిది.

ధర్మ—సైపరానిదే, కాని, సర్వమును గోల్పడుటచే నీమూర్ఖునికి మతి తప్పినదేమో? ఇంకొకసారి చెప్పెద. ఓరీ! దుర్యోధనా! మీ మెట్టిపుట్టుక పుట్టినను సత్కులోద్భవుఁడవు. నీవిందు దాఁగుటయేలరా?

శా. తాతల్ తండ్రిలనాటి మాటలనుఁ బైఁ
దప్పింగనేలా, మహా
ఖ్యాతింగాంచితి కౌరవేశుఁడయి సం
గ్రామంబునం గెల్వఁగాఁ
జేతంగాక బలంబులెల్ల మడియన్
సిగ్గింతయున్ లేకయే
భీతిం జెందితి సత్కులుండవయి
నీ పేరెల్ల నీరయ్యెఁగా?

" ఉ. శూరుఁడ వంద్రుసీ మదువు
చొచ్చుట శౌర్యము చొప్ప! మానమే
యూరికిఁబోయె? నాజి నృపు
లోమదురే నృపుఁడన్న మాత్రమే
కౌరవవంశ జాతుఁడవు
కష్టపుఁ జచ్చుటఁ దెచ్చుకొంటి నీ
పేరును పెంపుమాని యరి
బృందము నవ్వఁగ నిట్లు సేయుదే?

చ. కొడుకులు తమ్ములుం గలన
ఘోరపుఁ జావులు సావఁ జూచి యె
ట్లోడఁబడె నీదు బుద్ధి యొడ
లోముటకై నిను రాజరాజ యి
మ్మడువున కీడ్చి తెచ్చె విధి
మానము ప్రాణముకంటెఁ జాల, నె
క్కుడగుట చెప్పఁగా వినవొకో
కదు నీచతఁ బొంది తక్కటా!

శా. అంభోగర్భముసొచ్చి పాండుసుత బా
హాగర్వ దుర్వార సం
రంభంబోర్వక డాఁగియుండె నఁట!
రారాజిస్సిరో! చచ్చుచో
గాంభీర్యంబును ధైర్యమున్విడిచి, దో
ర్గర్వంబు బెండయ్యెనే!
శుంభన్మానము దూలెఁ గాక ని జన
స్తోమంబు నిందింపదే.

చ. అని మముఁ నోర్చినం బృథివి
యంతయు నేలఁగవచ్చు లేక చ
చ్చిన, సురసద్మ సౌఖ్యములు
చేకుఱు రెండు దెఱంగులందు, నో

ప్పనియది లేదు, డాఁగనాఁడుఁ
బాటును బ్రాణముచేటు దెచ్చుకో
ల్వినుము, మనుము నీ వెమర్పుఁదగు
వేయివిధంబులఁ జాటి చెప్పెదన్.''

(భారతము; శల్య.)

సాత్య—ద్రౌపదీసోదరా ! కురురాజు మాటలమూలమున బావగారి కోపము హెచ్చయినది. వానిని బ్రాణములతోఁ బోవనిచ్చునట్లు తోఁపదు.

ధృష్ట—కానిమ్ము. మంచిదే. ఆదుష్టుఁడు మనద్రౌపదికొనర్చిన పరాభవంబునకై వానిని ముక్కముక్కలుగ గోసినను నాకసిదీఱదు.

దుర్యో—యమనందనా ! లోనికుళ్ళు వెలికిఁ జెప్పితినని కోపించితివా ! క్షమింపుము. మఱియు నేను ప్రాణభీతినిందుఁ దాఁగితినని హేళనము చేసెదవేల ? మృత్యువన నెట్టి మూఢజంతువులును భయపడుచున్న బుద్ధిగల మానవుఁడే ప్రాణభీతి నొందుట యాశ్చర్యమా ?

సహ—కావుననే నీవు మృగతుల్యుఁడవు.

దుర్యో—మీరెప్పుడును ప్రాణభయంబును బొందనే లేదా ? ఆనాఁడు ద్రౌపదిని సభలో మే మిచ్చవచ్చినట్లు మానించుచుండఁగా నెనుబోఁతులవలెమీరందఱు దుఃఖుచుండియు నడ్డపడకుండుట మీరు కదలిన మా కరవాలంబుల కెర

యగుదురను భయముచే గదా ?

అర్జు—ఓరీ ! సుయోధనా! మే మప్పుడూరకుండుట మాయన్నగారి యాజ్ఞకు భయమందిగాని మీమీ తెల్లు పోచలకు భయపడికాదు.

భీము—అన్నా! అన్నా ! ఎంతకాల మీయసందర్భ ప్రలాపము !

కృష్ణ—(సంతోషముఁజూపును.)

ధర్మ—సుయోధనా ! ఈయనవసరంబులగు వాక్యంబులమాని వెలికివచ్చి యుద్ధమొనర్పుము. లేదా నిన్నిందుంచియే నీ మదమును బూడ్పించెద.

దుర్యో—మేలు. మేలు. నీవుపాండవుల కేకాక చచ్చిన పాములఁగొట్టు వీరులకును, నగ్రజుండవని యెఱుఁగనైతి.

ధర్మ—ఏమీ !

దుర్యో—గజ తురగాది చతురంగబల సమేతులరై, సర్వబంధుపరివృతులై, జయోత్సాహులైయున్న మీ యందఱతో నొక్క రథమైనను లేక పట్టనాయుధంబును లేక, తోడ నొక్క యనుచరుండును లేక నిరుత్సాహినగు నన్నొక్కని బోరుమనుట న్యాయమా ? ఇట్టి యేకాకి నెంత దూఱినను లోకము నిన్ను వీరుఁడందురా ?

ధర్మ—ఇదియా నీ సందేహము ?

దుర్యో—కాదు. కాదు. మఱియుఁ గలదు. దినాది నుండియుఁ బోరిపోరి కడు బడలినాఁడ. మీరును నలసియే యుందురు. నేఁడు శిబిరములకేగి రేపు రండు. నేను నొకింత విశ్రమించెద. రేపు యుద్ధమున మిగిలినవారిని గూర్చుకొని వచ్చెద.

ధర్మ—మాధవా! తమ్ములారా! దీనికేమని తిరిగి చెప్పెదు?

భీమ—ఈదుష్టు నిప్పుడే వధించుట మేలు. వీఁడున్నంత కాల మనర్థకములు వచ్చుచునేయుండును.

అర్జు—ఔను. రేపటి కుం డెన్ని విశేషములు జరుగునో?

ధృష్ట—వీని నిప్పుడే కడ తేర్చిపోవుదము.

కృష్ణ—బావా! ముందీతని వెలికిఁదెచ్చు మార్గమాలోచింపుము.

ధర్మ—దుర్యోధనా! బంధువధముతో నిండిన యిన్ని దినములును జాలును. ఈదినమే యుద్ధము చాలింపవలయు. కావున వెలికిరమ్ము.

దుర్యో—ఈ దినమున నేనెట్లయినను రాఁదలచుకొనలేదు. మఱియొకమాట! ఒకవేళ మిమ్ము గెలిచినను నే నొక్కఁడను నావారలులేకయే యెట్టుల రాజ్యమేలఁగలను!

అట్టి పదవియేల ? కాల్చనా ? కావున నారాజ్యమంతయు నీ కిచ్చెద.

(అందఱు నవ్వుదురు.)

1 ఉప—ఓహో! పిన్నయ్యగారి యౌదార్యస్వభావమును, గాకము లెంత హాయిగాఁ బాడుచున్నవి.

2 ఉప—శునకములు నన్నిలోకములకుఁ దెలియునట్లు ఘోషింపుచున్నవి.

సహ—గర్దభములో.

సాత్య—అన్నా! వయసుమీరినతరువాతఁగులట పతివ్రత యగునుజుమా !

కృష్ణ—అది లోకములో సహజమే.

ధర్మ—ఓరీ ! దుర్యోధనా ! నీ దాక్షిణ్యస్వభావము నెంతగాఁ గొనియాడవలెను ? నీవు రాజ్య మిచ్చెదవా? ఆదినుండియు నీచరిత నెఱుఁగనివానివలె నాకు నీ వినయము నేర్ప వచ్చెదవా ? అట్లు భూమి నిచ్చువాఁడవేయయిన నీ సంకులమంతయు నేల కలుగవలయు ?

సీ. ఆదినుండియు మమ్ము ♦ నణఁపజూడఁగ నేల ?
భూమి నీయఁగ నీకు ♦ బుద్ధియున్నఁ
దరుణిని సభలోనఁ ♦ బరిభవింపఁగ నేల ?
భూమినీయఁగ నీకు ♦ బుద్ధియున్నఁ

గలుప రీతినిమమ్ము ♦ గానకంపఁగనేల ?
భూమినీయఁగ నీకు ♦ బుద్ధియున్నఁ
బొత్తుగోరక పోరు ♦ పురికొల్పికొననేల?
భూమినీయఁగ నీకు ♦ బుద్ధియున్న.

తే. గీ. వినుము నీమది నాబుద్ధి ♦ వీసమున్న
నీరములదాగఁగానేల ? ♦ నీచునటులు?
మమ్ము శిబిరంబులకుఁ బంపి ♦ మైమఱపున
నుండ కసితీర్పనూహింతు ♦ వెండెగాక

కృష్ణ—(మందహాసముచేయును.)

నకు—ఈతఁడంతటిపనికిని దగినవాఁడె.

ధర్మ—సుయోధనా! ఒకవేళ నీవిప్పుడిచ్చినను నేను బరిగ్రహింపను.

మ. నృపులేనాఁడును దానముల్ గొనరు వా
నిన్ శత్రురాజీయశౌ
ర్య పథంబే గయికొంట? కావ వృథగా
నాలస్యమింకేల నీ
కపటంబెల్లనుమాని రమ్మిటకు, సం
గ్రామంబునన్ నిన్ను ధా
త్రిపయిం గూలఁగనేసి, మీఁదట ధరి
త్రిన్నేను బాలించెదన్.

అర్జు—జయము! జయ మగ్రజా! బాగుగఁబల్కితిరి?

భీము—అన్నా సెలవిమ్ము. వీనితో నిన్ని మాటలేల. నీటఁజొచ్చి యిప్పుడే యీమూఢుని వెలుపలికీడ్చి తెచ్చెద.

ధర్మ—వృకోదరా! ఇంటోపోయెదు? ఆతఁడందు జలస్తంభన విద్యాబలోన్నతుఁడై యున్నాఁడే! భూమిపై నే మయినఁ జేయఁగలము. నీటిలో వాని కిప్పుడు స్థానబలిమి కలుగుటచేఁ దొల్లి కరీంద్రుని నొంచిన మకరిపోల్కి నాతఁడు నిర్భయుఁడు. కృష్ణా! ఏమి చేయుమనియెదవు?

కృష్ణ—కోపంబునఁ బడకటింటఁ బ్రవేశించిన భామిని వలెనే నావిద్యతో నీటఁ బ్రవేశించిన వాఁడును బ్రబలుఁడై యుండు.

అర్జు—మనసత్యాదేవికతన బావకది యనుభవమే.

సాత్య—మీ దుర్యోధనన్నను బోలు ధుర్యులందరు నబలలైన మముఁబోలు బావలగతి యిఁక నేమౌను!

సహ—అచ్యుతా! మాయన్న దేహంబున నబలఁ గాకున్నను నీవనినట్లు మనోవిధంబులచే నంతమాత్రమైన వాఁడు.

1 ఉప—అహాహా! మనపిన్నయ్య కిట్టి పిటికితన మున్నదని తెలిసియుండిన నీయుద్ధమయి యింతమంది చచ టకుఁ బూర్వమే వాని భీరు స్వభావమునకుఁ దగినట్లు కా గృహాపురాణివాసం బందుంచియుందుముగదా!

2 ఉప—ఔను. అప్పు డాతఁడు కాంతలనింతకు రెండంతలు పోలియుండును. ఎట్లన్న స్త్రీలకు నొడసోకని యంతఃపురంబులలోను వీనికి వెలుతురేచొరని కారాగృహాంతరమున నివాసము. వారికిఁ జేలికలగు సువర్ణ కంకణములు. వీనికి మిక్కిలి బలువులగు నినుప కంకణములు.

కృష్ణ—(పురికొల్పును.)

సహ— అల్లైన మా దుర్యోధన మహారాజు పిఱికివాఁడా ! దుర్యోధనమహారాజా ! వీరు నిను బిఱికివాఁడనుచున్నారు.

నకు—అక్కటా ! కరిపురేశ్వరునకుఁ గోపమువచ్చునేమో ! మనగతియేమి ?

ధృష్ట—కరిపురేశ్వరుఁడు కావుననే వీనికిఁ నేనుఁగునకున్నంత ధైర్యమున్నది.

2 ఉప—కావుననే కరికున్న గుణమీయన కింకొకటియున్నది.

కృష్ణ—ఏమిగుణము ?

2 ఉప—గజము నీటిలోఁ బ్రవేశించి మగుడి రానను. చూడుఁడు. మాపిన్నయ్యయు రెండు దినములనుండి నీళ్ళలోనున్నను వెలికి రాననుచున్నాఁడు.

సహ—చూచితివా ! సుయోధనా ! నిన్నువీరందఱు

హేళనము చేయుచున్నారు. అన్నా !

ధృష్ట—అన్నా ! అనెదవేల ? "అక్క" యనుము.

సాత్య—ఎట్లనిన నేమి ? నీటిలో జపముచేయువారికి స్త్రీపురుషభేదముండునా ?

కృష్ణ—ఏమి జపము ?

అర్జు—కొంగజపము.

1 ఉప—అంతకంటె నెక్కువ జపమే.

2 ఉప—ఎట్లెక్కువ ?

1 ఉప—కొంగ నీటిలో నొక్క కాలేయుంచి యొక గంటసేపు మాత్రమే చేయును. మనరాజునీటిలో నొడలంతయు ముంచి రెండు దినములనుండియు జపము చేయుచున్నాఁడు.

సహ—కాదుకాదు. రారాజుచేయు జపమైపోయినది. కావున స్నానార్థమై యిందుదిగి కొంచమాలస్యము చేసినాఁడు.

అర్జు—ఓహో ! పుణ్యస్నానమా?

దుర్యో—(హ్రదమునుండి పైకురుకును. పాండవులు వెనుక కురికి హ్రదమున కడ్డముగా నిలుతురు.)

దుర్యో—

మ. అరరే ! అర్జున ! క్రిందుమీదెఱుఁగకీ
వట్లాడెదేలాననుౕ
బిఱికింగాఁ దలపోసియాఁడుదనుచుం
- జ్రేలంగ శంకింపవా !

విరటుంగొల్చినవేషముగ మఱచితే !
వేయేల నే గారవే
శ్వగుఁడో! యాఁడుదియో యెఱుఁగుమిఁక నీ
వాక్ప్రౌఢిమల్ మాన్పఁగాఁ.

(అని పై కురుకఁబోఁగా కృష్ణుఁడు దుర్యోధనుని; భీముఁడు అర్జునుని పట్టి నిల్పుదురు.)

కృష్ణ—రారాజు మహావీరుఁడని నేమొదటనుండియే చెప్పలేదా !

భీము—తమ్ముఁడా ! ఈ నీచుని నీవే వధించిన, నా ప్రతిజ్ఞ నెరవేఱుటెట్లు ?

ధర్మ— విజయా ! ఆతఁడు తను త్రాణాదులులేక యున్నాఁడు. అట్టివానితోఁ బోరుట యధర్మము.

అర్జు—అన్నా ! క్షమింపుము. వీఁడు పైకివచ్చినతీరు చూచి యొకింత కోపించితి. వృకోదరా ! నీప్రతిజ్ఞ త్వరలోఁ దీర్పుము.మన మకంటకుల మయ్యెదము.

దుర్యో—(తనలో)నేకోపముతో నీరువెడలివచ్చుటచే మోసము జరిగినది. నేఁదలంచినంత మందికంటె నెక్కువమం దియేవచ్చి నను ముట్టడించి యున్నారు. అందఱుపై నొక్క పెట్టునఁ బోరినన్నిప్పుడేఁజంపుదురు. మగుడిహ్రదముసొచ్చు టకు వీ రడ్డముగ నిలిచియున్నారు. ఏమి చేయుదును ?— ఆ ! తెలిసినది. వీరందఱు నాపైఁ బోరకుండునట్లు ధర్మజు

నడిగెద. ఒక్కొక్కఁడుగావచ్చి నా గదాయుద్ధమునకుఁ బురి కొల్పి యెల్లర నుక్కడంచెదఁగాక! మొదట ధైర్యమునటింప వలెను.

కృష్ణ—బావగారేమియో దీర్ఘాలోచన మొనర్చు చున్నారు.

సహ—కాదు. ఇప్పుడేగదా పుణ్యస్నానమైనది. అక్కా!

మఱచితి—అన్నా! రెండు దినములనుండి స్నానముచేయుటచే నీయొడలెంత శుభ్రముగానున్నది!

దుర్యో—ఓరీ! కీచుపిట్టలారా! మీహేళనములింకను మానరుగా! మీకందఱకు నే భయమందెద ననుకొంటిరా! సింహరాజము సృగాల సంకులంబునకు జంకెడునఁటరా!

చ. కరి తురగాళి రథ్యములుఁ
గల్గినవారలు మీరలెల్ల సం
గరమున గెల్చి యుబ్బితిరి
కాని దురంబున నోడితేను, దో
నరుగఁగఁలేఁ డెవండు నొక
యాయుధమేదియు లేదు పోని మీ
పరుసఁ దనంబులే నడఁతుఁ
బ్రిల్లదముల్ గడుఁ బల్కుచుండినన్.

నకు—ఓహో! మాప్రలాపంబులు మాన్పించుటకు మారు సింహరాజమే ప్రలాపించుచున్నదే!

1 ఉప—సింహరాజమా! లేకసింహచర్మాలంకృతం బై యమాయికుల భ్రమింపఁజేయు గర్దభరాజమా?

1 ఉప—నాకు రెండవది యనియే తోఁచెడిని.

దుర్యో—ఎటూ! ఏమంటిరి?

ధర్మ—సుయోధనా! ఆబాలకుల మాటలకేల? నా నుడువుల నాకర్ణింపుము. నీవొంటవయి యిట్లు మాపైని పోర వచ్చుట నీధైర్యమునే చాటించుచున్నది. కాని యిట్టి యసహాయుఁడవయిన తనుత్రాణాదులును లేకయున్న నిన్ను మేమందఱమునుగూడి చంపుటకుఁజోరులమా? ఆపాటిధర్మము తెలియని వారమా? కావున మాలో నొక్కొక్కనితో నొక్కొకసారి వేఱుగాఁబోరుము.

దుర్యో—(తనలో) మంచిది. ధర్మరాజు దారికి వచ్చుచున్నాఁడు. (ప్రకాశముగా) నీయిచ్చవచ్చిన ట్లొనర్పుము. రండు. ఒక్కొక్కఁడు రండు. వచ్చినవాని వచ్చినట్లు నా ముష్టిఘాతంబున నుగ్గుఁజేసెద. ఒకవేళ నట్లు వేఱువేఱుగా రా భయమునందెదరా అందఱును గలసిరండు. సూర్యుఁడు తన కిరణజాలంబుచే నిరులఁబాఱ దోలినట్లు నీవారందఱ బాహాబల విజృంభణమునఁ బరిభవించెద.

నకు—అవునౌను. సూర్యుఁడవు. సూర్యుండంబుదంబులమాటున దాగినట్లు నీవును నంబువు[illegible]నదాఁగితివి.

ధర్మ—తమ్ముఁడా! ఆఁగుము. దుర్యోధనా! నీ మాటలకు మెచ్చితిని. కాని యవసరమేల? మాయొద్దనుండి తనుత్రాణంబులఁ గైకొనుము. వలసినచో నొక్క రథముం గయికొనుము. ఆపయింబోరుము. ఇంతియ కాక నేను నీ కొక వాగ్దానమిచ్చెద. చూడుము.

"చ. వలసిన యస్త్రశస్త్రములు
వాహనముంగొను మొక్కరుండనిన్
గలన జయించు వాఁడతని
గర్వము నీ వడగించితేని, నీ
యిల సకలంబుఁ గైకొని
వహింపుము రాజ్యవిభూతి వాఁడనిన్
తలపడి పోరు చుట్టలును
దక్కటివారలు చూచుచుండగాన్.
(భారతము—శల్య)

దుర్యో—మేలు. మేలు. ధర్మజా! నీయుదారత నుతింప నగును. కాని నామాట వినుము.

"చ. అరదములెక్కి ఘోరవివి
ధాస్త్రచయంబులమున్న పోరమే
నరవర క్రొత్తచందము
[illegible]బు కరంబు ప్రియంబు సేయు ని

స్థిర గదలం బదాతులయి
శూరతయున్ మహనీయ ధీర తా
స్ఫురణతయుం బాగడ్తవడఁ
బోరుట మేలని నిశ్చయించెదర్.

తే. గీ. వింతకూరలు కడుపున ♦ వేడ్కసేయు
భంగి, సంగ్రామమున నాత్మ ♦ భంగు లెదకుఁ
గౌతుకము సేయుఁ గావున ♦ గద ధరించి
నిను సహోదరులను యోధు ♦ లను జయింతు.

(భారతము—శల్య)

ధర్మ—మంచిది. దుర్యోధనా ! మొదట నీతో నేనే పోరెద. నన్ను జయించి మరల నీరాజ్యమునకు రాజవగుము. ఇదె తనుత్రాణాదులఁ గైకొనుము. ఓరీ ! సేవకా !

సేవ—అయ్యా !

ధర్మ—కురురాజునకు వలయు కవచాదులును గదయుఁ గొనితెమ్ము.

సేవ—చిత్తము. (అని కవచాదులు దెచ్చియియ్యఁగా దుర్యోధనుఁడు ధరించుచుండును. అంతలో భీముఁడు, అర్జునుఁడు, కృష్ణుఁడు నేదియో రహస్యమాడుదురు.)

ధర్మ—దుర్యోధనా ! మఱియొకటి. నన్నుఁబోర నీకిచ్ఛ లేకుండెనేని మాయైదుగురిలో నెవ్వరినైనఁ గోరుకొనివాని

జయింపుము.

దుర్యో—గదాయుద్ధమున మీలో నెవ్వఁడయినను సరియే. ఒక్కొక్కఁడుమాత్రము రండు.

ధర్మ—సరియే. కాని నాఁడు మాయభిమన్యుని మీరందఱును జుట్టి యధర్మరీతిఁ జంపరా !

దుర్యో—(తెల్లఁబోయి తనలో) ఇదేమి ? వీరునన్నుఁ దుదకు మోసపుచ్చి పలువురు పైఁబడి చంపెదరా యేమి ?

ధర్మ—భయపడకుము. నీ వేమందువోయని చెప్పి చూచితిని. మీరొనర్చిరని మేమును బాపము చేసెదమా ! భయ మందకుము. తనుత్రాణాదులు నెమ్మదిగా ధరించుకొనుము.

కృష్ణ—ధర్మజా ! ఇటురమ్ము. బావా ! నిదురవచ్చుచున్నదా ?

ధర్మ—మాధవా ! ఇదియేటి ప్రశ్నము ? ఇప్పుడేమి నిదుర ?

కృష్ణ—కలువరించుచుంటివనుకొంటినిలెమ్ము.

ధర్మ—అట్లేల యనుకొంటివి ?

కృష్ణ—నీవు శత్రురాజుతో మాటలాడు విధము చూచి—

ధర్మ—ఏమంటిని ?

కృష్ణ—నీవు తెలిసి పల్కిన పల్కులు వీరందఱు విని

యుండ మఱలనే జెప్పనేల? కానిమఱల నరణ్యావాసము చేయు కోరిక కలదా ?

ధర్మ—అరణ్యావాసమా ! కృష్ణా ! ఈ వాక్యముల పర్యవసానమేమి ?

కృష్ణ—ఏమియా ! ఆనాఁడు రాజ్యమును జూదమున బందెముగానొడ్డి కోలుపోతివి. ఇప్పు డింతమంది బంధువుల గోలుపోయి మిగులఁ గష్టముతో గెలిచిన రాజ్యమును సమానముగు గదాయుద్ధమునఁ గోలుపోవనున్నావు.

ధర్మ—ఎందుచేతఁ గోలుపోవలయు ?

కృష్ణ—ఇంక నెందుచేత నేమి ?

తే. గీ. ఒక్కఁడొక్కఁడు నినుఁ గదా ♦ యుద్ధమందుఁ
బోరు, నందొక్కని జయించి ♦ భూమి మఱల
నేలుకొమ్మం" టి, వత నితోఁ ♦ నింతకంటె
నోడు నందియమింకేమి ♦ యుండఁబోవు.

ఆ. వె. వేరువేర నితని ♦ పోరంగగడఁగొని
పంపరాదుకూడఁ ♦ బవనసూను
నైన, భీముకంటె ♦ నా రాజునకుఁ గదా
యుద్ధమందు తెలివి ♦ యెనవునయ్య.

ధర్మ—అచ్యుతా ! నీవనినట్లు దుర్యోధనునకు గదా యుద్ధంబున నసమాన కౌశలంబుఁ గలదు. కాని నేఁబోరెద

నని మాఁకు నెట్లు మానుదును ?

భీము—అన్నా ! నీవు కల్లలాడవలదు. మన వైరు గురిలో నెవ్వనినయినను రమ్మనికదా చెప్పియున్నాఁడు. ఆ మూర్ఖునిపైఁ బోర నన్నువిడువుము. నీవు రాజవుగాన, మొదట పోరాడుట తగదు. నీయనుచరులలోఁ బెద్దవాఁడ నేఁబోయెద.

కృష్ణ—మేలు వృకోదరా ! లెస్సనాడితివి.

సీ. ఏకచక్రపురంబు ♦ నేచు బకాసురు
మట్టించి పురివారి ♦ మనిచితీవు
మాద్వారకాపురి ♦ మఱిమఱివేధించు
నా జరాసంధుని ♦ యణఁచితీవు
కామాంధకారంబు ♦ గప్పిన కీచకు
ఖండించి ద్రౌపదిఁ ♦ గాచితీవు
దుష్టుఁడై నట్టి యా ♦ దుస్ససేనుని జంపి
యుదరరక్తముఁ ద్రావి ♦ యొనరితీవు

తే. గీ. నాఁడు ద్రౌపది యంకంబు ♦ నకునుబిలువ
నాసభను గోపమున బాసఁ ♦ జేసితీవు
నేఁడు రారాజునకు దాని ♦ నిజముఁ దెలుప
ధర్మజునియాజ్ఞఁగొని పోరఁ ♦ దగుదువీవు.

భీము—కేశవా! నీవనినవన్నియు నీకృపామహిమచేతనే కదా నేఁ జే[illegible]తిని. మిగిలినదియు నీదయచేఁగాఁగలదు.

అన్నా! కృష్ణుని యాశీర్వచనము లందితిని. ఇంక నీ యాజ్ఞ కావలయు.

ధర్మ—నాకెట్టి యభ్యంతరమును లేదు. కాని దుర్యోధనునితో మొదట నే గోరెదనంటినే?

అర్జు—(కృష్ణునితో నేమో చెప్పును.)

కృష్ణ—ధర్మజా! ఒకవేళ దుర్యోధనుఁడే మొదట భీమసేనునితోఁ బోరనిచ్చించిన నీవేప్పుడువా!

ధర్మ—అప్పు డొప్పుఁగలను.

కృష్ణ— (దుర్యోధనుని చెంతకరిగి) బావా! నీవు మొదట నెవ్వరితోఁ బోరెదవు? ఏలయన్న ధర్మజుతోఁ బోరితివా! యాతని గెల్చినను ఆకోపమున దక్కినవారందఱు నినుఁ జుట్టుముట్టి చంపెదరు. ఇఁక బాలురతోఁ బోర నీకు మాత్రము దానవచ్చు ఘనతయేమి? కావున భీమసేనుఁడే తగినవాఁడని నాయుద్దేశము. ఏమందువు?

దుర్యో—నాకెవ్వరైననసరే!

కృష్ణ—ధర్మజా! రారాజెవ్వఁడయిననసరియే యనుచున్నాఁడు.

అర్జు—అన్నా! శంకయేల? వృకోదరున కాజ్ఞయొసఁగుము.

భీము—అగ్రజా! అనుగ్రహింపుము. నా కీతనిపైఁ గోపము మెండు గల్గెను. లేకున్న నింతగ[illegible]ంపను.

ధర్మ—సరియే. (అని యనిష్టముగా సెల వొసంగు చున్నాఁడు.)

భీము—ఇంకేమి కావలయు. అన్నా! వందనము. నీకుఁ గించిత్కాలముననే ధరణీరాజ్యము పట్టంబుగట్టెద.

కృష్ణ—జయము! జయము! భీమసేనా!

తే. గీ. పరజయముఁ నొంది కట్టుము ♦ పట్టమఖిల
ధరణిరాజ్యంబునకు ధర్మ ♦ తనయుఁ బ్రీతి
బంధులకునెల్ల కన్నుల ♦ పండువగుచు
నీవుదమ్ములు సుఖవృత్తి ♦ నెలవుకొనుఁడు.

(భారతము—శల్య)

అందఱు—జయము. జయము.

(అంతఁ గదలు గైకొని భీమసేన దుర్యోధను లెదుర్కొని నిలుతురు.)

భీము—ఓరీ! దుర్యోధనా! మున్ను నీవు మాకొనర్చిన నేరము లన్నియు జ్ఞప్తికిఁ దెచ్చుకొనుము. అదుగో భగవంతుఁడగు శ్రీకృష్ణుఁడందే యున్నాఁడు. క్షమార్పణము వేడికొమ్ము నీకుఁ బరలోకముననయిన ధర్మబుద్ధి యేర్పడు నేమో!

దుర్యో—కార్యమునకుఁ గడఁగుము. ఆకసంబు పగులఁ బిక నాకేమియు ఱిచినతోడనే నాకు హానియగునా?

భీము—అన్నా! సెలవా...

ధర్మ—మంచిది! ఆంద... ముగా)

గూరుచుండుడు. (భీమసేన దు...

దురు.)

(కొంత నేపైనతరువాత) ...ండి.

అర్జు—(జనాంతికముగాఁ

పోరున నాతగాఁ దేజరిల్లుచున్న... ...క బలరాముడు.)

కపకీర్తి తేఁచుకద! నీ వేమని తం...

బలరాములవారా?

కృష్ణ—తలంచుట కేమున్న

దానిగురించి నీకు వేరొకరి యు...

మేమయిన ప్రాప్తించినదా? ... గదాయుద్ధముఁజూడ

అర్జు—పేళనమువూనిన...

కృష్ణ—ఇంతదనుక మీయ...

...చాలదినములయినది.

జైనసి నీకుఁ దెలియును. ఏలయ...

...ండి. మీ గురువుగారి

...గినదాదిగ నీ పదుమూఁడేండ్లు...

...యుటచే దుర్యోధనునకుఁ గౌశల

...న్న భీమునకు దేహబలంబుమా...

(వా రాఁగుదురు.)

...పముచే రారాజుపై కుత్తికి వాని

...బ్బలఁ దినుచున్నాఁడు. కావున

...నించి తలపడిన జయంబందగ...

అనుచుఁదక్కినవారి

అర్జు—అయిన నిప్పుడేమి...

...జా! అన్నియు

వింటిని. తుదకు నీస్థితి యింతకు వచ్చినదా? వగవకుము. ఇవన్నియు దైవకృత్యములు. మనమేమియుఁ జేయఁజాలము. కానున్నదికాక మానదు. చేత నయినంతదనుక ధైర్యముతో నటించుటయే మనపని. కానిమ్ము; ధైర్యముతోఁ బోరుము.

దుర్యో—బావా! నీవు వచ్చుటచే నాయంతరంగంబు మిగుల సంతసించుచున్నది. ఏలయన్న, నీవుండ నెట్టియన్యాయమును జరుగ నేరదు.

బల—ఆ! ధర్మజుఁడుండ నీకట్టి సంశయమేల కలుగవలయు? సరియే! నే వచ్చితినిగదా! మేలయ్యె. భీమసేనా? క్షేమమా! పోరిలో నతివీరుఁడవై మెలంగితివని వింటిని. సంతసంబయ్యె. అర్జునా! నీశౌర్యమును దరువాత సావకాశముగా శ్లాఘించెద.

అర్జు—బలదేవా! అదియంతయు నీ తమ్ముఁడగు కృష్ణుని మహిమయే.

అందఱు—అవునౌను.

బల—(తలయూచి)సరియే. శిష్యులారా! మీరిద్దఱు కలఁతపడవచ్చును. నేనాజ్ఞయొసంగితి. కాని మును నాయొద్ద నేర్చిన ధర్మంబు దొలంగకుండవలయుఁ జుమా! తొలంగితిరా యీనాబాహువులలోనింకనుకొంత బలిమియున్నది. జాగ్రత్త. ధర్మజా! కూర్చుండుము. తమ్ముఁడా! పాంచాలురారా! అంద ఱును గూర్చుండిరి

భీము—అన్నా! సెలవా!

ధర్మ—మంచిది! అందఱునునోయిద్దొల్గి దూరముగా గూరుచుండుఁడు. (భీమసేన దుర్యోధనులు యుద్ధము సేయుదురు.)

(కొంతసేపైనతరువాత)

అర్జు—(జనాంతికముగాఁ గృష్ణునితో) వృకోదరుఁడీ పోరున నంతగాఁ దేజరిల్లుచున్నట్లు లేదే? తుదకు ధర్మజున కపకీర్తి తేఁడుకద! నీ వేమని తలంతువు?

కృష్ణ—తలంచుట కేమున్నది? కన్నులయెదుట జరుగు దానిగురించి నీకు వేరొకరి యభిప్రాయమేల? చతాన్వర మేమయిన ప్రాప్తించినదా?

అర్జు—హేళనముమానిదయయుంచి చెప్పుము. దేవా!

కృష్ణ—ఇంతదనుక మీయన్నయే మిగుల నొప్పింపఁబడెనని నీకుఁ దెలియును. ఏలయంటివేని, మీ రరణ్యమున కేగినదాదిగ నీ పదుమూఁడేండ్లును బరిశ్రమం బధికముగఁ జేయుటచే దుర్యోధనునకుఁ గౌశలం బధికంబయినది. మీ యన్న భీమునకు దేహబలంబుమాత్ర మధికంబుగానున్నది. కోపముచే రారాజుపై కుఱికి వాని నిపుణత్వమునకు లోనయి దెబ్బలఁ దినుచున్నాఁడు. కావున మీయన్న తొందరపడక నిదానించి తలపడిన జయంబందగలఁడు.

అర్జు—అయిన నిప్పుడేమి చేయవలెను?

కృష్ణ—ఏమియు వలదు. ఇప్పుడు మీయన్న మీకొక గొప్పయుపాయమును దెచ్చిపెట్టియున్నాఁడు. యుద్ధమున నోడి, పారిపోయి యొక మడువున దాగినవానిని వెలికిఁ బిలిచి మాలో నొక్కనిజయించిన నీ రాజ్యము నీ వేలుకొనుమని వాక్యమిచ్చినాఁడు. ఇది దారిఁ బోవువానిఁబిలచి తన తలపై కెక్కుమన్నట్లున్నది.

అర్జు—నీ కెట్టి యుపాయమును దోఁచుటలేదా ?

కృష్ణ—ఏమియుఁ దోచుట లేదు. ఒక విషయము మాత్రి మున్నది. గదా యుద్ధమున నాభి కధోభాగమునఁ గొట్టఁగూడదని నీ వెఱుఁగుదువు. కావుననే దుర్యోధనుఁడు క్రిందనంతగాఁ గాయుటలేదు. కాని మన భీముని ప్రతిజ్ఞ తొడల విఱుగఁగొట్టెదననికదా ! కావున నా ప్రతిజ్ఞ కొనసాగుటకై యాతఁడు నాభిక్రిందఁ గొట్టఁగూడదను ధర్మమ నతిక్రమింపవచ్చును.

అర్జు—ఆహా ! తెలిసినది. బావా ! వందనము. వెప్పుడు మాపాలింటి దైవమవేయై యుంటివి. (అని భీముఁ తనకై చూచినప్పుడు) జయము! అన్నా! జయము! ఈ తెగున నే వేయుము. (అని తొడలఁ జఱచుచున్నాఁడు.)

భీము—(తెలివి నభినయించి సమయము చూ తొడలు విఱుగ వేయును.)

దుర్యో—హా! బలరామా! (అని కూలుచున్నాఁడు)

(మూర్ఛపోవును.)

భీము—

శా. ఓరీ! కౌరవవంశపాంసన! సభన్

యోషామణిన్ బిల్చితే

శూరత్వంబున నంకభాగములపైఁ

గూర్చుండుమంచిప్పుడా

బీరంబేగఁగ నీతొడల్ విఱిగె నీ

పెంపెల్ల ప్రాయెన్ ధరన్

భారంబెంతయుఁ దగ్గెనీకుఁదగు ని

ప్పాటిప్డు చేకూఱుటన్.

గీ. ఇంతదాఁకను రాజనై ♦ హీనసుతుల

వినుచుమాకుఁ దెచ్చితి వీవు ♦ వెతలనన్ని

కాని నీరత్నముకుటంబు ♦ కాలఁదన్న

వారలిప్డుడప్పు వచ్చెడి ♦ వారెనీకు.

(అని దుర్యోధనుని కిరీటంబు కాలఁదన్నుచున్నాఁడు.)

బల—(దిగ్గున లేచి భీముని వెనుకకుఁ దోసి)

ఆఁ! ఆఁ! నే నుండఁగనే! నేనుండఁగనే!

ఉ. ఓరి వృకోదరా! గురుఁడ

నుండఁగనే గదపోర దను

దూరము సేసి యంకములఁ
 దుంచితి వంతియ కాక దుర్మతిన్
ధారిణినాథు నొదల, ను
 దగ్రతఁ గ్రాలు కిరీటరాజముల్
భోరున వామపాదమున
 భూస్థలి రాలఁగఁ దన్నఁ బాడియే.

తే. గీ. పాండవులు యుద్ధమున ధర్మ ♦ భంగిఁ బోరి
రనుచు వింటిని మీచర్య ♦ లరసి యిపుడు
కనులమును నీవు దన్నిన ♦ కౌరవేశు,
గౌరవంబున కై నిన్నుఁ ♦ బోరుదేను.

(భీముఁ డేదియో చెప్పఁబోగా, ధర్మాత్మజులు నివారించి వెనుకకు లాగుదురు.)

దుర్యో—(మూర్ఛదెలిసి) బలరామా! గురువరా నీ వుండుటచే నెట్టిమోసమును జరుగదను నమ్మకముచేఁ గ్రింది కాపు నేమఱియుంటిని. కాని గురువుంటమైన శంకింపకయే యీదుష్టుఁడు గదాయుద్ధధర్మము నతిక్రమించి నా తొడల విఱుగ నేసెను. ఈయధర్మంబునకు నీవే శిక్షింపవలెను. హా! హా! (అని తిఱిగి మూర్ఛపోవుచున్నాఁడు.)

బల—అవును. తప్పక శిక్షించెద. భీమా!......

కృష్ణ—అన్నా! కథయంతయు మొదటనుండియు

నెఱింగిననీవే యిట్లనిన నెట్లు? గదాయుద్ధమున నాభిక్రిందఁ గొట్టరాదను నీతి నేమాత్రి మెఱుఁగనా? కాని భీముఁడు నాఁడు సభలోఁ జేసిన ప్రతిజ్ఞ మఱచితివా?

జరా—అవును. నీవు పాండవపక్షపాతివని మఱచితిని.

కృష్ణ—ఔను! నేను పాండవపక్షపాతినే. కాని యట్లేల యైతినని యోచింపుము. పాండవులే యధర్మ మొనర్చి రందువు. ఇప్పుడొనర్చిన దధర్మమా నాకాదా. అందు వేమో అట్లయిన మాయచే నొక పందెముగెలిచి. యొంటి వస్త్రంబునున్న పతివ్రతను దెచ్చి సభలో నెల్లరు జూచుచుండగా వలువలొలుచుట గొప్ప ధర్మకార్యమా! భూమిపై జనులు జూదమాడరా? గెలువరా? అంతమాత్రమున నోడిన వారి యంగనల సభాంతరమున భంగపఱతురా! అట్టి భంగము నోర్చియుఁబాండవులుధర్మమునకులోఁబడియుండరా? అప్పుడు కోపమునఁ జేసిన ప్రతిజ్ఞ పూనికతోఁదప్రియోదశాబ్దములును వహించి వృకోదరుండు నేఁ డతికష్టముతోఁ దీర్పఁజాలెను. ఇన్నియేండ్లనుండి పూనియున్నదాని నెఱవేర్చుటయధర్మమా! అట్లు పామరు లనుకొనవలెనుగాని నీవనుకొనరాదు. ఎవ్వరేని నేదేని శిక్షననుభవించుచుండఁజూచి దానికిఁ గారణమారయక యే జాలిపడఁదగదు. అట్లయిన భూమిపై ధర్మాధర్మములును, నీతినియమంబులును, సంఘ నిర్మితంబులును నశించి యెంతయు నల్లకల్లోలములుగ నుండును. అప్పుగొన్నవారు

మరలఁ దగుకాలమున ధనమునీయవలయు. నేర మొనర్చిన వాఁడు శిక్ష ననుభవింపవలయు. ఇది సామాన్య ధర్మము. కావున నకారణమగు కోపం బుడిగింపుము.

ధర్మ—బలదేవా!

బల—(నివారించి) కృష్ణా! నీవిందున్నప్పుడు, కౌరవులకు ధర్మము గలిగింపవచ్చుట నాదే తప్పు. ఆనాఁడు సుభద్రను రారాజున కీయఁ గోరినప్పుడు నీ వడ్డుపడి యర్జునున కిప్పించితివి. నాకూఁతురు శశిరేఖను లక్ష్మణకుమారున కీయ నెంచి యుండఁగా నీ టక్కుటమారులతో మమ్మెల్లర మోసపుచ్చి విజయుని పుత్త్రుఁడగు నభిమన్యున కిచ్చితివి. యుద్ధమునఁ జేసినను బాణమొత్తకున్నను నీయిందద్రిజాల మహిమచే పాండవుల కైన్నెన్నో మేళ్ళొనర్చితివి. అన్నియు నీ యిచ్ఛానుసారంబుగ జరిగినవి. ఇదియు నట్లే కానిమ్ము, ఆది నుండి తుదివేల భిన్నముగానుండవలయు ?

(నిష్క్రమించుచున్నాఁడు.)

(అందరు తెల్లఁబోయి యొండొరుల మొగంబులు జూచుకొందురు.)

కృష్ణ—కానున్నది కాకమానదు. ధర్మజా! కులపాంసనుండగు దుర్యోధను నడంచుటచే నీతమ్మునిఁ బ్రస్తుతించి మహీవలయంబునకు రాజవై సత్పథంబున మెలంగుము. అది

మా యెల్లర విజ్ఞాపనము.

అందఱు—నిజము. నిజము. అదియే మాకోర్కె.

ధర్మ—మాధవా! బంధులారా! నన్నింత యాదరంబొనర్చినందులకు మీకెంతయుఁ గృతజ్ఞుఁడను. కాని నేనిట్లు రాజగుటకొఱకు వధింపఁబడిన బంధుజనసంఖ్య నెన్నికొన నా కడుపు తఱుఁగుకొని పోవుచున్నదిసుమా! అది యట్లుండె. తమ్ముఁడా! వృకోదరా! నీవే నాఁడొనర్చిన సంగరంబునకు మే మెల్లరము నినుఁ గొనియాడఁ దగియున్నది. సుయోధను గదా తాడనములచే నీ మే నెంత నొచ్చెనో కదా!

భీము—అన్నా! నే నిప్పు డందిన జయము, కృష్ణుని కృపామహిమచేతను, నీ దయచేతను, వీరియెల్లర యనుగ్రహంబునఁగాని వేఱుకాదు. ఇఁక నీ చేసిన సిక్షణంబులు సోఁకినంతనే నాఁటియొడలి శ్రమయంతయు మాయమై పోయినది.

ధర్మ—సంతసంబాయె. సంజయా! రారాజునకుఁ దొడలు విఱిగినవి. బ్రతుకఁజాలఁడు. కావున నతఁడు జీవంబులతో నుండునఱకు నీ విందే యుండుము. వనవీరా! నీవు కూడ నుండి వా రిద్దఱ కుపచారం బొనర్పుము. మాధవా! మనమింకఁ బోవుదమా?

కృష్ణ—అట్లే పోవుదము.

దుర్యో—(మూర్ఛ తెలిసి) కృష్ణా! పోయెదవా? ఇంతయు నొనర్చి పరభూశాట్ కిరీటరత్నవిరాజమాన పాదుండగు నీరాజు నిమంటినేలకుఁ దెచ్చినవాఁడవు. కడసారి మాటలు వినిపొమ్ము. నిన్ను భగవంతుఁడని యనేకు లనేక నామములఁ బిల్చుచుందురు. కాని నాకానమ్మకము లేదు. అందఱ జనులవలెనే నీవునునీకును, నీవారికిని మేలుకోరిపరుల మోసపుచ్చు మాయకాఁడవని నానమ్మకము. అందునఁగాదే నీవు నీ సొంతబావలగు పాండునూనుల పక్షమువాఁడ వయితివి. ఇప్పుడు నీచేఁబురికొల్పఁబడి తొడలుగొట్టుమని యర్జునుఁడు సన్నచేసినది నేను జూచితిని. లేకున్న, మాయందఱ నొకనితరువాత నొకని బుట్టుపెట్టియుండనా? శిఖండిముందు నిడుకొనఁజేసి పార్థుచే భీష్ము నడంచితివి. ధర్మజుచేఁ గల్లనాడించి ద్రోణుఁ జంపితివి. రథంబు భూమిలో గ్రుంగించి యర్జునుగాపాడి కర్ణుని జంపితివి. ఇంక నెన్నియోవిషయముల విచారింప నీవే యీనాఁగతికి మూలకారణుండవైతివి. కృష్ణా! నాకిన్నిరీతుల నపకారమొనర్చిన నిన్ను నాకు బలముండిన నిప్పుడే చంపియుండునుగదా!

కృష్ణ—దుర్యోధనా! నీ వెన్ని యనినను, నాకుఁ గోపము కలుగక విచారమగుచున్నది. నీస్వభావమంత కలుషము కాదు. ఒరులు చెప్పినమాటలు విని చెడితివి. ఇంక నీవు నాకుఁ బక్షపాతగుణ మారోపించి దూషించితివి. పెద

త్రోవను బోవు మూర్ఖులందఱవలెనే నీవును నీవు పట్టిన కుందేటికి మూఁడే కాళ్ళనుచున్నావు. నీ వనినట్లు నేను పాండవుల పక్షమే. అట్లేలయుంటి నన్నవారు ధర్మవర్తనులు. ధర్మ పక్షమే నాపక్షము. ధర్మపరులే నాకత్యానురక్తులు. నీకితరులొనర్చినవి తలపోసి వెతలఁబడెదుకాని నీ వితరుల కొనర్చిన వాని నెంచవు. నీవు పాండవుల కొనరించిన దోషముల నెన్నుట పునరుక్తి దోషంబేగాక విన్నవారికి విసుగుపుట్టును. కావున గతంబునకు విచారింపక శాంత మనస్కుండవయి మృతినొందుము. భగవంతునితో నీయపరాధముల మన్నింపు మనుము. నీకు సద్గతి చేకూఱుఁగాక! నేఁ బోయెద. నా తుది మాటలు వినుము. ధర్మమే జయమ్. ధర్మమే జయమ్. ధర్మమే జయమ్.

(అందఱు నిష్క్రమింతురు.)

ద్వితీయాంకము.

రెండవరంగము.

సంజ—అక్కటా! సర్వమహీమండలాధీశుని గతి తుదకింతకు వచ్చినదా! ఎంతటి వాఁడయినను "నాకెట్టిశక్తి గలదు. నన్నెవ్వారేమిచేయఁజాల"రని విఱ్ఱవీఁగ రాదు. అందులకు దార్కాణ మీదుర్యోధనుఁడే. తా నప్పుడు రాజ్యోన్మత్తతచేతఁ గాటకపాటకులమాటలువిని పాండవులనెన్నియో యిడుమలఁ బెట్టెను. ఇప్పుడు నినుఁబోలు ముసలివాఁడును, రాజున కొక క్రోశదూరమున నుండఁదగు నీ వనవీరుఁడును దక్క నితరులగు ననుచరులులేక పడియున్నాఁడు.

[తెరలో]

ఆ! లేకేమి! లేకేమి! (అశ్వత్థామ ప్రవేశించి)

అశ్వ—దేహంబులో జీవంబులున్నంతదనుక, రారాజసేవాతత్పరుండనై యాతని శత్రువులఁ గరవాలమున కెఱచేయ నేనుండలేదా.

సంజ—ఓహో! అశ్వత్థామా! వచ్చితివా! ఇప్పుడు

నీ వేమనిన నేమి ప్రయోజనము ? సర్వము పరిసమాప్త మయినది.

అశ్వ—జరిగిదానిని గొంతవినియే యిచ్చటికివచ్చితిని. కాని నీవన్నట్లు సర్వమును బరిసమాప్తముకాలేదు. కాల చక్రమునకుఁ దుదిమొదలనునదికలదా ?

దుర్యో—(మూర్ఛ తెలిసి) ఎవ్వరక్కడ ? అశ్వత్థామ వలె నున్నాఁడే !

అశ్వ—అవును. రారాజా ! నీ గురుపుత్త్రుండును, సహపాఠియు ననుచరుండును నిన్నీస్థితిలోఁ జూడవలసివచ్చిన దురదృష్టవంతుఁడునగు నశ్వత్థామ యితఁడే.

మ. పలురాజుల్ గొలువంగ నోలగమునన్
బంధుప్రియ శ్రేణితో
నలరం గాంచితి నిన్ను నిప్డు డడవిన్
హా! హా! తొడల్ నుగ్గుతై
తెలివిన్గోల్పడి పీన్గు గుట్టలకడన్
దీనుండవై వేదనన్
దలకంజూడఁగఁ గల్గెనే విధిగతిన్
దాటంగలే కయ్యయో.

గీ. పాండురాజసూనులు ధర్మ ♦ పరులఁటంచుఁ
బలికెదరు రెండు దినములు ♦ పస్తునున్న

నిన్నుఁబోరికిఁ బురికొల్పి ♦ కొన్న విజయ
మార్యులొనరించు పనియొక్కొ ♦ యరసిచూడ.

(ప్రవేశము—కృపాచార్య కృతవర్మలు.)

కృతవ— ద్విపద.

హా! రాజసీవిట్లు ♦ లైతివే తుదకు
వైరిరాజులగెల్చి ♦ వసుధఁ గైకొనఁగ

కృపా—మునుమున్న నిటు చెప్ప ♦ మొగ్గరంబననె
విన వైతి మే మెంత ♦ విన్నవించినను.

కృత—మమ్మెంతకరుణతో ♦ మనుచుచుండితివి
నెమ్మెయి నినువీడి ♦ యిలనుండఁగలము..

కృపా—నిను వీడకుండుచు ♦ నీమిత్రవితతి
చనిరెందఱో కూలి ♦ సంగరంబునను.

దుర్యో—(కన్నీరు విడుచును.)

సంజ—వంత దెచ్చెడితొంటి ♦ వాక్యంబులేల,
చింతింపకయ రాజు ♦ చెవిఁజేర్తురయ్య.

అశ్వ—ఔనౌను గతమున ♦ కార్తిఁజెందకుఁడి.
కానున్నదరయుఁడి ♦ కౌరవేశునకు.

కృపా—రారాజ! వగమాని ♦ రయముగ మాకుఁ
గోరి చెప్పుము నీకుఁ ♦ గొదువయుండినను.

దుర్యో—రథికవరులారా! నాకర్మము నన్నింతకు దెచ్చినది. మీరు నాకై విచారింపకుఁడు. ఇంతదనుక నకొఱకై పోరినందులకు నేననేకవందనములర్పించుచున్నాఁడను నాకిఁక నెట్టి కోర్కెయున్నను నేమిలాభము? కావున మీ రేగి పాండవులపంచఁజేరి వారి సన్మార్గములఁజూచి మెచ్చుఁడీ

అశ్వ—రాజా! ఏల యట్లనెదవు? నీ కేమి కోర్కె యున్నను నేమి లాభమా! అట్టికోర్కెఁ దీర్పఁ బాత్రమగు నయిన నీయనుద్యుక్తుఁడనగు నేను లేనా? మఱియుఁ బాండవుల ధర్మమునుజూచి మెచ్చుమని యేకసక్కెముగా ననటేః వారు నీకేడఁ బోరుచో నేమయిన యధర్మమొనర్చిరా!

దుర్యో—ఉపయోగములేనిమాటల నేల త్రిప్పుచు యెదవు?

అశ్వ—ఉపయోగ మేలయుండఁగూడదు. నిన్నాది నుండియు సోదర భావమునఁజూచు నాతోఁ జెప్పుట యనుప యోగమా!

దుర్యో—ఇన్నాళ్ళనుండియు నీవు మాత్రము పోరి యుండ లేదా! అప్పుడు లేనిపని యిప్పుడెక్కడనుండివచ్చెను?

అశ్వ—చిన్ననాటనుండియు నా శౌర్యమెఱిఁగిన నీవే సందేహించుచుంటివే. నాదురదృష్టము. ఇన్నినాళ్ళనుండియు నొకరి యాజ్ఞానువర్తినై పోరవలసివచ్చె. కావున నాఁ యిచ్చ వచ్చినట్లు మార్గాన వీలులేకుండవచ్చినది. ముందే నీవు నాకు

సైన్యాధిపత్య మొసంగియుండిన నింతకు వచ్చియుండవు. అయి నది కానిమ్ము. ఇప్పుడయినను నాజ్ఞయిమ్ము. నీశత్రువుల గతి యేమగునో చూచెదవుగాక!

కృపా—అశ్వత్థామా! అకారణంబుగ నేలవాగ్దానము చేసెదవు. రారాజా! నీ సేవకులమైన మేము నీయాజ్ఞఁ దీర్ప వలసినదే. ఐనను నీమనంబున నున్నదానిని జేయనునుచున్నం దులకు క్షమింపుము. ధర్మయుద్ధమున నేకదాజయింపఁబడితివి.

దుర్యో—నీ వుంటివి కనుక నే అశ్వత్థామ కేమియుఁ జెప్పనంటిని.

అశ్వ—ఎవరున్న నేమి? లేకున్న నేమి? నీసేవాతత్పరుండ నేనున్నాను. చెప్పుము.

దుర్యో—సరియే. చెప్పకతప్పదు, కావున చెప్పుచున్నాఁడ. మీరు మువ్వురునువినుఁడి. నేనట్లు కొలనిలోనుండఁ బాండవులును, పాంచాలురును, సాత్యకియు, మఱి యనేకులును జయోన్మత్తులై నవ్వుచు హాస్యంబులాడుచునాక్రిందన మొనర్చుచు నిచ్చటికివచ్చి నన్ను వెలికివచ్చి పోరుమనిపిలిచిరి.

కృత—నీవేమంటివి?

దుర్యో—ఏమియుననక కూర్చుంటిని. అంత యుధిష్ఠిరుండు తటంబుపై కెక్కి నన్నుఁ బిలచి యెన్నెన్నియోగతుల దూషించుచు రమ్మనెను.

కృపా—అప్పుడు వచ్చితివా!

దుర్యో—లేదు. అంతకును దగినయుత్తరము లిచ్చి యూరకుంటిని. అప్పుడు వారు కోపించి నన్నన్నిరీతుల బెదరించి యింకను రాకుంటఁజూచి నే నాఁడుదాననను చుఁ జెప్పరాని మాటలచే హేళనము చేయఁజొచ్చిరి. నే నవి సహింపఁజాలక పైకుఱికి మఱలమాఱ్కొంటిని.

అశ్వ—తమవని నెఱవేర్చుకొనుటకు వారెంత చేసిరి! తరువాత.

దుర్యో—తరువాత కృష్ణుఁడెన్నియోమాయమాటలు చెప్పి నన్ను భీమునిపై గదాయుద్ధమునకుఁ బురికొల్పె.

అశ్వ—అతనికంటె నీకుఁ గౌశలమధికమే! కూ నేయకపోతివా?

దుర్యో—కూలనేసియే యుందును. కాని కృష్ణుఁడు చెప్పఁగా నీ పితృహంతకుఁడగు నర్జునుండు తొడలపైఁ గొట్టుమని భీమునికి సైగఁజేసెను. గదాయుద్ధంబున నాభికిగ్రిందఁ గొట్టుట యధర్మం బగుటను బలరాముఁ డిందుండుటచే నట్టి యధర్మము జరుగదను ధైర్యమునను నేను గ్రిందికాఁపుమాని యుంటిని. అంత నాభీముఁడు నాతొడలు విఱుగనేసె.

అశ్వ—తెలిసె. తెలిసె. నిన్నువారు మోసముచేతనే జయించిరా! ఓరీ! భీమసేనా! ఏనుఁగువలె స్థూలశరీరముండె నని విఱ్ఱవీఁగుచుంటివా! ఆకసమెంతయో మెఱుంగుము.

దుర్యో—నాగతి యంతటితోఁ గాలేదు. ఇంకనే

వినుము. అంతట నేను భూమిపైఁగూలఁగా ముందుముమ్మెంత బాధించితివి. ఇప్పుడు నీకు దిక్కెవ్వఁడనుచు భీముఁడు నా కిరీటము నేలఁ బడఁదన్నెను.

అశ్వ—ఏమీ! నీ కిరీటమును దన్నెనుగా! సామంత రాజమకుట మణిపుంజరంజితపాద కమలుండగు హాస్తినేశ్వరు నుత్తమాంగంబుపైఁ గాలిలు కిరీటరాజము దన్నితివిగా! భీమా! అతని కిరీటమే నేలఁగూలెను. కిరీటముతోఁగూడ నీ శిర మెందుండునో చూచెదనుగాక!

దుర్యో—అప్పుడే యయినదా? ఇంకను వినుము. నే నట్లు ధారుణిపై నసహాయుండనై యుండ వారందఱు కసితీర నన్నిచ్చవచ్చినట్లు దూషించిరి. అవి తలఁచుకొననైన శక్యముకాకున్నది.

(దుఃఖించును.)

కృపా—ఊఱడిల్లుము, రాజా! ఊఱడిల్లుము.

దుర్యో—కృపాచార్యా! ఎట్లూఱడిల్లఁగలను? సర్వమహీమండలి నేలువాఁడ. ఈ చెట్టునీడఁ బడియుండవలసి వచ్చెనని యూఱడిల్లుదునా, నా రాజ్యంబంతయు వైరుల స్వాధీనమయినదని యూఱడిల్లుదునా! నాగుడ్డియయ్యయు ముసలితల్లియు వెనుకఁ బాండవుల సంరక్షణములో దిగఁబడిరని యూఱడిల్లుదునా! నా మానసంబును దహించు క్రోధం

బింకను దీఱలేదని యూఱడిల్లుదునా! మిగిలియున్న మీ ముప్వురును నాకోర్కెఁ దీర్పక నీతి చెప్పెదరని యూఱడిల్లుదునా!

అశ్వ—రారాజా! ఏల యీమాటలు? సెలవిమ్ము సెలవిమ్ము. చేసివచ్చెద. లేక చచ్చెద.

దుర్యో—ద్రోణనందనా! ఇంకొక మాటయున్నది. రణముననెల్లరును వలదువలదని యఱచినను మృతినొందుచున్న నీతండ్రి గొంతుఁగోసినయా ధృష్టద్యుమ్నుఁడును నన్నెంతయో దూషించెను. నీతండ్రిని నిన్నునుగూడ ననెను.

అశ్వ—ధృష్టద్యుమ్నుఁడే!

దుర్యో—అయినదియైనది. ఇఁక మీరు నా కోఱకుఁ బ్రయాసపడనేల? పోయిపాండవులఁ గలియుఁడు.

అశ్వ—వినుము, కురురాజా! ఈ పాండవులపై నీకెంతకోపమున్నదో నా కంతకంటె నెక్కువయే యున్నది. కావున సెలవిమ్ము. నాతండ్రియాన, నీతండ్రియాన, మన యంతరంగముల కోర్కెలఁ దీర్చెద.

దుర్యో—ఏమిచేయనుంటివి?

అశ్వ—సెలవిమ్ము. ఆపైకార్యము నాది.

దుర్యో—నీ వడిగినట్లే చేసెద. కృపాచార్యా! ఒక పాత్రతోఁ గొ[illegible]ముజలము తెమ్ము.

కృపా—(తనలో) నేననుకొన్నదియైనది జలము తేక తప్పదు.

(అనిపోయిజలము తెచ్చును,)

దుర్యో—మేలు ! అశ్వత్థామా ! నీచేయి యిటుదెమ్ము. నాప్రియగురునందనుండగు నిన్ను నాసర్వసైన్యమునకును, అకటా ! ఇంకెక్కడిసైన్యము ! అందఱునుమడిసిరికదా కానిమ్ము. మిగిలిన యల్పసైన్యములకే అధిపతిఁజేసితి. నీవు దోచినరీతి వైరులఁజంపి యాసువార్త నాచెవులవేయుము.

అశ్వ—జయము. జయము. ఇప్పుడైనను నేజేఁయు ప్రతిజ్ఞవినుఁడు. అందఱునువినుఁడు.

సీ. నిఖిలలోకక్షయా • నీతకారణుఁడు న
    త్యుగ్రప్రభావుఁడౌ • రుద్రునాన
సకలశస్త్రాస్త్రకా • శల వీరవితతిను
    దగ్రుఁడైనట్టి నా • తండ్రియాన
సర్వదేశాధీశ • సన్నుతవిభవుఁడై
    తేజరిలిన కురు • రాజునాన
వైరినిదాఘభంగ • వారాశిబడబాగ్ని
    కరణి నోలాడు నా • కత్తియాన

తే. గీ. నంక భంగంబుచేనొచ్చు ♦ నవనినాథు
ప్రాణములుపోవు ముందుగా ♦ బవరమందు
నోడిపోయిన కసివ్రేవ ♦ నుర్వినే వ
పాండవంబుగ నొనరింతుఁ ♦ జండమతిని.

(నిష్క్రమింతురు)

శ్రీ

దుర్యోధనాంతము.

తృతీయాంకము.

కౌరవశిబిరప్రాంతము

ప్రవేశము—భూతభీరుఁడు ; లంబపాదుఁడు.

లంబ—ప్రోరన్నా ! భీమసేనరాజుగారి యేటకాడికి, కోళ్ళు మేకలు యిస్తానంటివి! యిచ్చావు ?

భూత—వోరన్నా ! వాడిమొగాన ఆ రొండుకోళ్లు మేకలు వెట్టడానికి యెంతసచ్చిచెడ్డానురా !

లంబ—ఏం ?

భూత—ఏంచేయుమంటావు ? 'యిస్తావా? సస్తావా?' అని కంసాలి పీనుగులాగొచ్చి గొంతుకిమీఁదకూసున్నాఁడు.

లంబ—యెక్కడ దెచ్చావు ? ఆకోళ్ళు మేకలు.

భూత—ఓరన్నా ! అది తలుసుకుంటే నాకు కడుపుబ్బ నవ్వొస్తాది. ఆకుమ్మరెంకి దగ్గఱ పెద్ద నల్లబొచ్చు పెట్టుండాది. మెరుగుదూ ? ఏది ? ఆకుంపటంత కోడిపెట్ట. దానికోసంపోయి గుడిసెంగో యిక్టే దాని పెట్ట కెక్కురుమున కుండ లాగేసుకొచ్చాను. ఆగడపలో యెంకి నల్లగేదె వాల పడుకోనుంటే చీకట్లో కళ్ళు కనపడక దానిమీంద బోకబోర్ల పడితి.

లంబ—నహావ ! ఎంకిమీంద నే ! నీమీంసాల్నిండ కలుసారా. మంచిపని. సరేకాని యిక్కడి కెందు కోసంవచ్చావు.

భూత—మన దుర్యోధనరాజు తొడ విరిగి ఆమడుగు దెగ్గెరపడివుండాడంట. నీకు తెలుసునా !

లంబ—వొరన్నా ! నాకు తల్సుకుంటే యేడ్పొస్తాది. మహారాజుకాలంలో, యేదో వొక యుద్ధం, యేదో వొక కొట్లాట, వంటివాళ్ళు నలుగురు పొట్టపోసుకోవటానికి వీలుగా డెరా ! ఇప్పుడు ధర్మరాజుగాడొస్తాడంట. పని లేక గడ్డాలు చుకోని, నోటితో సదా యేదో, గొణుగుతూవుండే నపండలకేగాని మనబోంటి కష్టజీవులికి బ్రతుకులేదురా.

భూత—ఔనురా ! వచ్చేది కలికాలం కాదటరా ! ! గడిసిపోయిందాన్ని పోనీ ! ఇప్పుడు నాకు మంచి యం తోస్తుండది.

లంబ—(తొందరగా) యేంటది. చెప్పు. తొరగా చెప్పు. నీకు నాకు సగబాగం.

భూత—వ్రొరి ! నువ్వింత తొందరపడితే చెప్తా ?

లంబ—తొంరలేదు. చెప్పుబాబు. నీపొట్టనిండా నక్క మాంసం !

భూత—యెవ్వరితో చెప్పవుగదా !

లంబ—చెప్పను.

భూత—యెవ్వరితో

లంబ—చెప్పను.

భూత—వ్రొట్టా పెట్టుకో.

లంబ—నీకుక్క బుద్ధితోడు.

భూత—వ్రొరీఅట్లయితే నన్నుపగలకోసినా చెప్పను.

లంబ—లేదు. లేదు. బాబు. నాయెంకితోడు.

భూత—సరే. చెప్తా బాగాయిను. ఇదిగో చూడూ దుర్యోదనరాజు చస్తాపడివుండాడు. యిక్కడఆయన డేరాలో వ్రొళ్ళందరు పారిపొయ్యారు. ఇక్కడింకా సొమ్ము చాలా వుండాదట. ఏం ? ఏమంటావు.

లంబ—సరే ! ఆలోనకిపోయి తెచ్చేదెవ్వరు ?

భూత—ఛీ ! నన్ను పిరికోడంటావు ? నీకూ పిరికితనమేనా ! ఏహే ! అది తేవట మొంతపని. నేనుపోయి తెస్తా.

నీవు బయటవుండి యెవ్వరైనావస్తే "సూ.సూ" అని యీల వెయ్యి. అంతే నీవు నాకు చెయ్యవలసింది.

లంబ—సరే పద.

భూత—సరే! కానినువ్వుకొంచంముందునడు. అదుగో! కొంచెంలోపలికిపోయి, యెవ్వరైనా వుండా రేమోచూడు.

లంబ—వోరీనువ్వుపోతానంటివికదా!

భూత—నువ్వెవ్వరు లేకుండా చూస్తాననలే.

లంబ—అట్లనే. చూస్తాం. తర్వాతనువ్వు పోయి తేవాలసుమా!

భూత—వోరన్నా! నేవెనక్కుతీస్తానటరా! కానీ వునడు. ఊ! పద!

లంబ—(నెమ్మదిగా పోవుచున్నాడు.)

(కౌరవసైనికుడు ప్రవేశించుచును.)

భూత—(ఉలికిపడి) వోరన్నా! దయ్యం.

లంబ—(పరుగెత్తివచ్చిభూతభీరునిపట్టుకొని) అయ్యా! వోయిబంటుదొరా! యిదుగోదొంగ, రాజుగారు పోయినా రని విని వచ్చాడు.

భూత—అయ్యా! వాడేదొంగ లోపలికవ్వడేపోతే మీ రెవ్వరైన వప్పగించాలని నేను బైటకూసోనివుండా!

లం—లేదయ్యా! వాడే దొంగ.

భూత—వాఁడేనయా!

కౌర—ఛీ! ఛీ! కుక్కలలాగు వాగకండి. మీ రిద్దరు దొంగలులోగున్నారు. మిమ్ములినిద్దఱను నాకత్తికి బలిపెట్టనున్నాను.

లంబ—నేను దుర్యోధనరాజుగారి నౌకరను. వీఁడే దొంగ.

భూత—నేనే వారి నౌకరను. కాలికింద మనిషిని. వీఁడే దొంగ.

కౌర—రాజు చచ్చినతర్వాత, నాతని మూలమున పొట్టఁబోసికొని బ్రతికినవారందఱు, నాతని సొత్తుచేఁ జిక్కినంత దోచుకొనిపోవటము సహజమే! క్రొత్తకాదు. అయినా రాజు పోయినతర్వాత మిమ్ములిని నేను పట్టి చేసేదేమిట కాబట్టి, పొండీ! ఇక్కడ లేకుండా పొండీ.

లంబ & భూత—అమ్మయ్యా! బ్రతికినాము. (నిష్క్రమింతురు.)

కౌర—అయ్యయో! ఈనాడు మాకెంత దుర్దినము. కొండంత మహారాజుకూలగా చూడవలసివచ్చెగదా! ఆయన ముందు మేమైన చచ్చిపోయినట్లైతే ఈవార్త వినకుందుము.

[తెరలో]

అర్జునా! నీగాండీవమును నాయుధములును దీ[illegible]ని యారథ

మునకు దూరముగా బోవుదు.

కార—అదుగో! అర్జునా! అంటూ కృష్ణుఁడు వస్తు న్నాఁడు. అబ్బ! ఈనల్లవాని కడుపుమండ! మా రాజుకీదున కీయనే మూలము.

(లోపల గొప్ప వెలుఁగు)

అరే! అదేమిటి? అర్జునుఁడుగారి రథము కాలిపోతున్నది. ఇక్కడ వుంటే మేము కాల్చినామని మాపైకి వస్తారు. నేను పోయెదను.

(నిష్క్రమింతురు.)

ప్రవేశము—పంచపాండవులు; కృష్ణుఁడు.

అర్జు—కృష్ణా! ఇది యెక్కడివింత?

ఉ. చేసితినే సమీకములఁ
జిన్నతనంబుననుండి నెన్నియో
చేసిన యీరణంబుల వి
శేషతరానలకీల జాల మం
దీసరిగాఁగ రిత్తె మెయి
నెల్లరు నబ్బురపోవ రథ్య సో
ద్భాసితమైన తేరెపు డు
దగ్రతమండి నశింపదారయన్.

ఆ. వె. మఱి యునిన్నినాళ్లు ♦ మహిత యోధవరుల
కెదురఁ నిలిచినను, మ ♦ హేశు, శ్రీశు
సారథిగనుగన్న ♦ తేరూరకయపోవ
చింత వడమునేమి ♦ సేతు కృష్ణ.

కృష్ణ—బావా! ఏలయంటివా? అది నీకెందులకు? దానితోఁ గావలసినపనియైనది. ఇఁక నది కాలిపోయిననేమి? పోకున్ననేమి?

సహ—బావా! మాయర్జునన్న నీగీతామృతమునన్నినాళ్లు విన్నను, సంబంధం బూడినందున కింకను జింతించుచున్నాఁడు.

భీమ—ఏది యెట్లున్నను, విజయురథము కాలుటలో నా కౌరవుల మాయయున్నట్లే నాకుఁ దోఁచుచున్నది.

ధర్మ—పాపము కౌరవులపని యంతయు నయినది. ఇఁకవారేమి చేయఁగలరు? కాని మాధవా! అర్జునురథ మేల కాలవలెను?

కృష్ణ—మీరింత యడుగుటఁబట్టి చెప్పవలసివచ్చె. ధర్మజా! ఆనాఁడు, యుద్ధారంభమునకుముందు, నీవు నా కర్జునునొప్పగించి యుద్ధమున నాతని కేయపాయము రాకుండ గాపాడుమని కోరితి. జ్ఞప్తియున్నదా?

ధర్మ—లేకేమి? బావా!

కృష్ణ—కావున కౌరవవీరుల మహాస్త్రములనుండి యాతనిఁగాపాడితి. ఐననుసర్జునుతేరుమాత్రము, భీష్మకర్ణాదుల మంత్రపూరితంబులగు బాణంబుల వేఁడిమిచే నప్పుడే, కాలి యుండవలెను. కాని యట్లుకాకుట యసందర్భముగనుండునని, మండనీక యిప్పుడు కాల విడిచితిని.

ధర్మ—నే మొదటనే చెప్పలేదా ! తమ్ములారా !

ఉ. స్యందనవార మెక్కి కడు
సాహసవృత్తిని బాణజాలముల్
పొందుగఁ జేతఁబట్టి రణ
భూమి నరాతి నృపాళి నార్తిలోఁ
గుందగఁ జేసి యెల్లరము
గొప్పగ వెల్గితిమైన, నెల్ల పెం
పొందగ, డిందఁజేయ యదు
పూరుషసింహునిచేత గాదొకో.

కృష్ణ—ఓహో ! ఇట్లుతిరిగినదా ! ధర్మజా ! ఇందు నేఁజేసిన దేమియు లేదు.

నకు—బావా ! చేసినదానిని నీవు చెప్పకొనక పోయినను మేము మఱతుమా !

సీ. మాతండ్రి పాండుని • మరణమాదిగ దయా
మతి, బిడ్డలట్లు పోర్చి • చితివిమమ్ము

సహ—అలనరణ్యవాస ♦ మందున దయతోడ
వెతలందకుండఁ గా ♦ చితివి మమ్ము,

అర్జు—ముక్కంటి మొనలైన ♦ మొనగాండ్ర గెల్పించి
యతి వీరులుగను జే ♦ సితివి మమ్ము

భీము—దుష్టదుశ్శాసన ♦ దుర్యోధనులఁ జంపి
గత శాత్రవులుగఁ జే ♦ సితివి మమ్ము

ధర్మ—తే.గీ. పేరునెత్తి యెయ్యదియుంచు ♦ వేరవేర
పలుకఁగా నేల బొందితోఁ ♦ బ్రాణములను
గలుగుటాదిగ జయరమా ♦ కలితవిలస
దతులితైశ్వర్యయుతులఁ జే ♦ సితివి మమ్ము.

కృష్ణ—బావలారా! మీరునన్ను నిష్కారణముగ బొగడుచున్నారు. పోరిలో విజృంభించి తలపడినవారుమీర గెలిచినవారుమీరే. అర్జునా! నీవనిలో నెంతవీరుఁడవై చేసినది నే నెఱుఁగనా? ఆ ద్రోణకర్ణాదుల బాణపరంపరకు వంటి యసమాన వీర్యవంతుఁడు గాక యన్యుఁడు నిలుచునా!

అర్జు—నీకిష్టము లేకుండ మేము నిన్నుఁ బొగడినదానికిది ప్రతిక్రియయా?

కృష్ణ—ఇఁక నేఁ జేసినదంత, తాతతండ్రుల, నన్నదమ్ముల, గురుశిష్యులను జంపుటకుఁ జేతులాడవని, బిఱ్ఱబిగిసి, కూర్చున్న మీ విజయునకు నా నేర్చియుండిన వేవియో రెండు

విరక్తిమాటలు చెప్పి యనీకమునకుఁ బురికొల్పితిని. సరియే; ఈవిషయం బటుండనిండు. ఒకరినొకరు సానకాశముగాఁ బొగడికొందము. ధర్మరాజా ! పాంచాలురను, ద్రౌపదేయులను మన శిబిరమునకంపి వచ్చితిమిగదా ! ... ...

ధర్మ—బావా ! నీవువారల శిబిరములకంపుటయనఁగ జ్ఞప్తికి వచ్చినది. వారలందఱు మనల వీడ్కొనిపోవునప్పుడు, మరలవారిని సజీవులుగఁ జూతుమో చూడమోయను నొక రీతి సంకోచమును విచారము నామనసు నావరించెజుమా! దానిలో నేమయిన నిజముండునా ?

అర్జు—ఏమో ! అన్నగారి మనసెప్పుడును రిత్తవిషయంబులపైఁబోదు.

భీము—కౌరవులందఱు చచ్చినతర్వాతఁ దమకింక నట్టిసంకోచ మేల కలుగవలెను ?

నకు—కౌరవులందఱును జచ్చిరా ?

సహ—ద్రోణసుతుండగు నశ్వత్థామ......

కృష్ణ—(నివారించి) బావలారా! లేని యూహములఁ గల్పించుకొని యూరక యేల వట్టి యనుమాన పిశాచంబుల పాలగుదురు ? కౌరవులలోనెల్ల ముఖ్యుండును, బలిష్ఠుండును నగు రారాజచిరకాలంబుకిందటనే భీమసేను గదాఘాతములకు లోనయ్యెను......

సహ—కాని ద్రౌణి... ...

కృష్ణ—(నివారించి) ఇఁక మీఁర లెట్టి సంశయంబును బొందవలదు. ధర్మజా! నీవు గడచినవన్నియు మఱచి, యిదే నీపాలఁబడిన కౌరవశిబిరంబును, దానిలోఁగల ధనకనకరాసులను బరీక్షింపుము.

ధర్మ—మాధవా! నీవు చెప్పినట్లు మఱతుమన్నను, మఱపునకురాక యీ కౌరవశిబిరము చూచుచున్న కొలఁది నాకు దుఃఖంబధికం బగుచున్నది. ధనముచే మిగుల నిండి యున్నను నీ స్థలమెంత జాలిగలిగించుచున్నది!

సీ. దైవప్రతిమ లేని ♦ దేవళంబునుబోలి,
వహ్ని రేఁగినయిండ్ల ♦ వరుసఁబోలి
పౌరుషంబుడిగిన ♦ ప్రభుకులజునిఁబోలి,
గర్భంబు తొలఁగిన ♦ కాంతఁబోలి
తోయజాలఁ బెండి ♦ పోయిననదిఁబోలి
ఘనతరుల్ గొట్టిన ♦ వనముఁబోలి
మణులూడఁ బెఱికిన ♦ మహితహారముఁబోలి
దయలేని మనుజు హృ ♦ దయముఁబోలి
తే. గీ. పాడువడియొక్క దీపముం ♦ బగను నేరు
లేక, చిమ్మచీఁకటనిండి ♦ భీకరముగ
కౌరవేశ్వరు శిబిరంబు ♦ కళఁదొలంగి
చూపఱకు దుఃఖ కరమయ్యెఁ ♦ జూడుకృష్ణ.

భీము—ఆనాఁడు మన మరణ్యవాసమున కేగునప్పుడు
మనయిల్లెంత జాలిగలిగించుచుండెనో యెవ్వఁడైన నూహిం
చెనా ?

ధర్మ—తమ్ముఁడా! చేయఁదగినదంతయుఁ జేసియే
తీరితిమి. ఇంకెందులకు వారిపైఁగోపము? మాధవా! ఇటు
చూడుము. ఇయ్యది కురురాజు తననూర్గురుతమ్ములతోడను,
గురు పితామహులతోడను భూమీసురవరులతోడను సర్వ
పరివారముతోడను గొలువుండు ప్రదేశము. అక్కటా!
ఇప్పుడందు శునకాది నీచ జంతువులు గ్రుమ్మరుచున్నవి
ఛీ! యని తోలువారైనను లేరుగదా ?

తే. గీ. భవ్యకళలొల్క నీ సభా • భవనమందు
కురు నృపాలుండ తని బంధు • గురుజనులును
కొలనునిండిన జలపక్షి • కులము తెఱఁగు
సౌఖ్యముండిరి కాఁబోలు • సంతసమున.

భీము—మన మరణ్యమున నిడుమల నందునప్పుడు.

ధర్మ—మన మెట్టివంతల నందినను దుదకు రాజ్యంబు
ఁగుడి పాలించునను నాసయొకటియుండె. పాపము వారి
కిప్పటిస్థితియో ?

క. జనుఁ డాత్మలాభయోజన
మును నిడికొని యెన్ని కష్ట • ములనయిన బడం

జనుఁగాని, సర్వనాశమ
యిన పిదపంగల్గు వంత • లెన్నఁగఁదరమే.

ఇంతియేగాక.........

తే. గీ. దుష్టుఁడయిన దుర్మదుఁడైన • దొంగయైనఁ
దనదుపాపిష్ఠంబరుఁ భవించు • దాఁక భువిని,
నాగ్రహంబున కెఱయగు • నంతపైనఁ
జాలిగొల్పునాతని వంత • సజ్జనులకు.

గోవిందా! ఈ సైన్యాలయములఁ జూడుము.

చ. కరినికరంబు సైంధవ ని
కాయము భాసురకేత నాళిచేఁ
గరమలరారు తేరులును
గాల్వురుంగను నిండియుండు నీ
పరిసరమెల్ల రిత్తయయి
పాడుశ్మశానమురీతి, జంతు సం
చరణము తగ్గి, గబ్బిలపు
సంఘము పాలయిపోయె నక్కటా.

ఆహా! ఇవన్నియుఁ దత్తదుచిత సైన్యాంగంబులతో నిండి యుండినప్పుడు చూచుట కెంత సొంపుగనుండెనో గదా! ఈ సర్వ నాశంబునకంతకు నేనే మూలంబని చింతింప నా మన

సొంతయుఁ దత్తరిల్లుచున్నది.

కృష్ణ—ఇదేమి ? ఇట్లు మాటాడుచున్నావు ధర్మజా! మనమింత కష్టించి యుద్ధముఁజేసి గెలిచిన తర్వాత నీ విట్లు పశ్చాత్తాపపడిన నెట్లు ? యుద్ధముఁజేసిన తర్వాత నేరికో యొకరికి నష్టము గలిగి తీఱవలెనుగాని రెండు పక్షముల వారును గెలుచుట సంభవింపదు గదా ? దైవకృపచే జయము మనకుఁ వచ్చినది. వారి కర్మను సరణిఁ బరాజయము వారికిఁ బోయినది.

భీమ—మన కాయోడ్పాటు గలిగిన యెడలవారలు మనలఁ గూర్చితమరందు కరుణములో సహాస్రాంశమైనఁ బొందియుందురా ?

ధర్మ—ఏమో! నాకీయుద్ధముఁజూచినకొలఁదితలనొప్పి వైచుచున్నది. కృష్ణా! వివాదాంశము కలిగినప్పుడెల్ల యుద్ధములు చేసి, ప్రజాక్షయంబొనర్చి, లోకంబునకుఁ గీడు దెచ్చుట మాని, యెవ్వరైన నల్వురు పెద్దలు చెప్పినట్లొప్పుకొనుట మేలిమార్గమని తోఁచుట లేదా?

అర్జు—అట్టివిధమునకు నినుబోటి ధర్మాత్ములొప్పుకొందురు కాని యీప్రపంచమంతట నిండియున్న స్వలాభాపేక్షులును, నీర్ష్యాపరులును, నొప్పుకొందురా ?

నకు—అన్నా ! ఒకవేళ నీవన్నట్లు మనము యుద్ధముల

మానితిమేని మన దేహపటుత్వంబును, పౌరుష ధైర్యంబులును దగ్గి, ఇంక నేరైనం బరదేశీయులు మనపైకివచ్చినచో నబలలవలె వారికి లొంగవలయునంత స్థితికి వత్తుమేమో ?

ధర్మ—ఆ ! ఏల ? ఒకదేశపు జనులు యుద్ధముల మాని సౌఖ్యముండుట పెఱవారు చూచిరేని వారుకూడనట్లు వర్తిల్లుదురు. అట్లు క్రమముగఁ బ్రపంచమం దంతటను శాంతియ ప్రవర్తిల్లు.

సహ—అగ్రజా ! యుద్ధాదులులేక భూమిపై జనులందఱు పుట్టినవారందఱు పెరిగి సంతానము వడయుచున్నఁ గొలఁదికాలముననే జనసంఖ్య పలుసారులు గుణితంబై, ధరాదేవి భరింపనలవిగానిదగును.

కృష్ణ—ఓహో ! నాకందఱు బృహస్పతులవంటి బావలు దొరకినారు. మేలు. మేలు. నీతమ్ములు చెప్పినప్రతి వాక్యములో యథార్థ న్యాయము విశేషముగఁ గలదు. మఱియు సమీరాది విప్లవములవలనయున్న ప్రకృతులున్నట్లుండి మాంద్యదోషమునకు లోఁగాక, తఱచు మార్పులు గలుగుచుండును. అదియుంగాక నొకరి కంటె నొక రతిశయించియుండవలయునను కోర్కెయే లేకున్నచో నభివృద్ధిగలుగుటెట్లు ?

ధర్మ—ఏమో ! మాధవా ! ఒకరిగొంతులొకరు తెగనఱుకుటలోఁదప్ప, యభివృద్ధిచెందుటకు వేఱుమార్గము లేలేవా !

పోనిండు మీ కండ అకు వ్యతిరేకముగ నేనాడనేల! కాని మన మూలమున బాధువడియున్న యీ స్థలముల.........

భీము—మనమూలమున నేల? వారిమూలమున నే

ధర్మ—సరి. పరివలననో యొకరివలనఁ బాడయిన యీ స్థలములఁ జూచుకొలఁది నాకు దుఃఖం బధికంబగుచున్నది. కాన నిఁక నే నిందుండజాల. ఇఁక నీ దుఃఖభరంబున మన శిబిరంబులకుఁగూడఁ బో నిచ్చలేకున్నది. ఏది యయిన నొక నదీతీరంబున నీరాత్రియుండి రేపు చేయఁదగినవి చేయఁ వచ్చును. కాని మాధవా! దయయుంచి నీ వింతలో కరిపురంబునకరిగి......

కృష్ణు—ఆ! అరిగి యేమి చేయవలెను?

ధర్మ—గాంధారీ ధృతరాష్ట్రుల దర్శించి... ...

కృష్ణు—పనిచేయునదంతయు మీరు, నను మంతురసాని తనమునాకా?

ధర్మ—బావా! నీకేపని యుత్కృష్టమగును? నీ వన్నిఁటికి సమర్థుండవే! నాయందు దయయుంచి యీ పని మాత్రము చేయుము.

ఉ. అంధుఁడు పెద్దవాఁడు మన
కండ అకుం గడు వందనీయుఁడుర్
బంధువు లాత్మజాతులును
బాండవకోప మహానలంబులో

నింధన జాలమై రనుచు
నేడ్చుచు, బొక్కుచునుండు పావ మా
యంధుని దుఃఖతాప భర
మార్పెడు మాటలు గొన్ని పల్కవే.

మఱియును

ఉ. వారక యంధ భర్తవలె
వర్తిల నంధతఁ దెచ్చుకొన్న గాం
ధారి తనూజు లందఱును
దల్లడమందుచు నెంచి దుఃఖసం
పూరితగర్భయై తనదు
పుత్త్రులఁజంపిన క్రూరులంచు, మ
మ్మారసి యెంత కోపవతి
యయ్యెనో ! యేమని యెంచుచుండునో.

వారలలోఁ బెక్కువారల వధించినమనభీముని విజయునినేమని శపించునో, నీవేగి యామె కోపంబు చల్లార్పవలెను.

కృష్ణ—రానున్నదంతయు మొదట నా తలపైఁ బడుటకా ?

ధర్మ—తలపైఁ బడినను వహింప శక్తిఁ గలవాఁడవు నీవే. ఆ పరమపతివ్రత యమోఘవాక్కుఁ గలది కావున మొదట నామె నెదుర్కొన నాకంత కుతూహలముగ లేదు. బావా ! అనుగ్రహించి యియ్యకొనుము.

అర్జు — అన్నా! మొదటినుండియు మన పాలిటికి దైవ మయిన బావ యీమాత్రపుఁబని కియ్యకొనుటకు సందేహ మేమున్నది ?

ధర్మ — అట్టి సందేహ మెప్పటికిని లేదు. మాధవా! మేమేగి యోఘవతీనదీ తీరమున విడిసియుందుము. నీవు మ మ్మందఱఁ గలిసికొని పెద్దయ్యకోపముఁ బాపితినని చెప్పుము.

కృష్ణ — ఇది యన్నిటికంటె బాగుగనున్నది. ఆవు లావులు కలహించి లేఁగల కాళ్ళు విఱుగఁ ద్రొక్కినటుల మీ యవివాదపు పోరాటము నడుమ నన్నిరికింపఁ జూచెదరు. ఇఁక సరి. పోదమురండు.

(నిష్క్రమింతురు.)

తృతీయాంకము.

మూఁడవ రంగము.

(పాండవశిబిర పరిసరారణ్య ప్రదేశము.)

(ప్రవేశము—ఆలోచనాపరుఁడై అశ్వత్థామ, కృపుఁడును.
కృతవర్మయు, నిద్రించుచు)

మంజరి—ద్విపద.

అశ్వ- ఆహా ! వీరిద్దఱు ♦ కతినిద్రయెంత
సులభంబుగాఁ బట్టె, ♦ సుఖముగా ధరణి
పడి, గుఱ్ఱుపెట్టె, యీ ♦ పాపంపు భువిని
గలుగువంతలను చీఁ ♦ కఁటిఁ ద్రోచి మఱచి
నిద్రించుచున్నారు ♦ నిజము నావలెనె
వాగ్దత్తవిధమును ♦ వడిగఁ జెల్లించు
కోరిక మది రవుల్ ♦ కొనుచు వారలను
బాధించుచున్నదా ? ♦ ప్రతిన ! హా ! ప్రతిన !

ఋణమింతలోఁగడు ◆ వృద్ధినిబొంది
తనుగొన్న మనుజుని ◆ ధనమంతమ్రింగి,
బిచ్చవానిగఁజేయు ◆ విధముగఁ బ్రతిన
కూడఁ దన్నేఁడైనఁ ◆ గోపకాలమున
బూనిన, నాపైని ◆ పూన్కి చెల్లింపఁ
గలనో, లేనోయటన్న ◆ కష్టచింతనము
మదిఁజొన్పి ; వ్యతిరేక ◆ మయిన యూహలను
బోరులాడించి, స ◆ ద్భక్తిపోకార్చి,
వడి ధీయుతునిబిచ్చి ◆ వానిగాఁజేయు.
నేనారయఁగ నిప్పు ◆ డీగతినుంటి.
నని దేవతలనైన ◆ నణపంగఁజాలు
పరిబలులైనట్టియా ◆ పాండు నందనుల
సర్వ బాధులఁగోడ ◆ సమయించి మించి
భూమి నపాండవం ◆ బుగఁ జేతునంచు
రారాజునకుఁ నాతు ◆ రత మీఱఁ జెప్పి
చేయుమార్గము లేక ◆ చింతిలుచుంటి ?
నకట లెన్నరయక ◆ యతికష్టమైన
పనిఁ జేతునంచు నేఁ ◆ బల్కంగఁ దగునె?
పోని ! మైనదియయ్యెఁ ◆ బూర్తిగా నాకుఁ
బాండుసూనులపైని ◆ పగమెందుగలదు.
కాని యూపగదీర్చు ◆ కరణి యెట్టులనో ?

వారిలో గుత్తుఁడో ♦ పార్థ నందనుఁడు
పులిమేఁక గుంపులఁ ♦ బోఁదోలునటులు
నానాడు మమ్మెల్ల ♦ నడలించియుండ
నభిమన్యుతండ్రియో ♦ నర్జునుఁడాది
బలువురు బలులున్న ♦ పాండు వీరులను
జంప మువ్వురికిప్డు ♦ సాధ్యమానొక్కొ ?

(దేనినో చూచుట నభినయించి)

ఓ హాహా! ఇదియేమి ? ♦ యురు భీకరముగ
దలయంత కనుగ్రుడ్లు ♦ దనర భూతంబు
వలెనొక్క ఘూకంబు ♦ వచ్చి యీవృక్ష
ఘనశాఖ నిద్రించు ♦ కాకిమూఁకలను
వాడిగోళ్ళుల చేత ♦ వరుసఁ జీల్చుచును,
కరుణ యింతయు లేక ♦ కావుకావనెడు
పిల్లలరక్తంబు ♦ పీల్చిచంపుచును,
నాశంబొనర్చుచు ♦ న్నది క్రూరరీతి.
వారించి దానినా ♦ వలనఁ దోలుదునె ?

(కొంచెము నడచి)

ఏల ? నాకేల ? య ♦ దేమి చేసినను

ఘూకంబు తన యిచ్చ ♦ కొలఁది వర్తింప
మాన్ప నా కేపని ? ♦ మనుజులయందు,
నొకని నొక్కఁడు చంపి ♦ యుష్ణాంగురీతి
పక్షులందునఁగూడఁ ♦ బ్రబలుగాఁబోలు
కాని యీ ఘూకంబు ♦ కరణిఁ జూడంగ
బ్రతినదీర్పఁగ మేలి ♦ భంగిదోఁచెడిని
నీతిగాదందునా ? ♦ నీతియుగీతి
వలయునేరికి ? తన ♦ వాంఛఁ దీర్చుటకు
జనుఁ డెట్టులైనను ♦ సమకట్టునందుఁ
గసితీర్చుధన్యత ♦ గలిగినమేలె !
కాకున్న మృతిపైన ♦ గలుగు చీఁకటిని
నేమియున్నదొ కాక ♦ యెవ్వం డెఱుంగు ;
రాత్రి చాలఁగనయ్యె ♦ రయముగవీరి
లేపి, దోఁచినయట్టి ♦ లీలఁ దెల్పెదను.

(లేపును.)

కృపు—ద్రోణాత్మజా ! నీ వింకను నిద్రింపకుంటివేల?

కృత—అబ్బ ! పగలంతయుపోరి డస్సి యుంటిమి. ఇఁక గొంచెము సేపు నిద్రింపనీయఁగూడదా ?

అశ్వ—లెండు. లెండు. చావనైయున్న కౌరవేశ్వరు

నాజ్ఞతీర్పవలసియుండ నిప్పుడా నిద్రించుట ! దానికి తర్వాత నెంతయు వ్యవధిగలదు.

కృపు—ఇప్పు డీయర్ధరాత్రింబువ నేమిచేయఁగలము? ఉదయమునఁగదా నేదియయినఁబని ?

అశ్వ—ఉదయముననైన నేమి చేయుదమని నీ యభిప్రాయము ?

కృపు—చేయుట కేమున్నది ? మరణవేదనలోఁ గురురాజన్నమాటలఁబట్టి నీ వసాధ్యముగు ప్రతినఁ జేసియుంటివి. అదియుఁగాక పాండవులపై నీర్ష్యాభావము నీకున్నట్లు నాకుఁ దోఁచెడి. ఏదియెట్లున్నను నేఁ జెప్పునది వినుము. మనముసలి రాజు ధృతరాష్ట్రిండింక నున్నాఁడు గదా ? రేపాయన కడకేగి, యాయన యుత్తరువు ప్రకారము చేయవచ్చును.

కృత—నాకది మంచిమార్గముగ దోఁచుచున్నది.

అశ్వ—తుదకదియా నీ యాలోచనము. మీరిద్దఱు పాండవుల పంచఁ బ్రతుకఁగోరి వారల కెగ్గు సేయనోల్లక యిట్లాడుచుంటిరా ? నిజముగా భయమందుచుంటిరా ?

కృత—కాని, ద్రోణాత్మజా ! మమిప్పుడేల మేలొ్కలిపితివి ?

అశ్వ— రాజకార్యమున నీపాటి శ్రద్ధగల మిమ్ము

మేల్కొల్పుటయేనాతప్పు. కాని యడిగితిరిగానఁ జెప్పెదఁ
వినుండు.

తే. గీ. భీకరంబగు మిడిగ్రుడ్లు ♦ పెద్దయైన
వాడిగోళ్ళుల తోడుత ♦ వచ్చి, వృక్ష
శాఖనిదురించు కాక సం ♦ చయమునెల్ల
ఘోరవధ మొనర్చినయొక్క ♦ గూబగంటి.

ఉ. ఆరసిపాండుపక్ష జను
లందఱు నిద్దురపోవుచుండ, నా
ఘోరఖగంబు కాకముల
గూల్చిన సౌప్తికకాలమందునన్
వారలకంఠరక్తపరి
వాహజలంబుల నాగ్రహానలం
బార్చి కౌరవేశునకు
నాత్మహితంబిడ నిశ్చయించితిన్.

కృపు—అయ్యయ్యో! ఇదియేమి? నే సరిగా విను
చుంటినా? నిదురించువారల గొంతులు గోయుటయా?

కృత—ఎన్నఁడు నెఱుఁగని యిట్టి పాపమా?

అశ్వ—క్రూరులకుఁదగు శిక్ష యొనర్చుటలోఁ బాప
మేమున్నది? మఱియు మన మొనర్పనున్నది వారికి మనో

భీత్యాదిబాధలులేకుండ జరుగునుగావున, నంతటి సుఖమర ణము వారి కిచ్చినందులకు మనకుఁ బుణ్యమేకాని పాపము లేదు.

మ. భయముం జెందకుఁడయ్య కౌరవనృప
ప్రారబ్ధభారంబునం
జయమా శత్రునృపాళికైై యతని దో
స్సామంతులందెల్ల నీ
త్రియమే నిగ్గితిమందు నాతని మన
స్తాపంబు వారింప నీ
వ్వ్యయమెంతే వెనుదీయ, నే నొకఁడనే
దర్పంబు వాటింపనే.

కృత—మేము భయమందువిషయ మటుండనిమ్ము. గాని అశ్వత్థామా! అదియేమిపని. ఈచెప్పరాని పాపకార్యం బొనర్చి కౌరవుల, నిఁక వచ్చుకాలంబు లన్నింట నపకీర్తిపాలు సేయఁ జూచెదవా ?

కృపు—అయ్యో ! కుమారా ! ఏరైనను గత్తిఁబట్టిన తర్వాత ధర్మయుద్ధముచేయవలయు. మఱియునందు బ్రాహ్మ ణుండు సంగరమునకు సమకట్టునప్పుడు నితరు లనుకరింప

దృష్టాంతమై యుండవలెనుగాని, పాపభూయిష్ఠంబై యుండిన నెట్లు ?

అశ్వ—ఓహో ! దోషములన్నియుఁ గౌరవులవే ! కౌరవులే దుష్టులు ! పాండవులు మాత్రము సజ్జనులు! మీకుఁ దగిన ప్రవర్తనగలవారు! చాలుచాలు నీమాటలు. మీరిద్దఱు పిరికిపందలై యిందుఁగూర్చున్నను నేఁ జెప్పినది చేసియే తీరు వాఁడ ; నన్నెవరాపెదరో చూచెదఁగాక !

(లేచును.)

కృత—(లేచి) అశ్వత్థామా ! హితమెంత చెప్పినను వినక నీవు మమ్ము నిష్కారణముగా భీరులనితిట్టితివి. ఈనాడు నీవు చెప్పినట్లుఁ బోర గురురాజునకు వాగ్దానమిచ్చియుంటినిగాన నేమైనను సరియే ! వచ్చెదను. నన్నీ దుశ్చేతకుఁ బురికొల్పిన పాపంబంతయు నీ తలపై నేఁ బడుగాఁక ! కృపాచార్యా ! లెమ్ము. ఇంకేల నాలసించెదు ?

కృపు—అతఁడేమన్నను నాకీ పాపమొనర్ప నిచ్ఛలేదు.

అశ్వ—రథికవరులారా ! నేనొకటి చెప్పెదవినుండు, శిబిరంబులోనికి నేనుబోయి, ధృష్టద్యుమ్నాదిఖలుల ఖండించెద. మీరు శిబిరద్వారముకడ నిలిచి, పారివచ్చువారి నఱకుఁడు. అందుచే నిద్రించువారి నఱకుట మీకుఁ దప్పును.

కృపు—ఐనను నాకీ దుష్కార్యముపైఁ గోర్కెలేదు.

అశ్వ—నీవంటి వా రుండుటచే కౌరవులకుఁ బరా

జయము గల్గినది.

ఉ. అన్నము పెట్టిపోచిన మ
హాత్మని కార్యము చుల్కఁజేసి, గ
ర్వోన్నతమత్తులౌ నరుల
నొద్దిక నెంగిలి కూఁటి నుంచు సం
పన్నతఁ గోరు నీ పిటికి
పందలకేల్లు రుచించు సాహసా
త్యున్నతరీతి ? నే నొకఁడ
దుష్టుల నే హరియింపఁ బోయెదన్.

కృపు—ఆ ? ఏమీ ! ఏమీ ! నీ వొక్కఁడవే మగ వాఁడవా ! నీవొక్కరుఁడవే స్వామికార్య తత్పరుఁడవా ! మే మందఱము కృతఘ్నులమే! తత్కాలాలోచనాధిక భీరులమే! మన బంధుత్వమెంచి, నీమాటల సహించితి. సరియే! మేమును నీ వెంటవచ్చెదము. ఈఘోరపాపభరంబు నీపైనే పడుఁగాక!

అశ్వ—(నవ్వి) ఆహా ! యిప్పుడు నాకు మీరు మును పటి పరమ మిత్రులైతిరి.

కృపు—కార్యమాలోచింపుము. వాకోసము తగ్గనేని యీయసహ్యకార్యంబునకు మఱలవెనుకాడుదు నేమో ?

అశ్వ—అట్లయినరండు. ఇదియే పాండు శిబిరము.

(మువ్వురు చెంత కేగుదురు. ఒకభూతము కానిపించును.)

కృత—ఇదియేమి వికృతాకారము ?

కృప—మనము చేయఁబోవనున్న దానికిఁ దగినట్లే యున్నదీభూతము.

అశ్వ—మిత్రులారా ! సందేహింపకుఁడీ. మహిత కార్యమున కాటంకముండుట సహజమే. నీభూతము నే నిదే పాఱఁదోలెద.

(బాణము వేయును. భూతము నిశ్చలమై యుండును.)

అక్కటా ! నాబాణము నీభూతమట్లే దిగమ్రింగినది. ఇంకొకటి ప్రయోగింతుఁగాక ! (అట్లు చేయును.)

ఇదియు మునుపటి దానివలెనే వ్యర్థమైనదిగదా. శక్తిం బ్రయోగించిచూచెదఁగాక. (అట్లు చేయును.)

అరెరే ! శక్తియు నిరర్థకమైపోయినది. ఏమి యాశ్చర్యము ! దీని నతిక్రమించు వెఱవెట్లు ?

కృత—ఏమి ద్రోణనందనా ! ఈ తుచ్ఛభూతంబునే జయింపలేకున్నఁ బాండుపుత్త్రుల నెట్లుసంహరింపఁగలుగుదువు?

అశ్వ—(వినిపించుకొనక) కత్తితోఁ బోరెదగాక ! (అట్లు చేసి) ఎక్కడి యద్భుతమిది ? కత్తి పొగలోవలె నడ్డు లేకపోయినను, భూతంబు చలింపదయ్యె. ఏమొనర్తును. నా యత్నము లన్నియు వ్యర్థములై పోయినవి. నా కేమియుఁ

వోచుటలేదు. ఓ పరమేశ్వరా !

శా. శ్రీగౌరీశ ! మహేశ ! యాశ్రితజన
శ్రేయోభిలాషా ! శివా !
నాగాలంకృతదేహ ! సర్వసుజనా
నందప్రదా ! విశ్రుత
ప్రాగాగామల రౌప్యపర్వత ! మహా
పద్మాంధవా ! దేవదే
వా ! గర్వాంధవిదారణా ! వృషభరా
డ్వాహా ! త్రిలోకాంతకా !

సీ. శాంతమొల్కెడు నెన్నొ • సలిభూతినదుమను,
లోకంబులనుఁ గాల్చు • భీకరాగ్ని
పురుషవతంసుని • వర శరీరంబంటి
కామినీతనులతా • కోమలంబు
నల వెండికొండపై • నావాసముండి శ్మ
శాన సంచారణా • చారరీతి
భక్తాళి సంపదు • ద్భవకారణుఁడవయ్యు
తలపుర్రెలో భిక్ష • వలసియుంట

తే. గీ. లాదిగాఁగలచిత్ర చ • ర్యలను గలిగి
సూరిజనుల కక్షేయమౌ • భూరి సుప్ర

భావ ! యాశ్రితసులభ ! యో ♦ పరమపురుష !
భూరికరుణ నన్నిప్పుడు ♦ బ్రోవరావె!

శా. లోకానీకము పుట్టఁజేయఁ బెనుపన్
లోపంబుఁగావింప, మూఁ
డాకారంబుల నిర్వహింతురఁట! నీ
వక్షూ్యామ్రటిలోఁ బౌరుషా
ఖ్యాకంబౌ హారణంబు సేయుదఁట ! నీ
యత్నేనునుం జేయ భూ
తాకారంబిది యడ్డునిల్చెఁ గడువం
దర్పంబు నాకీగదే.

ఓత్రిపురాంతకా ! ఇంకను బ్రసన్నుఁడవుకావా !

ఉ. ఈ పెనుభూతముం బఱపి
యే నరి సంఘముఁగూల్చు మార్గముం
జూపడఁ జేయకున్న నిదె
చొచ్చెద నేననలంబు ; లేక సం
తాపముతోడఁ గత్తిఁ బడి
తన్వు దొఱంగెద—

(కత్తిపైఁ బడఁబోవును.)

(భూతాకారము మాఱి శివుఁడగును.)

శివ — ,, ,, ,, ఆఁగుమాఁగుమే
నీ పటిమంబు మెచ్చితిని
నీ మదికోర్కెలు దీర్పవచ్చితిఁ.

ఏమిరా! అశ్వత్థామా! నీ పౌరుషంబుఁ బరీక్షింప నేన యీ
భూతాకారంబున నిన్నెదుర్కొంటిని. నీ ధైర్యముంజూచి
మెచ్చి యిదే, నీకీ కత్తి నిచ్చుచున్నాఁడ. (కత్తి నిచ్చి) నీ విఁక
శత్రుమారణంబొనర్పఁగలుగుదువు. పాంచాల ద్రౌపదేయు
లకు నేఁడాయుఃపరిసమాప్తి యయినది.

అశ్వ—మహేశా! నీ దయ నెట్లు కొనియాడఁగలు
గుదును?

శివ— నే నిదే యంతర్ధానుండ నగుచున్నాఁడ. నీ
కార్యము నిఁకఁ జక్కఁ బెట్టుకొనుము.

(నిష్క్రమించును

అశ్వ—ఆహా! ఇది యంతయు నిప్పుడు నా కన్న
యెదుటనే జరిగెనా? పరమేశ్వరుఁడు నిజముగ నా క
పడెనా? లేక నే భ్రమించుచుంటినా? మునుపటి సందేహ
మంతయుఁ బోయి, కౌరవేశ్వరునాజ్ఞముక్కోటిదేవతలడ్డమైన
నెఱవేర్పఁగలుగుదునను నమ్మక మొకటి గలిగినది. ఇదిమనే

శ్వరుని కరుణఁగాంచోలు ! కృతవర్మా ! కృపాచార్యా ఇంకను వెనుకాడెదరా ?

కృపు — ఇప్పుడు చూచిన దంతయు నా యొడలు కంపింపఁజేయుచున్నది. నేఁక నీవాఁడనే.

కృత — పరమేశ్వరు సాహాయ్యముఁ బడసిన నీకు మాతోడఁగాక దుర్ఘటమా ?

అశ్వ — ఇప్పుడు నాకుసంతోషమయ్యె. మనమువ్వఱ మేగి,

సీ. ఖండించెదము దుష్ట ♦ పాండువీరులతలల్
మొండెంబులను వీడి ♦ తాండవింప
నఱకెద, మన్నికా ♦ ల్వరులగుంపులఁబడి
యఱచివారలు భీతి ♦ పరువులిడఁగ
ద్రోసెద మఖిలాశ్వ ♦ కుల కేశవాలముల్
గాసితన్నుచునవ్వి ♦ యోసరిల్ల
చంపెదమేనుఁగు ♦ గుంపుల తొండముల్
చెంపలు కుంభముల్ ♦ రొంపిఁగలయ

తే. గీ. ద్రౌపదీసోదరుని చిత్ర ♦ రౌద్ర మొనఁగ
వధమొనర్చి పాంచాలుర ♦ వమ్ముఁజేసి
మనల నింతఁజేసిన వారి ♦ మట్టిఁ గలిపి
రయముగాఁ గోర్కెఁదీర్తుము ♦ రండు రండు.

కృపు—అశ్వత్థామా, నీవీనాడు మాకు నధికారివి. ఎట్లు బోరవలెను ?

అశ్వ—మాతులా! ఈముప్వురిలోనొకని పైనొకఁడధికారియగు టెందులకు ? లెక్కకు మీఱిన సైన్యముల నొక్కయుద్దేశ పర్యవసానంబునకై నడిపింపసైన్యాధికారిగాని, యీ ముప్వురును నేరికిఁ దోచిన తెఱంగున వారు పోరవలసినదే. మఱియు మీరు మహారథులు, యోధవరులు, మీకు నేఁ జెప్పవాఁడనే! ఐనను మొదట మీరు ద్వారము గాపాడుచుండుఁడు. నేను లోనికిఁ బోవుదును.

కృపు—నీ యిష్టమైనట్లే.

అశ్వ—అట్లయినరండు. ఇదే పాండుశిబిరము. (వినుట నభినయించి) లోపలనంతయు నిశ్శబ్దముగనున్నది. మనకిదియే మంచి సమయము. నే నేగెద. ఏల యట్లు చూచెదరు ?

కృపు—ఏమో! ఒక్కఁడవు పాండుసైన్యమంతటికై నేగుచున్నావు.

అశ్వ—మనకు శైవ సాహాయ్య ముండఁగ నేటి యాందోళనము ?

కృత—అక్కడ వారికిఁ గృష్ణ సాహాయ్యములేదా

అశ్వ—ఏటికీ రిత్తభయము. రండు. ఈద్వారముకడ నిలువుఁడు. నే నదే యీ వెనుకటి మార్గమున లోఁ బ్రవే

శించెద. (పోవుచు వెనుకకు దిరిగి) వీరులారా! క్షమాపణ నేరికి నీయవలదు సుండీ! వచ్చినవారలు వచ్చినట్లే యమపురి కంపవలెను.

(నిష్క్రమింతురు)

కృపు—నేఁడెట్టి వింతలఁజూచితిమి? నాకిది యేదియో కల్పాంతదినమువలెఁ గన్పట్టుచున్నది.

కృత—ఇంక ముందెన్ని వింతలు జరుగునో చూడుము. మన యశ్వత్థామ తనప్రతిజ్ఞతీర్చుననియే నీయభిప్రాయమా?

కృపు—ఎక్కడి మాటలు? పాండు వీరులముందీ యాటలా? హనుమంతునిముందు కుప్పిగంతులా?

కృత—ఏది యెట్లున్నను మన పని ప్రారంభింతము. ఇదిగో యిక్కడెవ్వరో యిద్దఱు నేలపైఁ బొరలిపడియున్నారు. మొదట వీరిపని గానిచ్చెదము.

కృత—అబ్బ! వీరియొద్దనుండి కల్లుకంపెంత కలుషముగా వచ్చుచున్నది. (కాలితోఁ దన్ని లేపును.)

(ప్రవేశము—భూతభీరుఁడు; లంబపాదుఁడు.)

భూత—(లేచి) అమ్మయ్యో! దయ్యము.

లంబ—(గడగడ వణకును.)

కృత—అఱవకుము. నో రెత్తిన నాల్కఁ జీల్చెదను.

లంబ—ఓరీ! తమ్ముఁడా! నో రెత్తకర్రా! నాలిక తీస్తారంటా! అప్పుడు పుల్బు కల్లు రుచి యెట్లా తెలుస్తది?

కృపు—ఓరీ! పంచపాండవు లెందున్నారు?

భూత—అయ్యో! సెప్తే యేంతంటో? చెప్పకుంటేం తంటో?

కృపు—అట్లయిన నిన్నిదే పొడిచెదనా?

లంబ—వ్రారయ్యా! సంపకండయ్యా! మే మిద్ద రన్నదమ్ములమయ్యా! వొక్కఁడే తండ్రికి బుట్టామయ్యా!

కృత—ఓరీ! అన్నదమ్ములొకప్పుడిద్దఱు తండ్రులకు పుట్టుటకలదా?

(తెరలో కలకలము.)

శా. ఓరీ! చావగ సిద్ధమున్న మహితుఁ
యోధాగ్రగణ్యున్ మహా
వీరుండట్టుల గొంతుఁ గోసితివి యా
వీరత్వమే దిప్పుడే
నీరక్తంబులనాదు తండ్రికిదివిఁ
నిండైన మోదంబిడఁ
గారంజేసెదఁ బిండతోయములు గాఁ
గ్రార్యంబు వాటింపుమీ!

కృపు—అదుగో! యశ్వత్థామ ధృష్టద్యుమ్నుని శిబిరంబు ప్రవేశించి యాతని సంహరింపఁ బోవుచున్నాఁడు.

[తెరలో]

ఉ. భీరుఁడవై రణస్థలిని
భీకరమత్పటుశౌర్య మోర్వకే
పోరునచాల డస్సి శర
పుంజము వీడియు నిద్రసేయుచో
క్రూరుఁడవీవు దొంగవలెఁ
గొంచెము సిగ్గును లేక యిట్లు నన్
మారణ సేయఁగాఁ దగునె
మానుషమింతయు లేని కైవడిన్.

కృత—ఓహో! ధృష్టద్యుమ్నుం డెంత పౌరుషముగ నుత్తరు వైసంగినాఁడు?

[తెరలో]

చచ్చెం చచ్చెం. (ఏడ్పులు. శబ్దము.)

కృపు—ఇదుగో! యెవ్వరో పాఱివచ్చుచున్నారు. ధృష్టద్యుమ్నుఁడు చావగావానిభటులై యుండనోపు. పోనీయ కిక్కడనే పడనఱుకుదము.

భూత — వ్రూరన్నా ! ఇదిసూస్తే నాకు భయమౌ తుండాది.

లంబ — మాటాడక. ఇదే సందు. కాలికి బుద్ధి చెప్తాం.

కృత — ఓరీ ! ఇదియె యదనని పాఱఁజూచెదరా ! ఇదే పోండు. యమపురికి. (చంపును.)

(లోనుండి జనులు వత్తురు.)

కృపు — నీచులారా ! కౌరవసింహములివే మిమ్ముఱి కట్టుచున్నవి. (పొడుచును.)

జనులు — ఇక్కడకూ ... ... డుందురో బాబోయని —
(కలకలము.)

(చావ మిగిలినవారు వెనుకకు పారిపోవుదురు.)

కృత — మనము పూనికొన్న పని కావచ్చుననియే తోఁచెడి. వీరు కలవరపడి యొకరినొకరు బొడిచికొందురు.

కృపు — పాండవులేరి చెపుమా !

[తెరలో]

దయ్యము, రాక్షసుఁడు, దొంగ, (అను కేకలు)
ఓరీ! యుధామన్యూ! నీకిదే కడపటిరాత్రి. (ఘోర కలకలము

కృత — యుధామన్యుఁడుకూడ వధింపఁబడినట్లున్నది

[తెరలో]

అశ్వ—

ఉ. కౌరవబీజ మొండయినఁ
గాంచుటకే ధరసిల్వనీక, మీ-
కూరుచు తండ్రిలై దుగురు
ఘోరతఁజేసిరి వంశనాశనం
బే, రహి కౌరవేశ్వరుని
యిష్టముఁ దీర్పఁగ పాండునందనాం !
కూరములైన మిమ్ము వడిఁ
గూల్చుచునుంటిని గాచికొండిఁకన్.

అమ్మా! అయ్యా! అన్నా! (అను ధ్వనులు ; అల్లరి ; కలకలము.)

(కొందఱు జనులు వత్తురు.)

కృత—ఇదిగో! వాఁడె కొందఱు వచ్చుచున్నారు, పొడువుము.

(చంపుదురు.)

(తెరపడును.)

తృతీయాంకము.

నాలుగవ రంగము.

ద్వైపాయనహ్రదతీరము

(నేలఁబడిన్న దుర్యోధనుఁడు; చెంత వనవీరులు; సంజయుఁడు.)

1 వనవీరుఁడు—మన రాజుగారీయనదగ్గర మమ్మలిని కావలిపెట్టాడు. ఈయనింకా చావలేదేంరా!

సంజ—వనవీరా! ఈతని స్వభావ మెట్టిదయినను, ఈరా జెట్టివాఁడని తలఁచితివి?

సీ. సప్తసాగరమధ్య • సర్వవసుంధరా
స్థలమునేకాతప • త్రిత వహించి
కోటీశరాజన్య • కోటీరమణిపుంజ
రాజితపాదుఁడై • తేజరిల్లి
త్రిదశాతిశయ వీర్య • ధీరాతిధీరాను
జ శతనమూహానం • శ్రియతఁదనరి;
ప్రబల సైనికవార • బహువాహగజయుతా
నేక సైన్యముల స • న్నిధినిగలిగి.

తే. గీ. ధరణిదేవేంద్ర వైభవో • ద్ధురత మించి
శౌర్యసంపద సామ్రాజ్య • సౌఖ్యముండి
వీరుఁడౌ నీ నృపతికిట్టి • విధముఁ జేర
కఠినమానసమైనను • గరుఁగకున్నె.

వన— ఎట్లాంటోడయినా చాలా పెద్ద రాజురా! అదుగో కదులుతుండాడురోయి.

దుర్యో—అక్కటా! నేనింక యేలజీవించియున్నాను! నా శరీర మధోభాగమంతయు నలగఁబొడిచినట్లు బాధించుచున్నది. అశ్వత్థామవచ్చి యీ సంతోషవార్త నా చెవుల వేయునేమో యను నాసయే యింతవఱకు బొందిలో నా ప్రాణము లుంచినది.

ఏమో! ఈముప్వురివలనను, వారికేటి యపాయము రాఁగలదు? ఐనను పాండవుం కీనాఁడేదియో గొప్పకీడు వాటిల్లునను నాసమాత్రమున్నది. హా! అదితీరునా! తీరకుండునా! ఏమో!

(ప్రవేశము—అశ్వత్థామాదులు.)

కృపు—రారాజింక ప్రాణముతో నున్నాఁడో లేఁడో! అయ్యా! ఏమి ప్రభువింక సజీవుఁడేనా?

సంజ—(అంగీకారముసూపి) రారాజా! అశ్వత్థామా

దులు వచ్చియున్నారు.

దుర్యో—(తలయెత్తి) అశ్వత్థామా! ఏమైనది?

అశ్వ—రాజా! రాజా! పరమేశ్వరు కృపామహిమచే నీయభీష్టము నెఱవేర్పఁగలిగితిని.

సీ. చిత్రింబుగా వధఁ జేసి ధృష్టద్యుమ్ను
పాంచాలుమూకలఁ బగలఁగోసి
ద్రౌపదేయులఁజంపి భూపుల నెల్లరఁ
జీల్చి తదనుచర శ్రేణిఁగూల్చి
మలఁగి సేనల నెల్ల మట్టించి, యేన్గుల
తొండముల్ దెగవ్రేసి తురగములను
దోఁకలఁ దెగచి వే దోలియిందందుల
శిబిరమంతఁ గడింది సేతనడపి

తే. గీ. కృపుఁడు కృతవర్మయును జేరి యపరకాల
రుద్రులట్టుల వర్తింప రౌద్రమెసఁగ
భూమి పాండవాంకూరంబు బొదలకుండఁ
జేసివచ్చితి నీయాజ్ఞ శిరసుదాల్చి.

దుర్యో—ద్రోణాత్మజా! నీమాటలు నామదికిమిగుల దియ్యఁగ నున్నవి. కాని నీ చంపినవారి నామములలో పాండుపుత్రులవి లేవేమి?

అశ్వ—రాజా! నీకది చెప్ప నాకెంతయు సిగ్గగు చున్నది.

ఉ. ఏమయిపోయిరో? పాండుసుతు
లెందున కేగిరో? గానరారు నే
నా మదనుత్తులం గనుట
కెంతయుఁ గ్రుమ్మరి యెంతజూచినన్
భూమిప! వారలెందయిన
బోయిరో! కృష్ణుఁడు దాచియుంచెనో!
యేమరుగందునైన! నను
నీపనిఁ జేయమికై క్షమింపవే.

దుర్యో—పోనిమ్ము! విచారింపకుము. విధియిట్లుండ మనమేమి చేసెదము? నీ విప్పుడొనర్చినదానికే నాకుమిగుల సంతోషమైనది. మునుపు కర్ణాదుల నే నెంతగ మన్నించు చుండినను వారలింతమంది శత్రుల నొకసారి జంపఁజాలిరా! నీ పౌరుషమునకు మెచ్చితి. పాండవాంకురము లేకుండఁ జేసితివిగా! మేలు మేలు! ఈవార్త వినుటకే మేనఁ బ్రా బుల నింతదనుక నిల్పికొంటిని. ఇప్పుడు సర్వము పరిసమాప్తమయినది. రాత్రి తుదముట్టినది. సూర్యోదయము డాసినది. ఇఁక నే సెలవుఁ గైకొనియెద. మీ రిఁక ముందేరిని గొలువ నున్నను, దుర్యోధనుఁడు మిమ్ముఁ బ్రేమతో గారవించెనను

మాట మాత్రము మఱువకుఁడు.

కృపు—అయ్యయో ! రాజా ! ఎట్టిమాట లీపాపపుఁ జెవులు వినవలసివచ్చెను.

కృత—కౌరవేశ్వరా ! మమ్ము విడి పోవుచుంటివా?

సంజ—హా ! దుఃఖము ! దుఃఖము !

అశ్వ—మహాత్మా ! నేఁ జేయవలసినది జేసితిని. నీ విఁక వీరస్వర్గమున కేఁగి సౌఖ్యమందుదువు. అక్కడ మా యయ్య ద్రోణుఁ డగుపడెనేని నీ హంతకుఁడగు ధృష్టద్యుమ్నునినీ సుతుఁడశ్వత్థామ చిత్రవధ మొనర్చెనని చెప్పుట మఱవకుము.

దుర్యో—నీయభీష్ట మొనగూర్చెదను. నాకై మీరు వగవకుఁడు. స్వర్గమునమరలఁగలిసికొందము. సెలవు. సెలవు.

(చచ్చును)

కృపు & కృత—రాజా ! నీయనుచరుల వీడిపోతివా! మాతనువు లింక నెంతయు ననర్థకంబులుగానున్నవి.

సంజ—నే నీవార్త ధృతరాష్ట్రుని కెట్లువిన్నవింతు?

అశ్వ—(దుఃఖమాఁపికొని) కానున్నది పరిసమాప్తి యయినది. నాకేమియో మనంబుల్లోలకల్లోలమై పిచ్చిపట్టిన ట్లున్నది. నా కిఁక తపోవృత్తి దక్క వేరు శరణంబు లేదు. మన మిఁకఁ బోవుదము. అల్లదే ప్రభాకరుం డుదయించు.

సంజ—ఇది మాత్రము వినిపొందు. లోకరక్షకా!

ఉ. ధారిణి సజ్జనుల్ బ్రిబలి
ధర్మవిధం బెడబాయకుండగాఁ
బోరులమాని సర్వమును
భూరి దయారస మొప్ప శాంత సం
చారముతోడ బంధుజన
సంతతి నాశముచేయు భేదముల్
గూరక సత్యవర్తనుల
కోరికలెల్ల ఫలించుగావుతన్.

సమాప్తము.

చ. కలికితురాయిపాగ తలఁగట్టి
మెయిందగు పీతవస్త్రముం
బొలుపుగఁజుట్టి, నీలనిభ
పూర్ణ తనుద్యుతితోడ, లేఁత న
వ్వలరెడి యాననంబున త
నంతన లోకములెల్లఁ దిప్పు మా
యలయలచిన్నికృష్ణునెడ
సత్యనురాగముతోడఁ గొల్చెదన్.

ఉ. శ్రీహరి పాదపద్మముల
చింతనఁజేసి నుతించి మిత్ర సం
దోహముకోర వారలను
దుష్టియొనర్పఁగ నిట్టినాటకం
బూహాకోలంది వ్రాసితిని
ఒప్పునో నొప్పదో చెప్పఁజాల నా
సాహసమొడ్డు కెక్కె నిఁక
సందియమేలొకో కృష్ణుఁడుండఁగన్.

శ్రీమతే రామానుజాయనమః